ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



శ్రీకాకుళం

16

బుధవారం 3 జనవరి 2018

మంగళవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 29.0 । కనిష్ఠం 15.5



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి, కలెక్టర్ తదితరులు

డబ్బు లేదు

- ప్రస్తుతం లోటుబడ్జెట్
- ఆదాయం ఉద్యోగుల జీతాలకే సరి
- అర్హతగల వారందరికీ పింఛన్లు
- ప్రజలు పాలనపై ఆలోచించాలి
- భైరి జన్మభూమి సభలో మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనా దక్షతగల దార్శనికుడని రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కొనియాడారు. లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని ఆయన సమర్థంగా ఆదుకుంటున్నారన్నారు. ప్రభుత్వం వద్ద భారీగా డబ్బులున్నాయని పలువురిలో అనుమానముందని, రాష్ట్ర ఆదాయం ఉద్యోగుల జీతాలకే సరిపోతోందని వివరించారు. శ్రీకాకుళం నియోజకవర్గం పరిధిలోని భైరి గ్రామంలో ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి - మిగతా 14లో



శ్రీకాకుళం నగరం (ఫైల్ ఫొటో)

ఇదోరకం ప్లాన్

- ఆన్‌లైన్‌లోనూ చేతివాటమే!
- భవన నిర్మాణ దరఖాస్తుల అనుమతుల్లో అవకతవకలు
- నిబంధనల్లో లోపాలతో అధికారుల ఇష్టారాజ్యం
- సర్వేయర్లతో టౌన్‌ప్లానింగ్ విభాగం కుమ్మక్కు
- జిల్లాలోని ఆరు పురపాలికల్లో ఇదే తంతు



శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం

(శ్రీకాకుళం సిటీ)

భవన నిర్మాణాలకు అనుమతినిచ్చే విషయమై ప్రభుత్వం గత ఏడాది జనవరి 11న ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. అనంతరం సర్వేయర్లు దరఖాస్తుదారుల వివరాలు సేకరించి...ఆన్‌లైన్ అనుమతులు అప్‌లోడ్ చేసే సందర్భంలో ముడుపుల పర్వానికి తెరలేపారు. అప్పటి నుంచి అనుమతుల్లో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. ఈ విధానం అమల్లోని నిబంధనల్లో లోపాలు కొత్త సమస్యలను తెచ్చి పెడుతున్నాయి. ఇందులో అధికారుల ప్రమేయం ఉండకూడదన్న ఉద్దేశంతో ఈ ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం - మిగతా 14లో



కలెక్టర్‌తో చర్చిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

ముఖ్యమంత్రి సభకు భారీ ఏర్పాట్లు

- పరిశీలించిన మంత్రి, కలెక్టర్
- అధికారులకు సూచనలు 16లో

వెలుగునివ్వు మిత్రమా!

- ప్రభుత్వం- ప్రజల మధ్య అనుసంధానకర్తలుగా సాధికార మిత్రలు
- ప్రతి 35 కుటుంబాలకు ఒకరికి బాధ్యతలు
- పథకాల అమల్లో లోటుపాట్ల గుర్తింపే లక్ష్యం
- జిల్లాలో 34 వేల మంది సేవలు



శిక్షణ పొందుతున్న సాధికార మిత్రలు

(శ్రీకాకుళం సిటీ)

ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు. తొందరగా తమ పనులు కావాలనో, నిబంధనలు పాటించకపోయినా అధికారులు ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనో ప్రభుత్వ కార్యాలయంలో ప్రతి పనికీ ఒక రేటు అనే దృక్పథం ఏర్పడింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి - మిగతా 14లో

యువకుడి ఆత్మహత్య?



మృతిచెందిన రాజుకుమార్

అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడి మృతదేహం వెలుగుచూసింది. రాజాం మండల గురువాం గ్రామానికి చెందిన పాలవలస రాజుకుమార్ (20) మృతదేహం నీలగిరి చెట్టుకు సన్నని తాడుతో ఉరివేసుకున్నట్టుగా స్థానికులు గుర్తించారు. తండ్రి మృతితో తల్లి, చెల్లిని పోషిస్తున్న రాజుకుమార్‌కు వచ్చే ఫిబ్రవరిలో వివాహం నిర్ణయించారు. ఇంతలో ఇలా మృత్యువాత పడటం అనుమానాలకు తావిస్తోంది. పోలీసులు అతడి స్నేహితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. - వివరాలు 3లో

సంక్షిప్తం..



ఆదిత్యునికి రూ.లక్ష విరాళం

అరసవల్లి, జనవరి 2 : అరసవల్లిలోని ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యనారాయణ స్వామికి నగరానికి చెందిన మండవల్లి రవి రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. మంగళవారం ఆలయ అనివెట్టి మండపంలో ఈవో వి.శ్యమలాదేవి, ఆలయ ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మలకు రూ.లక్ష విలువచేసే చెక్కును అందజేశారు. రవి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సాయం అందించానన్నారు. ఈ కార్యక్రమంలో అందవరపు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



హిందూ ధర్మాన్ని పరిరక్షించండి

రేగిడి, జనవరి 2: ప్రతి ఒక్కరూ సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని కాపుతెంబూరు ఆశ్రమ పీఠాధిపతి నిర్విషానంద స్వామిజీ, పాలకొండకు చెందిన సత్యసాయి డివిజన్ కార్యదర్శి ఎన్వీ రమణలు అన్నారు. మంగళవారం పౌర్ణమి సందర్భంగా దత్త పీఠంలో ఆధ్యాత్మిక గురువు కిమిడి సత్యనారాయణనాయుడు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక దివ్య జ్ఞాన బోధన సభ నిర్వహించారు. వీరు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాల్లో హిందూ ధర్మప్రచారాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రాపాత్రుని భాస్కరరావు, వైవీ రమణ, కందుల ఆదినారాయణ, ఎర్రాపాత్రుని హేమసుందరరావు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అందుబాటులో ఆధునిక యంత్రం

డీఎల్‌పురం(పోలాకి), జనవరి 2: గ్రామీణ రైతులకు ఆర్థిక భారం తగ్గించేందుకు వరి, మొక్కజొన్న విత్తనాలు, ఎరువులు చల్లే ఆధునిక యంత్రాన్ని కార్యాలయం వద్ద ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని వ్యవసాయాధికారి సీహెచ్.వెంకటరావు తెలిపారు. సుమారు రూ.10లక్షల విలువ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తక్కువ అద్దె చెల్లిస్తే సరిపోతుందన్నారు.

- చలిగాలులతో అల్లాడుతున్న జనం
- దారుణంగా పడిపోతున్న పగటి ఉష్ణోగ్రతలు
- బాధితులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు
- ఉన్ని వస్త్రాలకు పెరిగిన డిమాండ్

వర్తమానం


చలిమంటలు కాచుకుంటున్న దృశ్యం

చలి.. వ్యాధుల లోగిలి!

చలి-పులి జిల్లాపై పంజా విసురుతోంది... రోజు రోజుకు తగ్గుతున్న ఉష్ణోగ్రతలతో చలిగాలుల తీవ్రత పెరిగింది.. నాలుగు రోజులుగా ఈ గాలులు ప్రజలను వణికిస్తున్నాయి. సూర్యాస్తమయం నుంచి మళ్లీ సూర్యోదయం వరకు అడుగు బయటకు పెట్టలేని పరిస్థితి నెలకొంటోంది... దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు.. రోగులతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి.. మరోవైపు చలితీవ్రత నుంచి రక్షణ పొందేందుకు చిన్నారుల నుంచి పెద్దల వరకు ఉన్నిదుస్తులపై ఆసక్తి చూపుతున్నారు. చలిగాలుల నుంచి ఉపశమనం పొందేందుకు.. శరీరాన్ని రక్షించుకునేందుకు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని వైద్యులు చెబుతున్నారు.

(శ్రీకాకుళం సిటీ, జనవరి 2) : వాతావరణంలో మార్పుల చోటుచేసుకుంటున్నాయి. రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో జిల్లాలో చలి పెరిగింది. నాలుగు రోజులుగా అయితే... చలిగాలులు మరింత తీవ్రంగా వీస్తున్నాయి. ఈ గాలులకు ప్రజలు అల్లాడుతున్నారు. దీంతో రోగాల బారినపడుతున్నారు. ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. ఆరోగ్య సంరక్షణకు జనం చర్యలు చేపడుతున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకూ వయసుతో సంబంధం లేకుండా చలిగాలుల నుంచి రక్షణపొందేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆరోగ్య, చర్మ సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కుంటున్నారు. మరోవైపు చలిని నియంత్రించే దుస్తులు, ఉపకరణాలు పెద్ద ఎత్తున అమ్ముడవుతున్నాయి. దీంతో ఉన్ని దుస్తులకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది.

చలిగాలుల తీవ్రత... తప్పని జీవన పోరాటం...

జిల్లా వ్యాప్తంగా 27 లక్షల మందికి పైగా జనం నివసిస్తున్నారు. వీరిలో 70 శాతం మంది వ్యవసాయ కుటుంబాలకు చెందినవారే. మరికొందరు ఉదయం పనిచేస్తేనే జీవనం గడిచేది. ప్రస్తుతం వాతావరణంలో విపరీతమైన మార్పులు చోటుచేసుకున్నాయి. తెల్లవారు జామున పెద్దఎత్తున మంచు కురుస్తుండడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. చలిగాలుల తీవ్రత కారణంగా ఉదయం పూట బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో జనం బయటకు వెళ్లాల్సి ఉంటుంది.

ఆసుపత్రుల కిటకిట....

చలితీవ్రత పెరగడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. జలుబు, గొంతునొప్పి, ఆయాసంతో ఆసుపత్రుల పాలవుతున్నారు. బాధితులతో శ్రీకాకుళంలోని రిమ్స్‌తో పాటు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుప్రతులు కిటకిటలాడుతున్నాయి. రిమ్స్‌కు రోజుకు సరాసరిన చలికారణంగా శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు వెయ్యి నుంచి 1500 మంది వస్తున్నారు. గ్రామాల్లో అయితే మరీ దారుణంగా ఉంది.



చలికోట్లతో వాకింగ్ చేస్తున్న వృద్ధులు... ఉన్నిదుస్తులు కొనుగోలు చేస్తున్న దృశ్యం

ఉన్ని వస్త్రాలతో రక్షణ

జిల్లాలో చలితీవ్ర పెరగడంతో.. దీని నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు ఉన్ని దుస్తుల వైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో ఉన్ని వస్త్రాల అమ్మకాలు జిల్లా అంతటా గణనీయంగా పెరిగాయి. శ్రీకాకుళంతో పాటు అన్ని పట్టణాల్లో నేపాల్ ఉన్ని వస్త్రాల కేంద్రాల రోడ్లపైన వెలిశాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు స్వెట్టర్లు, మంక్కీ కేప్‌లు, హ్యాండ్ గ్లౌజ్‌లు, రగ్గులు కొనుగోలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్ని వస్త్రాల వ్యాపారం రోజుకు సరాసరిన రూ.2 లక్షల వరకూ జరుగుతున్నట్టు తెలుస్తోంది.

స్వీయ జాగ్రత్తలు పాటించాలి

చలి నుంచి చర్మాన్ని రక్షించుకునేందుకు ప్రజలు కాస్మోటిక్స్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నారు. అయితే వైద్యుల సలహా మేరకు వాడితే మరింత మంచిది. చర్మంపై తడి ఎక్కువగా లేకుండా చూసుకోవాలి. పదేపదే నీరు, సబ్బు వినియోగించడం వల్ల చర్మం పొడిబారుతుంది. చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం వల్ల చర్మ సంబంధిత రోగాల బారి నుంచి బయటపడవచ్చు.

- డా. బీసీహెచ్, అప్పలనాయుడు, రెసిడెంట్ మెడికల్ అధికారి, రిమ్స్, శ్రీకాకుళం

ఘనంగా జన్మభూమి-సంక్రాంతి సంబరాలు

▶▶ ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

పాతశ్రీకాకుళం, జనవరి 2: స్థానిక బాపూజీ కళామందిర్‌లో ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జన్మభూమి. సంక్రాంతి సంబరాలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. తణుకుకు చెందిన రింగ్‌డ్యాన్స్ పూజిత చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. అలాగే విజయనగరం మ్యాజిక్ శ్యామ్ బృందం చేసిన సెమీక్లాసిక్, డ్యాన్స్, కూచిపూడి నృత్యాలు అలరించాయి. భావంలో భాగ్యముందిరా, నందీగోపాల నవనీతచోర అంటూ తణుకు చెందిన జేవైఎన్ అంబిక శిష్య బృందంచే చేసిన నృత్యాలు ఊర్రూతలూగించాయి. ఎం.భారతి, ఎన్.శ్రీప్రియ, కేవీ.శ్రావణి, కె.భార్గవి, వై.సంధ్య అద్భుత నృత్యప్రదర్శనిచ్చారు. ఈ కార్యక్రమానికి భాషా సాంస్కృతిక సంస్థ శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల కన్వీనర్, ప్రముఖ గాయకుడు బీఏ నారాయణరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, నిక్కు అప్పన్న, బీఎస్ఎన్ పట్నాయక్, ఎల్.నందికేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






నృత్యప్రదర్శనలు చేస్తున్న కళాకారులు

సంక్షిప్తం

ఉపాధ్యాయుడు సస్పెన్షన్



ఉపాధ్యాయుడుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పీవో

పూతికవలస (సీతంపేట రూరల్), జనవరి 2: పాఠశాల సమయంలో మద్యం సేవించి విధులకు హాజరైన జీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు జి.శ్రీరాములు దొరను సస్పెండ్ చేస్తూ ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పూతికవలస జీపీఎస్ పాఠశాలను పీవో సందర్శించారు. ఆసమయంలో ఉపాధ్యాయుడు మద్యం సేవించి ఉండటంపై పీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుడు మద్యం సేవించి ఉన్నది లేనిది నిర్ధారించుకోవడానికి వైద్యాధికారితో పరీక్షలు జరిపిన అనంతరం మద్యం సేవించాడనే నిర్ధారణకు రావడంతో ఆయనను సస్పెండ్ చేశారు.

గల్లంతైన మృతదేహం లభ్యం

ఇచ్ఛాపురం రూరల్, జనవరి2: డొంకూరు సముద్రతీరంలో గల్లంతైన ఒడిశా అస్కా(గంజాం జిల్లా)కి చెందిన అజయ్ సోమస్య(22) మంగళవారం డొంకూరు తీరంలో లభ్యమైంది. దీంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించగా అస్కాకి చెందిన అజయ్ సోమయ్య, దిలీఫ్ మహంతిలు ఇటీవల గ్రామానికి వచ్చి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని సోమవారం ఒడిశా సొన్నాపురం బీచ్‌కి విహారయాత్రకి వచ్చి సముద్రంలో కొట్టుకుపోయారన్నారు. ఇప్పటివరకు గాలించగా అజయ్ మృతదేహం లభించిందని, దిలీప్ మహంతిలు ఆచూకీ లభించలేదన్నారు.

మతిస్థిమితం లేని ఇద్దరు వ్యక్తులు అదృశ్యం

గంగువాడ(హరిపురం), జనవరి2: మందస మండలం గంగువాడ గ్రామానికి చెందిన సోదరులు కొమర పరమేసు (30), కొమర నారాయణ(28) గత ఎనిమిది నెలలుగా కనిపించడంలేదని తల్లి జగ్గమ్మ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పుట్టినప్పటి నుంచి ఇరువురికి మతిస్థిమితంలేదని, అప్పుడప్పుడూ పక్కగ్రామాలకు వెళ్లి రెండుమూడు రోజులకు తిరిగి వచ్చేవారని అయితే 8 నెలలు గడుస్తున్నా వారి ఆచూకీ లభించలేదని తెలిపింది.

విద్యార్థి అదృశ్యం

సారవకోట, జనవరి 2 : మండలం కరడశింగి గ్రామ పంచాయతీ పరిధిలో గల జగన్నాథపురం గ్రామానికి చెందిన మన్నేల హరి (13) గతనెల 28 నుంచి కన్పించడంలేదని నాన్నమ్మ, చెల్లెమ్మలు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి. సత్యనారాయణ తెలిపారు. తెంబూరు హైస్కూలులో హరి 7వ తరగతి చదువుతున్నాడు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

▸▸ పెళ్లింట విషాదం ▸▸ హత్యా? ఆత్మహత్యా? అనే కోణంలో దర్యాప్తు ▸▸ పోలీసుల అదుపులో ఇద్దరు అనుమానితులు





మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి, సోదరి
ఇన్‌సెట్లో పాలవలస రాజుకుమార్ (ఫైల్‌ఫొటో)

గురవాం(రాజాంరూరల్), జనవరి 2: మండలం గురవాం గ్రామంలో నీలగిరి తోటలో పాలవలస రాజుకుమార్ (20) అనే యువకుడు మృతదేహం మంగళవారం తెల్లవారుజామున బయటపడింది. ఇది హత్యా? ఆత్మహత్యా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభ్యం కావడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రైవేటు పరిశ్రమలో పనిచేస్తున్న రాజుకుమార్ తల్లి సావిత్రి, సోదరి రాజేశ్వరీలకు చేదోడు, వాదోడుగా ఉంటూ కుటుంబ పోషణ చేసేవాడు. తండ్రి గత కొన్నేళ్ల కిందట మృతిచెందడంతో అన్నీ తానై వ్యవహరిస్తున్నాడు. సోదరికి పెళ్లి చేయాలన్న ఆలోచనతో బూరాడ గ్రామానికి చెందిన ఒక యువకుడికి ఇచ్చి వివాహం చేసేందుకు నిశ్చయించారు. సోదరి పెళ్లికి కట్నం కూడా ఇచ్చుకోలేని పరిస్థితి ఉండడంతో తాను ఒకింటి పిల్లను చేసుకొని అదే ఇంటికి చెందిన యువకుడికి సోదరిని ఇచ్చి వివాహం చేయాలన్న ఉద్దేశ్యంతో కుండమార్పులు చేసుకునేందుకు నిశ్చయించారు. ఈ మేరకు ఇరుకుటుంబాల మధ్య అంగీకారం కుదరడంతో ఫిబ్రవరిలో వివాహాలు జరిపించేందుకు నిర్ణయించారు. అయితే రాజుకుమార్ మృతదేహం మంగళవారం నీలగిరి తోటలో లభ్యం కావడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ఘటనాస్థలం వద్ద నీలగిరి చెట్టుకు సన్నని తాడుతో ఉరివేసుకున్నట్లు కనిపించింది. అంతేకాకుండా రాజు మృతదేహంపై (ముఖభాగంలో) తీవ్ర గాయాలై ఉండడంతో ఎవరో హత్య చేసి ఉంటారన్న కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇది హత్య, ఆత్మహత్యా అనే కోణం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా రాజాం పట్టణంలో మూడు నెలల క్రితం తెలగావీధిలో సంతకవిటి మండలం శ్రీహరినాయుడుపేట గ్రామానికి చెందిన కుప్పిలి రఘు మృతికి సంబంధించి ఇంతవరకు ఎటువంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో పాటు ఆ ఘటన మరువకముందే రాజాం సమీపంలో రాజు మృతదేహం లభ్యం కావడంతో పట్టణ వాసులు భయాందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న సీఐ ఎన్.వేణుగోపాలరావు, ఎస్ఐ ఎల్.ఈశ్వరరావు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చేతికి అందివచ్చిన కుమారుడు మృతి చెందడంతో తల్లి సావిత్రి, సోదరి రాజేశ్వరీలు రోదన వర్ణనాతీతం. రాజుకుమార్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహానికి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణుగోపాలరావు తెలిపారు.

▸▸ పోలీసుల అదుపులో అనుమానితులు

అనుమానాస్పదంగా మృతిచెందిన రాజుకుమార్ స్నేహితులు ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజుకుమార్ ముఖంపై గాయాలు ఉండడం, నీలగిరి చెట్టుకి సన్నపటి తాడు వేలాడి ఉండడం, నోటి నుంచి రక్తం చిందడం, ఒంటిపై వాపులు ఉండడం వంటి కారణాలవలన అనుమానాస్పద మృతిగా భావించిన పోలీసులు వారి స్నేహితులను అదుపులోకి తీసుకొని అన్ని కోణా ల్లో విచారణ నిర్వహిస్తున్నారు.

ట్రైనీ కానిస్టేబుల్‌కు కన్నీటి వీడ్కోలు

▸▸ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

వల్లభరావుపేట, (రణస్థలం), డిసెంబరు 2 : మండలంలోని వల్లభరావుపేట గ్రామానికి చెందిన ట్రైనీ కానిస్టేబుల్ పిల్ల సుబ్బారావు అంత్యక్రియలు మంగళవారం అశ్రునయానాల నడుమ, పోలీస్ లాంఛనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. తండేవలస పోలీస్ శిక్షణా కేంద్రంలో సోమవారం తీవ్ర అస్వస్థతకు గురై సుబ్బారావు మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. చిన్న వయస్సులోనే ఉద్యోగం సంపాదించి, కుటుంబాన్ని ఆదుకుంటుడనుకున్న సుబ్బారావు ఇంతలోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. జిల్లా ఏఎస్పీ పనసారెడ్డి ఆధ్వర్యంలో ఎచ్చెర్ల ఆర్మడ్ పోలీసులు గౌరవ వందనంలో అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఆర్‌పురం సీఐ వై.రామకృష్ణ, ఎస్ఐ వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



అధికార లాంఛనాలతో సుబ్బారావుకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టపగలే చోరీ

▸▸ భామినిలో చోటుచేసుకున్న ఘటన



ఇంట్లో చిందరవందరగా ఉన్న సామగ్రి

భామిని, జనవరి 2: మండల కేంద్రమైన భామిని నాయుడునగర్‌వీధిలో మంగళవారం పట్టపగలే చోరీ జరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. గత ఐదు దశాబ్దాలుగా గ్రామంలో చోరీ జరిగిన సంఘటనలే లేకుండా ఉన్నాయని, అయితే మంగళవారం ఉదయం పోతల రాజారావు, కాకర్ల తేజావతి ఇళ్ల పెరటి నుంచి ఇంటి తలుపులు బద్దలుకొట్టి రాజారావు ఇంట్లో బీరువాను తెరిచేందుకు ప్రయత్నించినప్పటికీ అది తెరుచుకోకపోవడంతో బట్టలను చిందరవందర చేస్తూ పాలథిన్ కవర్‌లో ఉన్న రూ.250లు, ఆధార్‌కార్డు చోరీ చేసినట్లు తెలిపారు. అలాగే కాకర్ల తేజావతి ఇంటి వద్ద కుమార్తెకు పండగ కట్నం ఇచ్చేందుకు ఉంచిన రూ.5 వేలు అపహరించుకుపోయారని ఆమె లబోదిబో మంటుంది. గ్రామంలో చోరీ ఇదే తొలిసారి కావడంతో ప్రజలంతా ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. తలుపులు బద్దలు కొట్టి చోరీకి పాల్పడ్డారంటే కొత్త వ్యక్తులే అయి ఉంటారని అంతా అనుమానిస్తున్నారు. కాగా ఇటీవల ఒకేరోజు ఐదుచోట్ల అగ్ని ప్రమాదాలు, ప్రస్తుతం ఈచోరీ జరగడంతో దీనికి దానికి సంబంధం ఉండొచ్చని గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు.

ముమ్మరంగా ఎక్సైజ్ దాడులు

పాలకొండ రూరల్, జనవరి 2: స్థానిక ఎక్సైజ్‌స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది ముమ్మరంగా దాడులు నిర్వహించారు. సీతంపేట మండలం మండ, మండకాలనీ, రాయిమానుగూడ, నారాయణగూడ తదితర గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించిన నాటుసారా తయారీకి పనికి వచ్చే 5600 లీటర్ల బెల్లపు ఊటలను ధ్వంసం చేశారు. అక్కడ ఉన్న 56 ప్లాస్టిక్ డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నారు. ఈదాడుల్లో ఎక్సైజ్ సీఐలు శ్రీనివాసరావు, రమణమూర్తి, టీవీఆర్ మూర్తి, ఎస్ఐలు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూడు గొర్రెల మృతి

కొత్తపేట(కోటబొమ్మాళి), జనవరి2 : స్థానిక కొత్తపేట సమీపంలో జాతీయ రహదారిలో మంగళవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వాహనం ఢీకొని మూడు గొర్రెలు మృతి చెందాయి. అయితే గొర్రెల యజమాని పాకివలస గ్రామానికి చెందిన కోరాడి చిన్నవాడు ప్రమాదం నుంచి తృటిలో బయటపడ్డాడు. అయితే ప్రమాదానికి కారణమైన కారు అతివేగంగా వెళ్లిపోవడంతో నెంబరు గుర్తించలేకపోయామని చిన్నవాడు పోలీసులకు తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఏఎస్ఐ మెట్ట చంద్రరావు తెలిపారు.

పలాస

నియోజకవర్గం

బావి కూలి... నీటికి కష్టాలు



సాభకోట(హరిపురం), జనవరి 2: మందస మండలంలోని సాభకోట పంచాయతీ పరిధిలోగల బిత్తరబందలో నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. గ్రామానికి ప్రధాన ఆధారంగా ఉన్న బావి కూలిపోవడంతో నీటికోసం మైళ్లదూరంలోని సింగుపురం వెళ్తున్నామని గ్రామస్థులు తేనంగి గణపతి, సవర సాంబేరిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల గ్రామ శివార్లో కొందరు భూపనులకు ఉపయోగించిన ప్రొక్లెయిన్ వల్ల బావి పూర్తిగా ధ్వంసమైంది.



కంటి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వెంకటరమణ

కంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

అంబుగాం(హరిపురం)జనవరి 2: విద్యార్థులు కంటివ్యాధులపై నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగాఉండాలని హెచ్‌ఎం నిర్మల సూచించారు. మంగళవారం మందస మండలంలోని అంబుగాం ఉన్నతపాఠశాలలో ఏర్పాటుచేసిన కంటివైద్య శిబిరంలో 125 మందికి వైద్యుడు రోణంకి వెంకటరమణ నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించారు. జిల్లా అంధ త్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కంటివ్యాధులపై తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా వివిధ కంటిసమస్యలతో బాధపడుతున్న నలుగుర్ని చికిత్సలకు, మరో నలుగుర్ని కళ్లజోళ్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ రమేష్, నాగేశ్వరరావు, మొటీలాల్ పాల్గొన్నారు.

రామారావు కుటుంబానికి పరామర్శ



రామారావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సీదిరి అప్పలరాజు

హరిపురం, జనవరి 2:ప్రజా సంఘాల నాయకుడు, సీనియర్ పాత్రికేయులు జన్నిరామారావు కుటుంబ సభ్యులకు వైసీపీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం పరామర్శించారు. ఆయనతోపాటు నాయకులు దువ్వాడ శ్రీకాంత్, సర్పంచ్ మేకల గౌరి, ఎంపీటీసీ పురుషోత్తం, గొరకల కేశవరావు, బదకల చిరంజీవులు, మద్దిలి బాలకృష్ణ,వాయలపెల్లి డిల్లీ, సాలిన లక్ష్మీనారాయణ, తిరుపతి, బమ్మిడి భూపతిరావు, ఎస్ డిల్లీరావు తదితరులు ఉన్నారు.

ఆపస్ సంతాపం..

రామారావు మృతిపై ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు తమ్మినేని చందనరావు ఆధ్వర్యంలో ఆయన కుటుంబసభ్యులకు పరామర్శించారు. ఆయనతోపాటు సంఘ ప్రతినిధులు శ్రీనివాసబాబ్జి, షన్ముఖరావు, జగదీశ్వరరావు, ఎస్.రామారావు ఉన్నారు.

అగ్నికుల క్షత్రియ సంఘం...

కాశీబుగ్గ(పలాస): పాత్రికేయుడు జన్ని రామారావు మృతికి జిల్లా అగ్నికులక్షత్రియ సంఘ అధ్యక్షుడు జుత్తు నీలకంఠం, ప్రధానకార్యదర్శి బచ్చల మధు, జిల్లా కోశాధికారి తిమ్మల ఉమామహేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి వాడరేవు నాగేశ్వరరావు, పలాస, వజ్రపుకొత్తూరు, సోంపేట, కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం మండల శాఖల అధ్యక్షులు కత్తుమ లోకనాథం, పాతిన చంద్రశేఖర్, కీలు లక్ష్మణస్వామి, దున్న లోకనాథం, సంఘ పలాస గౌరవాధ్యక్షుడు జుత్తు పురుషోత్తంఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.

వాల్టా..ఉల్టా..!

- జోరుగా చెట్లు నరికివేత
- యథేచ్ఛగా కంకర తవ్వకాలు
- చోద్యంచూస్తున్న అధికారులు

హరిపురంజనవరి 2:సహజ వనరుల పరిరక్షణకు తీసుకువచ్చిన భూమి, నీరు,చెట్టు చట్టం (వాల్టా) యథేచ్ఛగా ఉల్లంఘనకు గురవుతోంది. అధికా రుల పర్యవేక్షణ లేకపోవడంతో వనాలు గొడ్డలి వేటుకు గురవుతున్నాయి. నదుల నుంచి ఇసుక అక్రమంగాతరలిపోతుం డడంతో భూగర్భజలా లకు ప్రమాదంపొంచి ఉన్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. దీనికితోడు అభివృద్ధి పనుల పేరు తో కొందరు కంకరు యథేచ్ఛగా అడ్డు అదుపు లేకుండా తరలిస్తున్నారు.

పలాస నియోజకవర్గ పరిధిలోని మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో అభివృద్ధి పనుల పేరుతో రోడ్ల నిర్మాణాలు, రియల్ భూమ్‌పేరుతో పంటపొలాల్లో లేఅవుట్లగా మార్చి విక్రయిస్తున్నారు. హరిపురం, పూండి, బెండిగేటు, మందస, పలాస పరిసర ప్రాంతాల్లో జోరుగా వెలుస్తున్నాయి. లేఅవుట్లల్లో రోడ్ల నిర్మాణానికి కంకరను అధికంగా వినియోగిస్తున్నా రు.దీనికి గాను వ్యాపారులకన్ను అటవీ, ప్రభుత్వ, డీపట్టా భూములపై కన్నుపడింది. దీంతోపాటు రోడ్డు కాంట్రాక్టర్ల సైతం కంకరను అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు. కంకర తవ్వకాలకు చదరపు మీటర్‌కు రూ.55చొప్పున ప్రభుత్వానికి చెల్లించి రెవెన్యూ అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంది. వాల్టా చట్టాన్ని అనుసరించి ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిఉన్నా..ఎటువంటి అనుమతిలేకుండా మట్టి, కంకర, కలప అక్రమంగా తరలించి ప్రభుత్వ ఖజానాకు యథేచ్ఛగా తూట్లు పొడుస్తున్నారు.



మందస వద్ద ప్రొక్లెయిన్‌తో కంకర తవ్వుతున్న దృశ్యం

మందస ఏజెన్సీ నుంచి అక్రమంగా తరళతున్న కలప

ఇక్కడ తవ్వకాలు..

మందసలోని రట్టి, బహాడపల్లి, పిడిమందస, మధ్య, వాసుదేవపురం, గంద్రుగాం, బుడంబో, చీపి తదితర అటవీ ప్రాంతాల్లో, వజ్రపుకొత్తూరు మండలంలోని బెండి, కవిటూరు, పలాస నెమలికొండ, తర్లాకోట సమీపంలో పట్టపగలే అక్రమం గా తవ్వకాలు చేపడుతున్నారు. యథే చ్ఛగా ఈ రవాణా జరుగుతున్నా అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదని స్థానికులు విమర్శిస్తు న్నారు. రెవెన్యూ, అటవీ, పంచాయతీ రాజ్ అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాల్సి ఉన్నా చో ద్యం చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

అధికారులకు ఫిర్యాదుచేసినా..



అటవీప్రాంతంలో విలువైన కలప అక్రమార్కుల గొడ్డలివేటుకు బలైపోతోంది. ఈ విషయం పై అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం స్పందనలేదు. ఎన్నో ఏళ్లనాటి వృక్షాలు నేలకొరుగుతున్నాయి. వాటికి పనికిరాని కలపను ఇటుక బట్టీలకు తరలించి జేబులు నింపుకొంటున్నారు.

-రట్టి లింగరాజు, నీటిసంఘం అధ్యక్షుడు, మందస

అధికారుల్లో స్పందన లేదు..



ప్రభుత్వ భూముల్లోని విలువైన సంపదను అక్రమంగా తరలించి రవాణా చేస్తున్నా అధికారుల్లో కనీసం స్పందన లేదు. దీంతో ప్రభుత్వానికి రావల్సిన లక్షలాది రూపాయల ఆదాయం అధికారుల జేబుల్లో పడుతోంది. దీంతో ప్రభుత్వఆదాయానికి గండిపడడమేకాకుండా అవినీతి పెచ్చురిల్లుతోంది. దీంతో ప్రభుత్వంపై మచ్చ ఏర్పడుతోంది.

-కె.సురేష్ కుమార్, బీజేపీ నాయకుడు, మందస

అటవీ భూముల్లో తవ్వకాలు..



కంకర తవ్వకాలను ప్రభుత్వ భూముల్లో కాకుండా అటవీ భూముల్లోని జీడి మామిడి తోటల్లో సైతం అక్రమంగా చేపడుతున్నారు. అటవీ అధికారులకు ఫిర్యాదుచేసినా కనీసం స్పందన లేదు. రోజురోజుకు అక్రమాలు ఎక్కువవుతున్నాయి. కనీసం వీటిపై పట్టించుకొనే నాథుడే లేడు.

-సవర చంద్రశేఖర్, ఎంపీటీసీ, సవరమధ్య

పరిశీలించి చర్యలు..



వాల్టా చట్టం ప్రకారం భూమి తవ్వకాలు, చెట్టు నరికివేతపై రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి. నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా అక్రమరవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. ఈవిషయంపై పూర్తి స్థాయిలో రెవెన్యూ అధికారులతో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

-ఎం.వెంకటేశ్వరరావు, ఆర్డీవో, టెక్కలి

మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలి

దేవునల్తాడ(పూండి),జనవరి2:మత్స్యకారులను ఎస్టీ జాబితాలోకి చేర్పించాలని, ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని, 50 ఏళ్ల దాటిన మత్స్యకారులకు పెన్షన్ ఇవ్వాలని, మత్స్యకారుల కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని టీడీపీ నాయకుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ కోరారు. మంగళవారం వజ్రపుకొత్తూరు మండలంలోని దేవునల్తాడలో సర్పంచ్ సీదిరి చిరంజీవులు ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ మత్స్యకారుల హక్కుల సాధనకు పోరాటం తప్పకాదన్నారు. అర్హులందరికీ పెన్షన్ అందలేదని నిరుత్సాహపడవద్దని, ప్రాధాన్యతాక్రమంలో అందరికీ పెన్షన్ ఇస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంజూరైన స్కాలర్‌షిప్స్‌ను ఉదయ్‌కుమార్ అందజేశారు. ▸▸ కొమరల్తాడలో సర్పంచ్ చింతారాజు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో భావనపాడు పోర్టు నిర్మాణంతో తనకు అన్యాయం జరుగుతుందని, భూములు ఉన్నా అమ్ముకోలేని దుస్థితిలో ఉన్నామని గ్రామస్థులు వాపోయారు. ▸▸ సైనూరులో సర్పంచ్ రఘుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో పెన్షన్లు అందజేశారు. ▸▸ కొత్తపేటలో సర్పంచ్ గోవింద పాపారావు అధ్యక్షతన జరిగిన జన్మభూమి సమావేశంలో మరుగుదొడ్ల బిల్లులు ఇవ్వాలని గ్రామస్థులు గుంటు ప్రకాశ్, గుంటు దంబాసార్, అంబటి రాజులు కోరారు. తహసీల్దార్ రమణయ్య మాట్లాడుతూ గ్రామంలో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కొత్తపేట దత్తత తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీవో వి.తిరుమలరావు, జడ్పీటీసీ సభ్యురాలు నీలవేణి, డీటీ అప్పలస్వామి,హౌసింగ్ ఏఈ రామస్వామి, వ్యవసాయాధికారి ధనుంజయ, ఎంపీటీసీ సభ్యురాలు తామాడ ఈశ్వరి, పంచాయతీసెక్రటరీ సత్యనారాయణ, ఆర్‌ఐలు శేషగిరి, కిరణ్‌కుమార్ అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తున్న ఉదయ్‌కుమార్

4న ఫార్మా ఉద్యోగ శిక్షణకు జాబ్‌మేళా

పాలకొండ రూరల్, జనవరి 2: ఫార్మా ఉద్యోగ శిక్షణకు ఎంపికలు ఈనెల 4న కృష్ణసాయి డిగ్రీ కళాశాల లో నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ కె. రామినాయుడు తెలిపారు. విశాఖ పట్నానికి చెందిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్, క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీ సెస్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు 35 రోజుల పాటు ఫార్మారంగంలో శిక్షణ ఇచ్చి అనంతరం ఫార్మా కంపెనీలో కనీసం రూ.8,500 నుంచి రూ.12 వేల వరకు వేతనం కల్పిస్తారని చెప్పారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన, వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు చాపర విద్యార్థి ఎంపిక

చాపర(మెళియాపుట్టి), జనవరి 2: జాతీయ స్థాయి బాల్‌ పోటీలకు మెళియాపుట్టి మండలంలోని చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.ధరణి ఎంపికైనట్లు పీడీ మురళీమోహనరావు తెలిపారు. బెంగళూరులో జరిగే పోటీల్లో ఆమె పాల్గొంటుంది. ధరణిని హెచ్‌ఎం గణపతిరావు, తదితరులు అభినందించారు.

ఏబీ రోడ్డు ఆక్రమణలపై దర్యాప్తు

కొత్తూరు, జనవరి 2: హి రమండలం నుంచి వైజాగ్‌పేట వరకు కొత్తగా నిర్మిస్తున్న ర హదారికి ఎంక్వయిరీ చేసిన భూమిలో కొంత ఆక్రమణలకు గురయిందని వచ్చిన ఫిర్యాదు పై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో యాని టీ-4 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయదేవి రోడ్డు స్థలాన్ని పరిశీలించారు. కొంతభాగం ఆక్రమణలకు గురైన విషయాన్ని ఆమె గుర్తించారు. కొత్త రహదారి నుంచి పాత రహదారికి వెళ్లే దారిని ప్రభుత్వం సేకరించినప్పటికీ ఈ స్థలాలను కొంతమంది ఆక్రమించుకున్నట్టు గుర్తించి దీనిపై సర్వే చే పట్టాలని ఆర్‌అండ్‌బీ జేఈ రాజశేఖర్‌కి సూచించారు.

నేడు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ

వజ్రపుకొత్తూరు, జనవరి 2: మం డలంలోని పల్లిసారధిలో బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు, పలాస మం డలంలోని మాకన్నపల్లిలో 10గంటలకు, రంగోయిలో 11.30గంటలకు, కవిటిఉద్దానంలో ఒంటి గంటకు మందులు పంపిణీ చేయనున్నట్లు మిషన్ ఉద్దానం ఎన్‌ఆర్‌ఐ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డాక్టర్ వి.దుర్గారావు ఒక ప్రకటనలో తెలిపారు.

సమాచారం

గ్రామచావడి తొలగించేదెన్నడో ?

హరిపురం, జనవరి 2: మందస మండలంలోని హరిపురంలో 30 ఏళ్ల కిందట నిర్మించిన గ్రామచావడి భవనం శిథిలావస్థకు చేరడంతో తొలగించాలని సర్పంచ్ మేకలగౌరి తదితరులు కోరుతున్నారు. భవనానికి పక్కనే అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల ఉండడంతో ఎప్పుడు కూలి ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





బ్రోచర్ ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

సేవాగుణం అవసరం

కాశీబుగ్గ(పలాస),జనవరి2:ప్రతీ విద్యార్థికి సేవా గుణం అవసరమని నారాయణదొర విద్యాసంస్థల డైరక్టర్ హనుమంతు వెంకట్రావు తెలిపారు. మంగళవారం నారాయణదొర కళాశాల వార్షికోత్సవం పురస్కరించుకొని బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతికకార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో పలాస, కాశీబుగ్గ హైస్కూల్ హెచ్ఎంలు ఆర్.అనంతరావు, రామారావు, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు ఎస్.ప్రసాదరావు, ఎస్.రాజశేఖర్,దుర్గాప్రసాద్‌పాత్రో, హెచ్.మురళీమోహన్, కె.శ్రీనివాసరావు, సోమేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ కె.షణ్ముఖరావు, యు.తులసీరావు,ఎస్.రూప్‌సుందర్ పాల్గొన్నారు.

ఎలుగుల సంచారంతో భయం..భయం

అక్కుపల్లి(వజ్రపుకొత్తూరు),జనవరి2: అక్కుపల్లి పరిసరాల్లో ఎలుగుబంట్లు సంచరిస్తుండడంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు.రెండురోజుల కిందట గ్రామానికి మధ్యలో ఉన్న హోటల్‌లో ప్రవేశించి ఎలుగు హల్‌చల్ చేసింది. సోమవారం రాత్రి అంబటి జయమ్మకు చెందిన కిరాణా దుకాణాంలో వస్తువులను చిందరవందర చేసింది. దీంతో ఉదయం, సాయంత్రం గ్రామపరిసరాలు దాటి బయటకు వెళ్లేందుకు భయాందోళనచెందుతున్నామని శ్రీరామసేవాసంఘం అధ్యక్షుడు బర్రిపురుషోత్తం తెలిపారు. అటవీశాఖాధికారులు స్పందించి ఎలుగు బారి నుంచి రక్షించాలని కోరారు.



అక్కుపల్లిలో కిరాణాదుకాణం తలుపులు పగలగొట్టిన ఎలుగుబంటి

పలాసలో సినిమాలు

హరిశంకర్-ఎంసీఏ
రవిశంకర్-ఒక్కక్షణం
భాస్కరరామ- ఇంద్రసేన
శ్రీవెంకటేశ్వర- హలో
అన్నపూర్ణ- 2 కంట్రీస్

మందస

మహేంద్ర- ఎంసీఏ

ఊరూరా సభలు నిర్వహించండి

జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు సూర్యనారాయణ

పలాస, జనవరి 2:జన్మభూమి గ్రామసభలు ఊరూరా నిర్వహించాలని జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు కె.సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం మండలంలోని అల్లుకోలలో జరిగినజన్మభూమి గ్రామసభలో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తన సొంత గ్రామానికి సేవ చేయడానికి ముందుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం పింఛన్లు, డ్వాక్రా సంఘాలకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.కళ్యాణచక్రవర్తి పాల్గొన్నారు.

ఉదయపురంలో...

ఉదయపురం(పలాస):మున్సిపాల్టీలోని 18, 19, 20, 21 వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. 20,21వ వార్డులకు సంబంధించి ఉదయపురం యూపీ పాఠశాలలో నిర్వహించిన సభల్లో వైస్‌ఛైర్మన్ గురిటి సూర్యనారాయణ ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు లొడగల కామేశ్వరరావుయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేనంత పలాస నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ▸▸18, 19 వార్డులకు సంబంధించి అన్నపూర్ణ ఆశ్రమంలో జరిగిన గ్రామసభలో డ్వాక్రా సంఘాలకు ప్రొసీడింగ్ పత్రాలను కౌన్సిలర్ నాగరాణిపాత్రో అందజేశారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్‌నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీహెచ్‌సీ ఛైర్మన్ గాలి కృష్ణారావు, కౌన్సిలర్లు కె.సురేష్‌కుమార్, ఐ.ప్రభావతి, నిమ్మాన బైరాగి, టీపీఎస్ హెచ్.సత్యనారాయణ, పుట్టా లోకనాథం, పట్ట మల్లేసు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూర్యనారాయణ, ప్రొసీడింగ్‌పత్రాలను అందజేస్తున్న నాగరాణిపాత్రో

జన్మభూమితో సంక్షేమ ఫలాలు

బుడార్సింగి, చీపి, భోగాపురం(హరిపురం) జనవరి 2: జన్మభూమి కార్యక్రమంతో ప్రజలకు సంక్షేమ ఫలాలు లభిస్తాయని ఎంపీపీ దాసరి జయలక్ష్మితాతారావు తెలిపారు.మంగళవారం మందస మండలంలోని బుడార్సింగి, తాళ్లగురండి, భోగాపురం, చీపిల్లో సర్పంచ్‌లు గౌరు అప్పారావు, సురేష్ పాణిగ్రాహి, బేసి గణపతి, పి.కూర్మయ్య అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీతోపాటు మండల ప్రత్యేక ఆహ్వానితుడు దాసరి తాతారావు, జడ్పీటీసీ సభ్యురాలు సవరకుమారి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో పడాల చంద్రకుమారి, తహసీల్దార్ చంద్రశేఖరరావు, ఎంఈవో సీహెచ్ శ్రీనివాసరావు, ఏవో కిల్లి పోలారావు, ఆర్ఐలు అమరనాధ్, సునంద, ఏపీఎం లలిత, ఏపీవో శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు డొంకూరు తిరుపతిరావు, సవర లఖియా, దుదిష్టి, రమ్ము, ఎంపీటీసీ సభ్యురాలు రుక్మిణి బిస్వాల్, వైద్యాధికారులు టి.పాపినాయుడు, ఏఈలు తవిటి నాయుడు, యూవీ రమణమూర్తి, రాజేష్, వ్యవసాయ ఏఈవోలు ఉదయ్, శంకర్, రూప పాల్గొన్నారు.



జన్మభూమి సభలో పాల్గొన్న అధికారులు

నేడు మెట్టూరులో...

వజ్రపుకొత్తూరు, జనవరి2:మండలంలోని మెట్టూరు, గుణుపల్లి, చీపురుపల్లి, అక్కుపల్లి పంచాయతీల్లో ఐదో విడత జన్మభూమి-మనఊరు కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తిరుమలరావు ఒక ప్రకటనలో తెలిపారు. మెట్టూరులో ఉదయం తొమ్మిది గంటలకు, గుణుపల్లిలో మధ్యాహ్నం 12గంటలకు ఎంపీడీవో ఆధ్వర్యంలో, చీపురుపల్లిలో ఉదయం తొమ్మిది, అక్కుపల్లి మధ్యాహ్నం 12గంటలకు తహసీల్దార్ ఆధ్వర్యంలో సభలు జరుగుఒతాయని పేర్కొన్నారు.

బెల్లుపటియాలో జన్మభూమి

హరిపురం:మందస మండలంలో బెల్లుపటియా, హొన్నాళి పంచాయతీల్లో ఎంపీడీవో పి.చంద్రకుమారి ఆధ్వర్యంలో, పొత్తంగి, సిరిపురం పంచాయతీల్లో , తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు ఆధ్వర్యంలో జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి చంద్రకుమారి తెలిపారు.

ఆఫ్‌షోర్ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

ఎమ్మెల్యే శివాజీ

టెక్కలిపట్నం(పలాస), జనవరి 2: ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములను ఇచ్చిన ప్రతి రైతు రుణాన్ని తీర్చుకుంటామని, నిర్వాసితులకు పూర్తి స్థాయి లో న్యాయం చేస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు.మంగళవారం పలాస మండలంలోని టెక్కలిపట్నంలో పంచాయతీ భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు మరువలేనివని, రిజర్వాయరు పూర్తైతే వేలాది ఎకరాలు పంట సాగులోకి వచ్చి జిల్లాలోనే పలాస నియోజకవర్గం ఆదర్శంగా మారుతుందని తెలిపారు.ఆఫ్‌షోర్ నిర్వాసితుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతోందని, ఈ మేరకు పలాస-కాశీబుగ్గ మున్సిపాల్టీ పరిధిలో నిర్వాసితులకు భూములు కేటాయించి టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం చంద్రన్న కానుకలు పంపిణీచేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్‌రావు, సర్పంచ్ రామారావు, టి.గంగారామ్, ఎంపీడీవో పి.సూర్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతు శివాజీ

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

మందస తహసీల్దార్ కార్యాలయం(హరిపురం)/ మందస జనవరి 2:తాగునీరు, రేషన్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. మంగళవారం మందస తహసీల్దార్ కార్యాలయంలో రూ.4.90లక్షలతో నిర్మించిన అదనపు భవనం, సెగిడివీధిలో రేషన్ డిపో, బజారువీధిలో రెండు లక్షలతో నిర్మించిన మినీ రక్షిత నీటి పథకం పారంభించారు. లబ్ధిదారులకు సంక్రాంతి సరుకులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ డొంకూరు త్రివేణి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో టీడీపీ ప్రభుత్వం అభివృద్ధికి చిరునామాగా మారిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోపగరచుకోవాలని కోరారు.తహసీల్దార్ పీవీ శ్యామసుందరరావు, ఎంపీడీవో పడాల చంద్రకుమారి, ఎంపీపీ దాసరి జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు సవరకుమారి, దాసరి తాతారావు, రట్టి లింగరాజు, దేవరశెట్టి మార్కండేయులు, ఇప్పిలి వెంకటేశ్వరరావు, డొంకురు తిరుపతిరావు, ఎంఈవో సీహెచ్ శ్రీనివాసరావు, రాజాన ఝూన్సీ, ప్రకాష్‌చంద్రపాణిగ్రాహి పాల్గొన్నారు.



సమాజంలో రోజూఎన్నో సమస్యలు కనిపిస్తున్నావాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారు ల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటోతీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9440543464 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

వారంరోజులుగా రోడ్డుపైనే చెత్త

పలాస,జనవరి 2: వారం రోజులుగా కాలువలో తీసిన చెత్త రోడ్డుపైనే ఉంటోందని పలాస కేటీ రోడ్డుకు చెందిన ఎం.కృష్ణారావు ఆందోళన వ్యక్తం చేశారు. కాలువలో ఉన్న చెత్తను బయటకు తీసి పారబోస్తున్నారే తప్ప ఎత్తడానికి సిబ్బంది రావడం లేదని వాపోయారు. ఈ విషయంపై కమిషనర్ ఎన్.రమేష్‌నాయుడును వివరణ కోరగా 24 గంటల్లో చెత్త తొలగిస్తామని తెలిపారు.



కాలువలో తీసిన చెత్త రోడ్డుపై పారబోసిన దృశ్యం

శిథిలావస్థలో మచ్చుమర వంతెన

మరమ్మతులకు నోచుకోని వైనం

పర్లాకిమిడి, జనవరి2: గుసాని సమితి పరిధిలోని మచ్చుమర గ్రామ సమీపంలోగల మహేంద్రతనయ నదిపై వంతెన శిథిలావస్థకు చేరుకుంది. పర్లాకిమిడి, మోహన వెళ్లే వాహనచోదకులు, ప్రయాణికులతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటోంది. వంతెన మధ్య, మీద భాగాల్లో గోతులు ఏర్పడడంతో పాదచారులు, వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అతికీలకమైన ఈ మార్గంలో వంతెన శిథిలావస్థకు చేరినా అధికారులు కనీస మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకోవడంలేదని పలువురు వాపోతున్నారు. ప్రధానంగా అడుగుభాగంలో వంతెన పూర్తిగా దెబ్బతింది. టెక్కలి నుంచి బరంపురం వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల నుంచి పలు పనులపై నిత్యం ఈ మార్గం గుండా రాకపోకలు సాగస్తున్నారు. తక్షణమే వంతెనకు మరమ్మతులు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జయమునిరావు, స్థానికులు కోరారు.



శిథిలావస్థకు చేరుకున్న మచ్చుమర వంతెన, రంధ్రం పడిన దృశ్యం

చురుగ్గా శంకరబాసు చెరువు పనులు




చెరువు పనులు చేస్తున్న దృశ్యం

పర్లాకిమిడి, జనవరి 2: పర్లాకిమిడి కృష్ణా థియేటర్ సమీపంలో గల శంకర్‌బాసు చెరువు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ చెరువు పునర్నిర్మాణానికి తొలి విడతగా పురపాలక సంఘం రూ.50 వేలు మంజూరుచేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో చెరువు గట్టు రక్షణ గోడ పనులు ప్రారంభించారు. పార్కుగా మార్చి బోటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

ఫిబ్రవరిలో జిల్లా మహాసభలు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జెన్నా సుభాష్



పర్లాకిమిడి, జనవరి2: ఫిబ్రవరి 12, 13వ తేదీల్లో జిల్లా స్థాయి మహాసమావేశాలు జరుగుతాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు జెన్నా సుభాష్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. సీపీఐ జోనల్ స్థాయి నుంచి జాతీయ స్థాయి సమావేశాలు ఈ ఏడాది జరుగుతాయని పేర్కొన్నారు. ఈనెల 22న గుసాని సమితి గారబందలో, 24 పర్లాకిమిడి పార్టీ కార్యాలయంలో జోనల్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభలు కెందుఝుర్ జిల్లాలో మార్చి నెలలో జరుగుతాయని, అదేనెలలో జాతీయ స్థాయిలో కేరళలో మహాసభలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు, మతపరమైన సమస్యలు, రైతాంగ, నిరుద్యోగ సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ నెల26న కలెక్టరేట్‌లో రాజ్యాంగాన్ని రక్షించాలనే నినాదంతో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

చలి తీవ్రతకు వృద్ధుల బెంబేలు



ఉన్ని దుస్తులు కొనుగోలుచేస్తున్న దృశ్యం

పర్లాకిమిడి, జనవరి2: పర్లాకిమిడిలో చలితీవ్రతకు వృద్ధులు,మహిళలు, పిల్లలు బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు దట్టంగా కురుస్తుండడంతో వాహనచోదకులు అవస్థలకు గురవుతున్నారు. కాగా చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో పర్లాకిమిడిలోని హైస్కూల్, బజారు జంక్షన్లలో రాజస్థాన్ వ్యాపారులు ఏర్పాటుచేసిన దుకాణాల్లో ఉన్ని దుస్తులుజోరుగా కొనుగోలు చేస్తున్నారు.

6 నుంచి ఇంటర్ పరీక్షలు

పర్లాకిమిడి, జనవరి2: మార్చి 6వతేదీ నుంచి ఇంటర్ (ప్లస్‌టూ) పరీక్షలు నిర్వహించనున్నట్టు ఉన్నత మాధ్యమిక మండలి అధికారి ప్రమోద్‌కుమార్‌పండా ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. తొలుత సైన్స్, కామర్స్ విభాగాలకు, అనంతరం ఆర్ట్స్ విభాగం పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఈ పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. పరీక్షలు మార్చి 29న ముగుస్తాయన్నారు. గత ఏడాది 1,007 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా ఈ ఏడాది 1,110 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు.

సంక్షిప్తం



కుష్ఠు వ్యాధిగ్రస్తురాలిని పరీక్షిస్తున్న డీఎల్‌వో కామేశ్వరప్రసాద్

204 మంది కుష్ఠు వ్యాధిగ్రస్థుల గుర్తింపు

పొందూరు, జనవరి 2: జిల్లాలో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక సర్వేలో 204 మంది కుష్ఠువ్యాధి లక్షణాలు ఉన్న రోగులను గుర్తించినట్లు జిల్లా కుష్టు, ఎయిడ్స్ నివారణాధికారి కె.కామేశ్వర ప్రసాద్ చెప్పారు. మండలంలోని కాపు కొంచాడకు చెందిన జామాన వరలక్ష్మి ఇటీవల కుష్ఠు వ్యాధికి చికిత్స చేసుకోవడంతో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లాలో 56 మందికి వ్యాధి తీవ్రత ఎక్కువగా, ప్రాథమికస్థాయిలో వ్యాధి లక్షణాలు ఉన్న 148 మందిని గుర్తించినట్లు తెలిపారు. ఆయనతో పాటు బీపీఎవోలు శ్యామసుందరరావు, వైకుంఠరావు, శివరామకృష్ణ తదితరులు ఉన్నారు.



దుకాణం ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధి

కుష్ఠు రోగులకు సాయం

పొందూరు, జనవరి 2: కుష్ఠు రోగుల సంపూర్ణ ఆరోగ్యవంతులై తిరిగి సమాజంలో జీవించేందుకు బెల్జియం దేశానికి చెందిన డేమియన్ ఫౌండేషన్ ఇండియా ట్రస్ట్ ఆర్థిక సహకారం అందిస్తోందని ఆ సంస్థ ఇండియా ప్రతినిధి రామకృష్ణ, డీఎల్‌వో కె.కామేశ్వరప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలంలోని కొంచాడలో ఆ సంస్థ ఆర్థిక సహకారంతో కుష్ఠువ్యాధి నుంచి కోలుకున్న జామాన వరలక్ష్మి ఏర్పాటుచేసిన దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఆరుగురు రోగులనుగుర్తించి ఒక్కక్కరికి రూ. 50 వేలతో దుకాణాలఏర్పాటుకు ఆర్థికంగా సహకరించినట్లు తెలిపారు. అవసరమైన వారికి ఆర్థికంగా సహకరించేదుకు సంస్థ సిద్ధంగా ఉందని రామకృష్ణ తెలిపారు.



విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

త్రుటిలో తప్పిన ప్రమాదం

జమ్మజంక్షన్(నరసన్నపేట), జనవరి2: నరసన్నపేట మండలంలోని జమ్ము జంక్షన్ వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. పోలీసుల కథనం మేరకు... టెక్కలి నుంచి శ్రీకాకుళం వెళ్తున్న లారీ జమ్ము జంక్షన్ వద్ద జాతీయరహదారిపై గల స్పీడ్‌బేకర్‌ను తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి మార్కెట్ యార్డ్ సమీపంలోగల 11 కేవీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. తక్కువ వేగంతో లారీ రావడంతో స్తంభాన్ని ఢీకొని నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే పోలీసులు, హైవే రక్షక వాహన సిబ్బంది లారీలో చిక్కుకున్న సిబ్బందిని బయటకు తీశారు. నిద్రలేమి వల్లనే లారీ అదుపు తప్పిందని సీఐ పైడిపునాయుడు చెప్పారు.

నిర్వాసితుల తరలింపులో కలెక్టర్ పనితీరు భేష్

రవాణాశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి : వంశధార ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా 19 గ్రామాల్లోని 6,800 మంది నిర్వాసిత కుటుంబాలను తరలింపులో కలెక్టర్‌కు, జేసీ చాకచక్యంగా వ్యవహరించారని రవాణాశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందించారు. మంగళవారం భైరిలో నిర్వహించిన జన్మభూమి సభలో కలెక్టర్ ధనంజయరెడ్డి, జాయింట్‌కలెక్టర్ చక్రధర్‌బాబులను మంత్రి సన్మానించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ చాలా రోజుల నుంచి నిర్వాసితుల తరలింపు ప్రధాన ఇబ్బందిగా ఉండేదని చెప్పారు.ఎవరికీ ఇబ్బందిలేకుండా యుద్ధప్రాతిపదికన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.



కలెక్టర్, జేసీలను సన్మానిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

● రైతు రథాల పంపిణీ :

భైరి జన్మభూమి సమావేశంలో మూడు రైతు రథాలను మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి లబ్ధిదారులకు పంపిణీచేశారు.ఈ సందర్భంగా మంత్రి ట్రాక్టర్ నడిపారు. అనంతరం వడ్డీలేని రుణాలను రూ.45లక్షల 30వేలు,చంద్రన్నబీమాలో రూ.39లక్షల 93వేల ఉపకారవేతనాలు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.60వేల రుణాలను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీచేశారు. తొలుత జన్మభూమి ప్రతిజ్ఞచేశారు. అనంతరం భైరి-2 అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు.

పోర్టు వద్దు...ఫిష్షింగ్ హార్బరే కావాలి

దేవునల్తాడ(పూండి),జనవరి2: భావనపాడులో పోర్టు నిర్మించవద్దని, ఫిషింగ్ హార్బరే ఏర్పాటుచేయాలని మత్స్యకార ప్రతినిధులు దౌలపల్లి రాజు, లండ దానేసు డిమాండ్‌చేశారు. మంగళవారం వజ్రపుకొత్తూరు మండలంలోని దేవునల్తాడలో సర్పంచ్ సీదిరి చిరంజీవులు ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్రృక్రమంలో వారు మాట్లాడుతూ భావనపాడు పోర్టు కోసం నోటిఫికేషన్ జారీచేయడంతో భూములు అమ్మలేక పిల్లల చదివించలేకపోవడంతోపాటు ఆడపిల్లల పెళ్లిళ్లు చేయలేకపోతున్నామని వాపోయారు. పోర్టు నిర్మాణానికి ప్రతిపాదించడం వల్ల రెండు,మూడు ఎకరాలు భూములు ఉన్నప్పటికీ కూడా అప్పులు చేయాల్సి వస్తోందని తెలిపారు. రిజిస్ట్రేషన్లకు అనుమతులు కల్పించి ఫిషింగ్ హార్బర్ నిర్మించి మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని కోరారు.

రెండు పూరిళ్లు దగ్ధం

బూర్జ, జనవరి 2: మండలంలోని అయ్యవారిపేటలో మంగళవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో గొర్లె కళావతి, చోడవరపు అప్పలనాయుడులకు చెందిన పూరిళ్లు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడం, సర్వం దగ్ధమై బాధితులు కట్టుబట్టలతో మిగిలారు.ఈ సందర్భంగా సుమారు లక్షా 50 వేలు మేర ఆస్తినష్టం సంభవించినట్టు ప్రాథమిక అంచనా. గొర్లె కళావతికి చెందిన బంగారు పుస్తెలతాడు దగ్ధం కావడంతో ఆమె కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. ఆమదాలవలస అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆర్ట్స్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు బాధితులకు 10 కిలోల బియ్యం, బట్టలను, వంటపాత్రలను అందజేశారు.



కాలిబూడిదైన పూరిల్లు

నిలదీతలు.. తోపులాటలు

» పలుచోట్ల బహిష్కరణ » మిన్నకుండిపోయిన అధికారులు, నాయకులు » ఇదీ మొదటి రోజు 'జన్మభూమి' తీరు

తలతంపర(సంతకవిటి), జనవరి 2: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఐదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమం మొదటిరోజు నిలదీతలు, నిట్టూర్పులు, తోపులాటల మధ్య సాగింది. మంగళవారం గుళ్లసీతారాంపురం, తాలాడ, తలతంపర, బిల్లాణి గ్రామాలలో రెండు బృందాల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలు రసాభాసగా మారాయి. సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీయడంతో గందరగోళంగా మారింది. ●తలతంపరలో పైప్‌లైన్ విషయమై అధికార పార్టీకి చెందిన ఇరువర్గాల మధ్య చెలరేగిన వివాదం తోపులాటకు దారితీసింది. ఒకానొక దశలో ఇరువర్గాలు దాడులు చేసుకునే స్థాయికి వెళ్లాయి. దీంతో గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పైప్‌లైన్లను అన్ని వీధులకు వేసి నాలుగు వీధులకే ఎందుకు విడిచిపెట్టారని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జగన్మోహనరావును గ్రామస్థులు కొందరు చుట్టుముట్టారు. మాలోమాకు చిచ్చుపెడతారా అంటూ నిలదీశారు. ఇంతలో ఇన్‌చార్జి సర్పంచ్ కొరికాన రమణమ్మ వర్గానికి చెందిన పలువురు అక్కడకు చేరుకొని జేఈకి మద్దతుగా మాట్లాడడంతో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి తోపులాటకు దారితీసింది. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు అప్రమత్తమై ఇరు వర్గాలను సముదాయించారు. ● గుళ్లసీతారాంపురంలో జరిగిన సభలో గత జన్మభూమిలో పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇతర సంక్షేమ పథకాలపై దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు ఒక్కరికీ కూడా ఎందుకు మంజూరు చేయలేదని మాజీ సర్పంచ్ ఎల్.విశ్వనాథం అధికారులను నిలదీశారు. దీంతో సర్పంచ్ రావు రవీంద్ర, విశ్వనాథం మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. టీడీపీ నాయకుడు కొల్ల అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ గంద్రేటి కేసరి జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి జి.కృష్ణారావు, ఎంపీడీవో వేణుగోపాలనాయుడు, తహసీల్దారు గార సురేష్, పలుశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


తలతంపరలో ఇరువర్గాల మధ్య తోపులాట


గుళ్లసీతారాంపురంలో సర్పంచ్‌ను నిలదీస్తున్న దృశ్యం

టిటుకుపాయి, పూతికవలసలో బహిష్కరణ

సీతంపేట రూరల్, జనవరి 2: టిటుకుపాయి, పూతికవలస పంచాయతీల్లో మంగళ వారం నిర్వహించాల్సిన జన్మభూమి గ్రామసభలను గిరి జన ఆదివాసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బ హిష్క రించారు. బోయివాల్మికి కులాలను ఎస్టీల్లో చేర్చడంపై ఐక్య వేదిక నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు వెనుదిరిగారు.

అనర్హులకు పింఛన్ల మంజూరుపై నిలదీత

ఎల్.ఎన్.పేట, జనవరి 2: అనర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు మంజూరు చేస్తున్నారని మంగళవారం కరకవలసలో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో అధికారులు, నాయకులను గ్రామ మహిళలు ఎస్.కుమారి, కె.భూలక్ష్మి, కె.పార్వతి, తదితరులు నిలదీశారు. ఇప్పటివరకు నాలుగు విడతలుగా జన్మభూమి కార్యక్రమం నిర్వహించినా అర్హుల కు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. అలాగే, ఎస్సీ వీధిలో మురికి కాలువలు లేవని, తాగునీటికి ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. సర్పంచ్ జెన్ని భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో సమస్యలపై 17 వినతులు స్వీకరించారు. పెద్దకొల్లివలసలో సర్పంచ్ గుండపు హైమావతి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి 7 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు ఒమ్మి ఆనందరావు, ఎంపీడీవో సీహెచ్. మోహన్‌ప్రసాద్, ఎంపీపీ కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యురాలు వెలమల సుగుణ, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కిషోర్‌బాబు, కె.కృష్ణమాచారి, మండల ప్రత్యేకాధికారి జి.రాజారావు, తహసీల్దార్ బి.వెంకటరావు, ఏవో బి.పద్మనాభం, డీటీ జి.వి. నారాయణమూర్తి, వైద్యాధికారి హేమలత, పంచాయతీ అధికారి డి.విశ్వేశ్వరరావు, ఏపీవో సత్యనాయుడు, ఈసీ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.


కరకవలసలో నాయకులు, అధికారులను నిలదీస్తున్న ప్రజలు

సంక్షిప్తం


సిద్ధమవుతున్న వేదిక

ముగ్గుల పోటీలకు జీఎంఈ మైదానం సిద్ధం

కోసంగిపురం(పలాస),జనవరి2: ప్రతి ఏటా 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో భాగంగా ఈ ఏడాది కూడా రంగవల్లుల పోటీలు నిర్వహించనున్నారు. ఈ నెల 6న స్థానిక గాయత్రి మాన్షన్ ఎస్టేట్స్‌లో జరిగే పోటీల కోసం మైదానాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కాలనీ ప్రారంభంలో ఉన్న ఈ మైదానంలో ముగ్గులు వేసుకోవడానికి వీలుగా నీళ్లు చల్లి పేడతో అలుకుతుండడం విశేషం. ఎస్టేట్స్ నిర్వాహకుడు కొర్ల కన్నారావు పర్యవేక్షణలో మైదానం సిద్ధం చేస్తున్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలు అందిస్తారు.

8న త్యాగరాజు ఆరాధనోత్సవాలు

ఇచ్ఛాపురం రూరల్, జనవరి2: టి.బరంపురంలో ఈనెల 8న త్యాగరాజు ఆరాధన ఉత్సవాలు నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యుడు తిప్పన ధనుంజయ రెడ్డి తెలిపారు. ఆ రోజు ఉదయం 6 గంటలకు స్వామి చిత్రపటంతో నిర్వహించే నగర సంకీర్తనతో ఆరాధనోత్సవాలు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

» మంత్రి కళా వెంకటరావు

లోపెంట(లావేరు),జనవరి 2 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఇంధన శాఖా మంత్రి కిమిడి కళావెంకటరావు అన్నారు. మంగళవారం లోపెంట, లక్ష్మీపురం పంచాయతీ ల్లో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రాష్టంలోని ప్రతి నియోజక వర్గానికి 2 వేల పింఛన్ల చొప్పున కొత్తగా మంజూరు చేశామన్నారు. ఎచ్చెర్ల నియోజక వర్గంలో విద్యుత్ సమస్య తీర్చేందుకు రూ.4.50 కోట్లతో సబ్‌స్టేషన్ పనులు చేపడతున్నట్టు చెప్పారు. అల్లినగరం నుంచి కుప్పిలి వరకు రూ.6కోట్లతో బీటీ రోడ్డు వేసినట్టు తెలిపారు. జేసీ చక్రధరబాబు మాట్లాడుతూ, జన్మభూమి మాఊరు కార్యక్రమం ద్వారా జిల్లాలో 20వేల కొత్త పింఛన్లు, 5,200 రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను ఉచితంగా అందిస్తామన్నారు. అనంతరం మంత్రి కళా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రత్నకుమార్, హౌసింగ్ ఈఈ జి.నారాయణ, డీఈ రామ్మూర్తి, మండల ప్రత్యేక ఆహ్వానితులు ముప్పిడి సురేష్, ఏఎంసీ చైర్మన్ ఐ. తోటయ్య దొర, ఎంపీపీ ప్రతినిధి మీసాల వెంకటరమణ, జడ్పీటీసీ ప్రతినిధి పిన్నింటి మధుబాబు, ఎంపీడీవో కిరణ్‌కుమార్, తహసీల్దార్ సుధా సాగర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి కళా

డెస్క్ జర్నలిస్టుల ఫోరం డైరీ ఆవిష్కరణ


డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

(శ్రీకాకుళం సిటీ, జనవరి 2)

డెస్క్ జర్నలిస్టుల ఫోరం 2018 డైరీని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త తరహాలో డైరీని తీసుకురావడం అభినందనీయమన్నారు. నూతన సంవత్సరంలో జిల్లాప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టుల సంక్షేమానికి సహకరించాలని ఫోరం ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో డీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డేపల్లి ప్రసాదరావు, అధ్యక్షుడు పైడి చిన్నప్పలనాయుడు, కోశాధికారి ఆరవెల్లి గుహానంద్, జర్నలిస్టుల ఐక్యవేదిక ప్రతినిధులు శాసపు జోగినాయుడు, కొంక్యాన వేణుగోపాల్, డీజేఎఫ్ సభ్యులు వైఎస్ నివాస్, పి.శ్రీనివాసరావు, ఎం.దేవానంద్, రామకృష్ణ, అశోక్‌కుమార్, భవానిప్రసాద్, బి.శ్రీరామ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

» జన్మభూమితో సమస్యల పరిష్కారం » ప్రభుత్వ విప్ కూన

ఆమదాలవలస రూరల్, జనవరి2: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని విప్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం కె.మునగవలసలో సర్పంచ్ గొర్లె పారతి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మభూమి మహత్తర కార్యక్రమం అని, దీనిద్వారా సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. అర్హత కలిగిన వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు కోట గోవిందరావు, మండల ప్రత్యేకాధికారి పంచాది రాధ, ఎంపీడీవో అబీబ్, ఏవో దుంపల ఉషారాణి , హౌసింగ్ డీఈ జి.రంగారావు, ఎంఈవో బి.చంద్రశేఖర్, ఐసీడీఎస్ పీవో నళినిదేవి తదితరులు పాల్గొన్నారు. ● సైలాడలోసర్పంచ్ జోగి చంద్రశేఖర్ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు పొన్నాడ అప్పలసూరి, యడ్ల రాంబాబు, విద్యాకమిటీ చైర్‌పర్సన్ డొల చిన్నమ్మడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విప్ కూన రవికుమార్

ఆదిత్యకు ఐఎస్‌టీఈ అవార్డు

కె.కొత్తూరు(టెక్కలి), జనవరి2 : ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐఎస్‌టీఈ) 2017 విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ఉత్తమ చాప్టర్ అవార్డుకు టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎంపికైంది. ఈ మేరకు ఐఎస్‌టీఈ ఎక్సుక్యూటివ్ సెక్రటరీ ప్రొఫెసర్ విజయ్ డి.వైద్య నుంచి లేఖ అందినట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వీవీ నాగేశ్వరరావు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ అవార్డును ఈనెల 28న కేరళ(కొట్టాయం) సైంట్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో నిర్వహించే 47వ జాతీయ ఐఎస్‌టీఈ వార్షిక సమావేశంలో అందజేస్తారని ఆయన తెలిపారు. అవార్డు రావడంపై కళాశాల డైరెక్టర్‌తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ కేబీ మధుసాహు, కళాశాల ఐఎస్‌టీఈ సభ్యుడు డాక్టర్ జి.నాగేశ్వరరావు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న విద్యార్థులు (ఫైల్)

స్వచ్ఛందంగా కదిలి..

- ‘ఓడీఎఫ్’కు మేము సైతం అంటున్న ట్రిపుల్ ఐటీ విద్యార్థులు
- గ్రామాల్లో విస్తృత ప్రచారం
- ప్రజల చైతన్యవంతానికి అవగాహన ర్యాలీలు
- ఎచ్చెర్ల, పొందూరు మండలాల్లో ఇంటింటా సర్వే

(ఎచ్చెర్ల)

ఓడీఎఫ్‌కు ‘మేము సైతం’ అంటున్నారు శ్రీకాకుళం క్యాంపస్ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు. స్వచ్ఛంద్రప్రదేశ్ సాధన దిశగా వారు ముందుకు సాగుతున్నారు. బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తున్నారు. ఎచ్చెర్ల, పొందూరు మండలాల్లో వారు పర్యటిస్తూ.. విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి మరుగుదొడ్ల నిర్మాణ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బహిరంగ మలవిసర్జన వల్ల ఇబ్బందులను వివరించి చైతన్య పరుస్తున్నారు.

కృష్ణా జిల్లా నూజివీడు నుంచి శ్రీకాకుళం క్యాంపస్ ట్రిపుల్ ఐటీకి చెందిన 385 విద్యార్థులు, మరో 40 మంది బోధనా సిబ్బంది ఇక్కడికి డిసెంబర్ 27న చేరుకున్నారు. గతనెల 28 నుంచి గ్రామాల్లో విద్యార్థులు పర్యటించి ప్రజలను కలుసుకున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉందా, లేదా? లేకపోతే కారణా లను విద్యార్థులు ఆరా తీస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు స్వచ్ఛంద్రప్రదేశ్ యాప్‌కు అప్‌లోడ్ చేస్తున్నారు. ఎచ్చెర్ల మండలంలో ఎస్ఎంపురం, కుశాలపురం, ఎచ్చెర్ల, దుప్పలవలస, చినరావుపల్లి, అరిణాం అక్కివలస, తమ్మినాయుడుపేట గ్రామాల్లో ప్రజలను ట్రిపుల్ ఐటీ విద్యార్థులు చైతన్యవంతులను చేశారు. పొందూరు మండలంలో లోలుగు, లైదాం, పొందూరు, కృష్ణాపురం, నందివాడ, పెనుబర్తి, రాపాక, బురిడికంచరాం, దళ్లవలస, పుల్లాజీపేట గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై విస్తృత ప్రచారం చేశారు. ఈనెల 3 వరకు వారు ఈ కార్యక్రమం చేపట్టనున్నారు. మొత్తంగా ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫసర్ ఎస్.హరశ్రీరాములు నేతృత్వంలో విద్యార్థులు పల్లె బాట పట్టి.. గ్రామీణులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.



విద్యార్థుల ర్యాలీ

బహిరంగ మలవిసర్జన వల్ల...

బహిరంగ మలవిసర్జనతో వాతావరణం కలుషితమవుతోంది. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని గ్రామీణులకు విద్యార్థులు తెలియజేస్తున్నారు. ఈగలు, దోమలు, పందులు తదితర వాటి ద్వారా వ్యాధులు విజృంభిస్తున్నాయని వివరిస్తున్నారు. ఈ మేరకు వ్యక్తిగత మరుగుదొడ్డి అవసరమని సూచిస్తున్నారు.


ఆత్మగౌరవం పెంపొందించేలా..



ప్రజల ఆత్మగౌరవం పెంపొందించేలా.. వారిని చైతన్యపరుస్తున్నాం. పల్లెవాసుల స్పందన బాగానే ఉంది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై విస్తృతంగా ప్రచారం చేస్తూ... ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.

- ప్రొఫెసర్ రాయవరపు రామకృష్ణ, ప్రోగ్రాం కన్వీనర్


అర్థం చేసుకుంటున్నారు



బహిరంగ మలవిసర్జన వల్ల ఇబ్బందులను వివరిస్తున్నాం. పల్లెవాసులు అర్థం చేసుకుంటున్నారు.

- జి.శ్రీకావ్య, ట్రిపుల్ ఐటీ విద్యార్థిని


స్థల సమస్య ఉంది



గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణా నికి స్థల సమస్య ఉంది. సామాజిక మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు చెబుతున్నాం.

- ఎ.హేమలత, ట్రిపుల్ ఐటీ విద్యార్థిని


ఆనందంగా ఉంది



గ్రామాల్లో పర్యటించడం ఆనందంగా ఉంది. బహిరంగ మల విసర్జన చేయొద్దని ప్రజలకు చెబుతున్నాం.

- కె.జగదీష్, ట్రిపుల్ ఐటీ విద్యార్థి

సామాజిక బాధ్యతగా...



బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోంది. దీన్ని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి గ్రామాల్లో ఈ కార్యక్రమంపై ప్రచారం నిర్వహిస్తున్నాం. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ఆవశ్యకతను వివరిసున్నాం.

- ప్రొఫెసర్ ఎస్.హరశ్రీరాములు, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్, శ్రీకాకుళం క్యాంపస్

ఉత్తమ ఫలితాల సాధనలో భేష్



హైమావతి
ప్రత్యేక అధికారిణి

మురపాక(లావేరు): మురపాకలోని కేజీబీవీ ప్రత్యేక అధికారిణి ఎస్.హైమావతికి సావిత్రి బాయి పూలే అవార్డు వరించింది. విశాఖపట్నంలోని ఆంధ్రవిశ్వ కళాపరిషత్‌లో బుధవారం ఆమె ఆ అవార్డును అందుకోనున్నారు. 2016-17 ఏడాదిలో నిర్వహించిన పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఈ పాఠశాలలో చదివిన విద్యార్థినులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఇద్దరు పదికి పది గ్రేడ్ మార్కును సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ కేజీబీవీలో చదువుతున్న విద్యార్థినులకు రోజూ డిజిటల్ తరగతులతో పాటు, ల్యాబ్ సదుపాయం కల్పిస్తున్నామని ఆమె చెప్పారు. ఎస్.ధనలక్ష్మి, ఎన్.రాణి, తేజేశ్వరి అనే విద్యార్థినులు రాష్ట్ర స్థాయి గ్రిగ్స్ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. విద్యాలయాన్ని పచ్చదనంలో ఆహ్లాదకరంగా ఉంచడంతో పాటు సక్రమంగా మెనూ పాటిస్తున్నట్టు ఆమె వివరించారు.

సామాజిక కార్యక్రమాల్లో ముందంజ...



ఎస్.గౌరీశ్వరమ్మ

కోష్ట, (రణస్థలం) జనవరి 2 : కోష్ట హైస్కూల్‌లో పనిచేస్తున్న ఎస్.గౌరీశ్వరమ్మ సావిత్రి బాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. జీవ శాస్త్రంలో బోధకురాలిగా బుధవారం ఆమె పురస్కారం అందుకోనున్నారు. కోష్ట పాఠశాలలో ఆరు నెలల కిందట విధుల్లో గౌరీశ్వరమ్మ చేరారు. 1995లో కరిమల్లిపేటలో ఉపాధ్యాయురాలిగా చేరిన ఆమె అంచెలంచెలుగా ఎదిగారు. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడమే గాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొని అందరి మన్ననలు పొందారు. 2001లో ఉత్తమ ఎంఆర్పీగా, డిపెప్‌లో రీచర్స్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్‌గా ప్రశంసలు పొందారు. 2003లో సమాజ నిర్మాత అవార్డు, 2004లో ప్రతిభారత్నం అవార్డు, 2007లో సేవరత్న అవార్డు పొందారు. ఆమె రచనల్లో కూడా ముందున్నారు. ఎర్ర గులాబీ, కలగూర గంప వంటి పుస్తకాలు రచించారు. అదేవిధంగా బాలగేయాలు, అక్షర క్రాంతి పాటలు, జన్మభూమి పై గేయాలు రచించారు. గౌరీశ్వరమ్మ అవార్డుకు ఎంపికవడంపై పాఠశాల హెచ్ఎం చుక్కా జగన్నాథం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

పతకాల సాధనలో కీలక పాత్ర



సావిత్రి బాయి పూలే అవార్డుకు ఎంపికైన జయలక్ష్మి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీడీగా(వ్యాయామ ఉపాధ్యాయురాలు) విధులు నిర్వర్తిస్తున్న పి.జయలక్ష్మికి సావిత్రిబాయి పూలే అవార్డు వరించింది. దీంతో ఆ పాఠశాల హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఎంఏ బీపీడీ చేసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న జయలక్ష్మి 1982లో ఏలూరులోని గోపన్న పాలెంలో పీఈటీ ట్రైనింగ్ పూర్తిచేశారు. 1983లో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించిన ఆమె మొదట శ్రీకాకుళం హైస్కూల్‌లో చేరారు. తరువాత టెక్కలి, పోలాకి హైస్కూల్స్‌లో పనిచేశారు. ఆ తర్వాత సొంత ఊరు ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 1987లో బదిలీపై వచ్చారు. 1987 నుంచి 2002 వరకు ఇచ్ఛాపురంలో పనిచేశారు. 2002లో సోంపేట మండలం మామిడిపల్లికి బదిలీపై వచ్చారు. 2002లో బీపీడీ చేసిన ఆమె 2005లో పీడీగా ప్రమోషన్ పొందారు. 2005లో బదిలీపై మళ్లీ సొంత ఊరు ఇచ్ఛాపురం వచ్చారు. 2015వరకు ఇచ్ఛాపురంలో పీడీగా చేసి మరలా 2015లోనే నరసన్నపేటకు బదిలీపై వెళ్లిన జయలక్ష్మి 2017, ఆగస్టులో ఇచ్ఛాపురం బదిలీపై వచ్చారు. జయలక్ష్మి వందలాది విద్యార్థులకు క్రీడల్లో మంచి తర్ఫీదు ఇచ్చి రాష్ట్ర, జాతీయ స్థాయి పతకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె వద్ద శిక్షణ పొందిన ఎంతోమంది పీఈటీలు, పోలీస్‌శాఖ, ఆర్మీ, నేవీ, ఎయిర్‌పోర్స్‌ల్లో ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.

ఉత్తరాంధ్ర స్థాయిలో ఎన్నో అవార్డులు....

ఉత్తమ సేవలకు గాను జయలక్ష్మి 2010లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వైజాగ్ ఆరాధన ఫౌండేషన్, విన్నర్ అసోసియేషన్, మదర్‌థెరీసా ఫౌండేషన్ వారు అవార్డులు అందజేశారు. గ్రీన్ టీచర్‌గా కూడా అవార్డు సొంతం చేసుకున్నారు. పాఠశాలలో పచ్చదానానికి పెద్దపీట వేసి ఆహ్లాదకరంగా తీర్చిదద్దడంలో కీలకపాత్ర పోషించారు.

దివ్యాంగ చిన్నారుల ఆశాదీపం



అభినందిస్తున్న విద్యార్థులు (ఇన్‌సెట్లో) అవార్డుకు ఎంపికైన యు.మహేశ్వరీ



రేగిడి: దివ్యాంగ చిన్నారులకు విశేష సేవలందిస్తూ.. ముందుకు దూసుకుపోతున్నారు ఐఈఆర్టీ ఉపాధ్యాయురాలు యు.మహేశ్వరీ ప్రత్యేక అవసరాల బాల, బాలికలకు సమగ్ర విద్యను అందిస్తూ.. ఆర్వీఎం చేపట్టిన ఈ పథకాలపై ముమ్మరంగా ప్రచారం చేస్తూ.. ఆమె ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామాల్లోకి వెళ్లి దివ్యాంగు చిన్నారులకు సహాయ సహకారాలు అందిస్తున్న మహేశ్వరిని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు ప్రతిష్టాత్మక సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక చేసింది. పిల్లల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన సాధన చేయిస్తూ.. ప్రాథమిక పాఠశాలలో చేర్పించేలా కృషి చేస్తున్న ఆమె ‘ఆంధ్రజ్యోతి’తో ప్రత్యేకంగా మాట్లాడారు. తనకు ఈ అవార్డు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇది మరింత బాధ్యత పెంచిందని చెప్పారు. ఆమె ఈ అవార్డుకు ఎంపిక కావడంపై ఎంపీపీ కిమిడి వేణి సుందరం, వైస్ ఎంపీపీ కిమిడి రామకృష్ణంనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్, జడ్పీ టీసీ సభ్యురాలు మంతిన ఉషారాణి, ఎంపీడీవో బాసూరి శంకరరావులతో పాటు తదితరులు అభినందించారు.

మహిళా మణులు

ఆదర్శ ఉపాధ్యాయినులు

- సావిత్రి బాయి పూలే అవార్డు సొంతం చేసుకున్న జిల్లావాసులు
- సర్వత్రా హర్షాతిరేకాలు

(శ్రీకాకుళం సిటీ/హిరమండలం, జనవరి 2)

సావిత్రిబాయి పూలే... భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. ఆమె స్వాతంత్ర్య పోరాటంలో ఉంటూనే నిరక్షరాస్యులకు అత్యుత్తమ బోధన అందిస్తూ అప్పట్లో మేటిగా నిలిచారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏటా జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని బోధనలో అత్యుత్తమ ప్రమాణాలు అందించిన మహిళా ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి పురస్కారాలు అందజేస్తున్నారు. ఆ పురస్కారానికి శ్రీకాకుళంలోని కస్తూర్బా గాంధీ బాలికావిద్యాలయం (కేజీబీవీ) వ్యాయామోపాధ్యాయురాలు బూక సన్యాసమ్మ ఎంపికయ్యారు. శ్రీకాకుళం మండలం బైరి గ్రామంలో జన్మించిన సన్యాసమ్మ బీఏ పూర్తిచేసి వ్యాయామవిద్యలో అండర్ గ్రాడ్యుయేట్ డిప్లమో పూర్తిచేశారు. హ్యాండ్‌బాల్ పోటీల్లో జాతీయస్థాయిలో బంగారుపతకాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం 2010లో కేజీబీవీలో పీఈటీగా కొలువు సాధించి బాలికలను కూడా అత్యుత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారు.

● **బాలికలను మెరికల్లా తీర్చిదిద్ది..**

2010లో పోలాకి కేజీబీవీలో పీఈటీగా విధుల్లో చేరిన సన్యాసమ్మ అక్కడి విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్ది జిల్లాస్థాయిలో ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్ సాధించేలా కృషిచేశారు. 2011లో శ్రీకాకుళంకు బదిలీ అయిన తరువాత ఫుట్‌బాల్ క్రీడల్లో ముగ్గురు బాలికలను రాష్ట్రస్థాయికి పంపారు. 2013లో స్కూల్‌గేమ్స్ విభాగంలో శ్రీకాకుళం కేజీబీవీ నుంచి 25మంది బాలికలు రాష్ట్రస్థాయిలో జరిగిన సాఫ్ట్‌బాల్, ఫుట్‌బాల్, హాకీ, బేస్‌బాల్ క్రీడల్లో పాల్గొని రాణించారు. పైకా (పంచాయతీ ఖేల్ ఔర్ క్రీడా అభియాన్) క్రీడల్లో ఇక్కడి విద్యార్థులు జిల్లాస్థాయిలో ఫుట్‌బాల్‌లో పతకాలు సాధించారు. ఇందులో ఇద్దరు బాలికలు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 2017లో హిరమండలంలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ఆరుగురు బాలికలు పతకాలు సాధించారు. రణస్థలంలో జరిగిన తైక్వాండో పోటీల్లో ఎనిమిది మంది బాలికలు పతకాలు సాధించారు. వీరి విజయాల వెనుక సన్యాసమ్మ పోషిం చిన పాత్ర ఎంతో కీలకమైనది.



విద్యార్థినితో వ్యాయామ ఉపాధ్యాయురాలు సన్యాసమ్మ

● **ఉపాధ్యాయ ‘మణి’**

శ్రీకాకుళం నగర పాలక సంస్థ పరిధి గుజరాతీపేట అంధవరపు వరహ నరసింహం (వరం) నగర పాలకోన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్న పెంకి ఇందిరామణి సావిత్రిబాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ బోధకురాలిగా, పాఠశాల పరిపాలకరాలిగా ఆమె గుర్తింపు పొందారు. 1998లో ఉత్తమ సైన్స్ ఉపాధ్యాయురాలిగా, 2006లో ఈ-గురు అవార్డును, 2009లో యానిమేషన్ బోధనలో పురస్కారం, 2002 నుంచి వరుసగా మూడేళ్లపాటు ఉత్తమ ఎన్జీసీ ఉపాధ్యాయురాలిగా, 2016లో ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా అవార్డులను ఆమె సాధించారు.



ఇందిరామణి

పాఠశాలలో ఆత్మీయ సత్కారం...

సావిత్రిబాయి పూలే అవార్డు కైవసం చేసుకున్న హెచ్ఎం ఇందిరామణిని వరం పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం పాఠశాలలో ఆత్మీయంగా సత్కరించారు. ఆమె సేవలను కొనియాడారు.



తరగతి గదిలో బోధిస్తున్న ఇందిరామణి

ఉత్తమ బోధకురాలు



బి.సుబ్బమ్మ

పురుషోత్తపురం(కంచిలి): పురుషోత్తంపురం ఎంపీపీ స్కూల్ హెచ్ఎం బి.సుబ్బమ్మ సావిత్రి బాయి పూలే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి తమకు పత్రాలు అందినట్లు చెప్పారు. విశాఖలో బుధవారం జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు అందుకోనున్నట్లు ఆమె తెలిపారు.

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
   a) Network b) Design
   c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
   a) C b) Pascal c) Both of Above
   d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
   a) Networks b) Modules
   c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
   a) Object - Any entity that has state and behavior is known as an object.
   b) Class - Collection of objects is called class. It is logical entity.
   c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
   d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
   a) A class is simply a representation of the type of object.
   b) It is blueprint or plan or template that describes the details of an object.
   c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
   a) Object b) Inheritance
   c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:**
   a) Object b) Interface
   c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
   a) Inheritance b) Object
   c) Package d) None of These
9. **SRP stands for:**
   a) Server Responsibility Principle
   b) Single Responsibility Principle
   c) Standard Responsibility Principle
   d) None of These
10. **OCP stands for:**
    a) Open Closed Principle
    b) Open Class Principle
    c) Organized Closed Principle
    d) None of These
11. **LSP stands for:**
    a) Local Substitution Principle
    b) Liskov Substitution Principle
    c) Labeled Substitution Principle
    d) None of These
12. **DIP stands for:**
    a) Domain Inversion Principle
    b) Diodic Inversion Principle
    c) Dependency Inversion Principle
    d) None of These
13. **ISP stands for:**
    a) Interface Segregation Principle
    b) Internet Segregation Principle
    c) Informal Segregation Principle
    d) None of These
14. **OOP was practiced in the:**
    a) 1970s b) 1980s
    c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
    a) 1930s b) 1960s
    c) 1950s d) None of These
16. **Full form of DOS:**
    a) Disk Operating System
    b) Disk Operating Software



    c) Digital Output System
    d) None of These
17. **DOS file names are restricted to:**
    a) 5 Characters
    b) 6 Characters
    c) 8 Characters
    d) None of These
18. **OLE stands for:**
    a) Operational Linking and Enabling
    b) Object Linking and Enabling
    c) Object Linking and Embedding
    d) None of These
19. **Which shows the name of file:**
    a) Title Bar b) Menu Bar
    c) Standard Tool Bar
    d) None of These
20. **Open, Print and Save display on:**
    a) Menu Bar b) Standard Tool Bar
    c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
    a) Menu Bar b) Formatting Tool Bar
    c) Standard Tool Bar
    d) None of These
22. **Presentations made on:**
    a) MS Word b) MS Excel
    c) MS Power Point
    d) None of These
23. **Slides prepares in:**
    a) MS Word b) MS Power Point
    c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
    a) Data Base Management System
    b) Document Base Management System
    c) Digital Base Management System
    d) None of These
25. **RDBMS means:**
    a) Relational Data Base Management System
    b) Reliable Data Base Management System
    c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
    a) World Wire Web
    b) World Wide Web
    c) World Width Web
    d) None of These
27. **Full form of IP:**
    a) Internet Programming
    b) Internet Protection
    c) Internet Protocol
    d) None of These
28. **PPP stands for:**
    a) Point Power Protocol
    b) Point to Point Protocol
    c) Power Point Presentation
    d) None of These
29. **URL is:**
    a) Uniform Resource Locator
    b) Universal Region Locator
    c) Uninterrupted Resource Locator
    d) None of These
30. **KVM stands for:**
    a) Keyboard Verstality in Mouse
    b) Keyboard, Video, Mouse
    c) Keyboard, Video, Music
    d) None of These
31. **SAN refers to:**
    a) Storage Area Network
    b) Sample Annual Numbers
    c) Search Access Network
    d) None of These
32. **Full form of COMPUTER is:**
    a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
    b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
    c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
    d) None of These
33. **COBOL is:**
    a) Common Business Oriented Language
    b) Computer Basics in Other Language
    c) Computer Business Oriented Language
    d) None of These
34. **Ctrl + A is for:**
    a) To Save b) To Select Whole Area
    c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
    a) To Italic b) To Redo
    c) To Save d) None of These
36. **SIM means:**
    a) Speed In Mobile
    b) Special Identity Module
    c) Subscriber Identity Module
    d) None of These
37. **CPU is:**
    a) Control Processing Unit
    b) Computer Programming Unit
    c) Central Processing Unit
    d) None of These
38. **Cable TV network is example of:**
    a) MAN b) LAN
    c) VAN d) None of These
39. **RAM stands for:**
    a) Read Access Memory
    b) Random Access Memory
    c) Rewritable Access Memory
    d) None of These
40. **ROM stands for:**
    a) Read Operating Memory
    b) Random Oriented Memory
    c) Read Only Memory
    d) None of These
41. **Which device connects LAN to Internet :**
    a) HTML b) Bridge
    c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
    a) Drawing a Picture
    b) Talking On the Phone
    c) Writing a Letter
    d) None of These
43. **What do you do to start the slide show:**
    a) Click on Go
    b) Click on Slide Show Icon
    c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
    a) Ctrl + K b) Ctrl + T
    c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
    a) Ctrl + = b) Ctrl + -
    c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
    a) Ctrl + = b) Ctrl + -
    c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
    a) Ctrl + H b) Ctrl + K
    c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
    a) Press Shift + F7 b) Press F7
    c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
    a) Ctrl + F b) Ctrl + G
    c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
    a) Ctrl + H b) Ctrl + F
    c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్


టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

Describe Darwin's theory of evolution

Heredity

1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common.
So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.
Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.
According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.
1.Population remains fairly constant even though all species produce a large number of off springs.
2. This is due to 'competition' or struggle for existence between same and different species.
3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.
4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.
Variations are beneficial to the species because:
1. They enable the organisms to adapt themselves in changing environment.
2. Variations form the basis of heredity.
3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:
1. Sexual reproduction results into variations.
2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.
3. Genetic drift provides diversity without any adaptation.
4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.
Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.
Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.
The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:
1. DNA studies.
2. Number of chromosome is same,
3. All have a common ancestor.
4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.


11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.
The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)
With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:
- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.
Due to variation during sexual reproduction one green beetle evolved among them.
This green beetle can pass the colour to its progeny which are green beetles.
Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.
The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.
The progeny of green beetles increase

10th Biology

due to natural selection which gives survival advantage.

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.
(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.
(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.
Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.
(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.
Thus, fossils have an importance in deciding evolutionary relationship.
Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty


సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

పాయితారి(ఇచ్ఛాపురంరూరల్), జనవరి2: పాయితారిలో చంద్రన్న సంక్రాంతి కానుకలను మంగళవారం జన్మభూమి కమిటీ సభ్యుడు లోపింటి పద్మనాభం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్.లక్ష్మి, మన్మధరావు, బాలరాజు, కృష్ణమూర్తి, మౌళి, పురుషోత్తం, రఘునాథం, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు మత్స్యకార గ్రామాల్లో ర్యాలీ

సోంపేట, జనవరి2 : మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలంటూ శ్రీకాకుళం నిర్వహిస్తున్న దీక్షలకు సంఘీభావంగా మత్స్యకార గ్రామాల్లో బుధవారం ర్యాలీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మత్స్యకార ఐక్యవేదిక సభ్యుడు, జడ్పీటీసీ సభ్యుడు సూరాడ చంద్రమోహన్ ఒక ప్రకటన విడుదల చేశారు.

సంకాంత్రి కానుకల పంపిణీ



బల్లిపుట్టుగ(కవిటి రూరల్), జనవరి2: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని జన్మభూమి కమిటీ సభ్యుడు బార్ల చిన్నబాబు అన్నారు. మంగళవారం బల్లిపుట్టుగలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ప్రతి పేదవాడు సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం చంద్రన్న సంక్రాంతి కానుకల పేరిట ఆరు రకాల వస్తువులను ఉచితంగా అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద రజనీకుమార్ దొళాయి, వీఆర్వో శ్రీను పాల్గొన్నారు.

'అవినీతిని బహిర్గతం చేస్తా'

టెక్కలి, జనవరి 2: రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అవినీతిని ఆధారాలతో బహిర్గతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని వైసీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ తిలక్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గతంలో మంత్రి రెండుసార్లు ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేస్తారా అని ప్రశ్నించారు. ఒడిశాలో ఎరువులు, విత్తనాలు అమ్ముకున్నానని, కొండలను భూములుగా చూపించి బ్యాంకుల్లో రుణాలు పొందానని, డి.పట్టా భూములు దోచుకున్నానని మంత్రి చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ వీటిపై విచారణ చేయించుకోవచ్చునని అన్నారు. అధికారంలో ఉన్నది మీరే అయినప్పుడు ఎందుకు విచారణ చేయించడం లేదని ప్రశ్నించారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'





పురుషోత్తపురంలో సమస్యలు చెబుతున్న దృశ్యం, పింఛన్ మంజూరు చేయాలని కోరుతున దివ్యాంగురాలు

ఇచ్ఛాపురం, జనవరి2: సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం చక్కని వేదిక అని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మంగళవారం 1,2,3 వార్డులు పురుషోత్తపురం, ఏఎస్‌పేటలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోరా అని పురుషోత్తపురం 1,2 వార్డుల ప్రజలు అధికారులను ప్రశ్నించారు. విద్యుత్ దీపాలు వెలగడం లేదని, రోడ్ల నిర్మాణాలు జరగడం లేదని పిర్యాదు చేశారు. ఇచ్ఛాపురంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కంబరి ఈశ్వరి, నీలవేణి వినతించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు, కౌన్సిలర్ ప్రేంకుమార్, తదితరులు పాల్గొన్నారు. • ఏఎస్‌పేటలో కౌన్సిలర్ సాలిన డిల్లీ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని, పైపులైన్ కోసం తవ్విన గోతులు పూడ్చాలని వార్డు ప్రజలు కోరారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ధర్మారావు, నందికి జాని, యూత్ అధ్యక్షుడు చాట్ల లోహిదాస్, కొండా శంకర్‌రెడ్డి, నిర్మలారెడ్డి, ఇందిర, నర్తు నరేంద్ర, కౌన్సిలర్లు నాగరాజుపాత్రో, పార్వతీశం, పాపారావు, ప్రేం, పిలక సంతు, కోటి, కృష్ణయ్య పాల్గొన్నారు.

●నవ్యాంధ్రను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం కళాశాల విద్యార్థులతో జన్మభూమి-మాఊరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ చేసి స్వచ్ఛ భారత్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నిత్యానందపట్నాయిక్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్, పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

ఇచ్ఛాపురం : సురంగి రాజా మైదానంలో ఈ నెల 4న జరగనున్న ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. హెలీప్యాడ్‌ను సిద్ధం చేయాలన్నారు. బహిరంగ సభపై పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ అవతారంకు సూచించారు. బారికేడ్లు ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వీవీపీలు, ముఖ్య నాయకులు, ప్రెస్‌కు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బహిరంగ సభ ప్రదేశంలో తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలలు బలోపేతం చేద్దాం

మాకన్నపురం (సోంపేట), జనవరి2 : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంఈవో ఎస్.జోరాడు అన్నారు. గణిత దినోత్సవంలో భాగంగా మంగళవారం మాకన్నపురంలో నియోజకవర్గస్థాయి వ్యక్తిగత ప్రతిభ పరీక్ష నిర్వహించారు. 8వ తరగతికి సంబంధించి ఇసుకలపాలెం పాఠశాలకు చెందిన వి.షణ్ముఖరావు ప్రథమ, సోంపేటకు చెందిన ఎల్.అశ్విని ద్వితీయ, మాకన్నపురానికి చెందిన ఎం.కార్తిక్ తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. 5వ తరగతికి సంబంధించి పాలవలస పాఠశాలకు చెందిన డి.తనూజ, జి.డిల్లీరావులు ప్రథమ, ద్వితీయ స్థానాలు, మాకన్నపురానికి చెందిన బి.సుమతి తృతీయ స్థానం సాధించారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దిల నాగేశ్, ఎస్ఎంసీ చైర్మన్ మద్దు కోదండరావు, ప్రధానోపాధ్యాయుడు రేగల ప్రకాశ్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో

'అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాలు'

కోటబొమ్మాళి, జనవరి 2: రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని హరిశ్చంద్రపురం సర్పంచ్ పూజారి శైలజ, నీటి సంఘం అధ్యక్షుడు ఉప్పాడ జయరాం అన్నారు. మంగళవారం వారు చిన్నహరిశ్చంద్రపురం రేషన్ డిపోలో చంద్రన్న సంక్రాం తి కానుకలు అందజేసి మాట్లాడారు. కుల, మతాలకు అతీతంగా అంతా పం డుగలు ఆనందంగా జరుపుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని చెప్పారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:	
ఎం.సురేష్	83398-87881
ఎంపీడీవో	
పి.రామకృష్ణ	8790007929
వ్యవసాయ అధికారి	
బి.నరసింహమూర్తి	8886612652
మండల విద్యాశాఖాధికారి	
ఎం.మురళీకృష్ణ	9441729951
మున్సిపల్ కమిషనర్	
పి.రవిబాబు	9849905782
ఏఈ (హౌసింగ్)	
కె.రాజగోపాల్	7093930228
మండల ఇంజనీరింగ్ అధికారి	
ఆర్. దొళాయ్	9553520599
ఏఈ (రూరల్ వాటర్ సప్లై)	
ఎ.మురళీకిషోర్	7702113335
పశువైద్యాధికారి	
టి.శిరీష	8790996646
వెలుగు ఏపీఎం	
ఎస్.ప్రసాద్	8008803897
ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో	
ప్రమీలా	8790007651
ఆర్అండ్‌బీ జేఈ	
రవికాంత్	9440459129
ఐసీడీఎస్ పీవో	
డి.నాగమణి	9618104943
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	
బి.మంగమ్మ	9980425792
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	
ఎం.రూపావతి	9441249767

ఇచ్ఛాపురం

గ్యాస్ సమాచారం

కవిటి మండలం బొరివంక పీహెచ్‌సీ పరిధిలోని కుసుంపురం, పెద్దబల్లిపుట్టుగ గ్రామాల్లో బుధవారం చంద్రన్న సంచార చికిత్సలు అందించనున్నారు. రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేస్తారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 3న గ్యాస్ బుకింగ్ చేసుకున్న పట్టణ వినియోగదారులకు ఈనెల 4న, రూరల్ వినియోగదారులకు 5న సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

● సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా మండలంలోని ఈదుపురం, కొఠారి, పూర్ణాటకం, తులసిగాం, ధర్మపురం, ఇన్నేసుపేట, బలరాంపురం గ్రామాల్లో బుధవారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధి వెంకటేష్ తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస..... ఒక్కక్షణం
తిరుమల.......... ఎంసీఏ

ఇచ్ఛాపురం
పూర్ణ .... ఎంసీఏ
శ్రీమణికంఠ.... 2 కంట్రీస్

కవిటి
మహాలక్ష్మి... ఎంసీఏ
అశోక్... 2 కంట్రీస్

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ఇచ్ఛాపురం, జనవరి2: అంతర్జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులకు మంగళవారం ఆటలు పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్, రింగ్, టగ్ఆఫ్‌వార్, రన్నింగ్, తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరికి బుధవారం బహుమతులు అందజేస్తారు.



మ్యూజికల్ చైర్ ఆడుతున్న ఉపాధ్యాయినులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

» సమస్యలన్నీ పరిష్కరిస్తాం » ఎమ్మెల్యే బెందాళం అశోక్ » కేశుపురం, డొంకూరులో 'జన్మభూమి' గ్రామ సభలు » ఎస్టీలో చేర్చాలంటూ మత్స్యకారుల వినతి

ఇచ్ఛాపురం రూరల్, జనవరి 2: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. కేశుపురం, డొంకూరు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. డొంకూరులో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కుటుంబ వికాసమే సమాజ వికాసమన్న ధృడ నిశ్చయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు 10 హామీలు అమలు చేస్తున్నారన్నారు. మొదట ప్రత్యేక అధికారి బి.లవరాజు.. అధికారులు, ప్రజాప్రతినిధులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం శాఖల వారీగా ప్రగతిని సమీక్షించారు. పంచాయతీలో 101 మంది రైతులకు రూ. 35 లక్షల పంట నష్ట పరిహారం అందించామని, మూడో విడత రుణమాఫీ కింద రూ.39లక్షలు రైతుల అకౌంట్‌లో జమచేసినట్టు ఏవో తెలిపారు. మహిళా సంఘాలకు 2014 మంచి ఇప్పటి వరకు రూ.7.55 కోట్ల లింకేజీ రుణాలు, వారి పిల్లలకు రూ.4.32 లక్షల ఉపకార వేతనాలు పంపిణీ చేసినట్టు వివరించారు. చేపలు నిల్వ చేసుకొనేందుకు కోల్డ్ స్టోరేజి నిర్మించాలని, తమను ఎస్టీల్లో చేర్పించాలని మత్స్యకార ప్రతినిధులు కోరారు. కేశుపురం గ్రోయిన్ పూర్తి చేయాలని రైతులు కోరారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఉచిత ఆరోగ్య, పశు వైద్య శిబిరాలు సైతం ఏర్పాటు చేశారు. ● కేశుపురంలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీపీ డి.ఢిల్లీరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఎ.లింగరాజు, ఏఎంసీ ఛైర్మన్ ఎస్.సహదేవురెడ్డి, సర్పంచ్‌లు ఎన్. చంద్రయ్య, బి.కామాక్షి, తహసీల్దార్ బి.సురేష్, ఎంపీడీవో హెచ్.సత్యం, డీటీ ఎం.గణపతి, విద్యుత్ ఏఈ రవిశంకర్, ఏపీఎం సూర్యనారాయణ, ఏవో బి.నరసింహామూర్తి, ఐసీడీఎస్ పీవో నాగలక్ష్మి, ఎంఈవో కె.అప్పారావు, ఏపీవో ఎస్.ప్రమీల, డి.లోకేష్, బి.జానకిరావు, డి.కామేష్, లోహిదాసు, ఎస్.ఢిల్లీరావు, తదితరులు పాల్గొన్నారు.



డొంకూరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్



బెంకిలిలో జన్మభూమి గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు

కవిటి రూరల్, జనవరి1: సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక జన్మభూమి మా ఊరు కార్యక్రమం అని తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో రామకృష్ణరావు అన్నారు. కపాసుకుద్ది, నెలవంక గ్రామాల్లో మంగళవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఎంపీపీ కిరణ్‌కుమారి, జడ్పీటీసీ సభ్యుడు రమేష్ అధ్యక్షత వహించారు. తుఫాన్ షెల్టర్ భవనం నిర్మించాని, మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలని మత్స్యకార నాయకులు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహిని బిసాయి, ఎంపీటీసీ సభ్యులు కృష్ణవేణి, రామకృష్ణ, ఆర్ఐలు జీవన్‌కుమార్, వెంకటేశ్వర పాణిగ్రాహి, నాయకులు సదానంద్ రౌళో, చిట్టిబాబు, ఎస్.వి. రమణ, జయప్రకాష్, బల్లెడ కృష్ణారావు, బాసుదేవ్ రౌళో, పొందల కృష్ణారావు, సంతోస్ పట్నాయక్, మణి చంద్ర ప్రకాష్, భీమారావు రౌళో, తదితరులు పాల్గొన్నారు.

కంచిలి, జనవరి1: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి కె.సత్యారావు అన్నారు. మంగళవారం కత్తివరం, కొజ్జిరియా, మఖరాంపురంలో ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి, జడ్పీటీసీ సభ్యురాలు జామి జయ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సోంపేట, జనవరి2: మండలంలోని బెంకిలి, జింకిభద్ర, ఇసుకలపాలెం, రుషికుద్దలో జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. నియోజకవర్గ స్పెషలాఫీసర్ కె. సూర్యనారాయణ పాల్గొని మాట్లాడారు. సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు సూరాడ చంద్రమోహన్, ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ, తహసీల్దార్ ఆర్.గోపాలరత్నం, ఏపీఎం సనపల ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. ● ఇసుకలపాలెంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో తమను ఎస్టీల్లో చేర్చాలంటూ మత్స్యకారులు వినతి పత్రం సమర్పించారు. సర్పంచ్ బైపల్లి కుమారి, మడ్డు రాజారావు, తదితరులు ఉన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం







కపాసుకుద్దిలో మత్స్యకారులను ఎస్టీలో చేర్చాల వినతిపత్రం అందిస్తున్న దృశ్యం, కేశుపురంలో వైద్య శిబిరం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, నెలవంకలో జన్మభూమి గ్రామసభ

ఐక్యతతో ఫలాలు పొందండి

గరికిపాడు(సంతకవిటి), జనవరి 2: నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసిందని, అందరూ ఐక్యంగా దీనిని సద్వినియోగం చేసుకుని సంక్షేమ ఫలాలు పొందాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కుప్పిలి వెంకటరావు అన్నారు. గరికిపాడు సమీపంలోని గట్టి వారి తోటలో మండల నాయీ బ్రాహ్మణుల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది 40 సంఘాలకు రుణాల రూపంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి లో నాయీ బ్రాహ్మణుల ఫెడరేషన్ ద్వారా త్వరలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటోందని ఫెడరేషన్ ఛైర్మన్ జి.నాగేశ్వరరావు చెప్పారన్నారు. అయితే జిల్లాలో నాయీ బ్రాహ్మణులకు సరైన సంఘాలు, ఐక్యత లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలను పొందకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మండలాల వారీగా సంఘాలను ఏర్పాటు చేసి నాయీ బ్రాహ్మణుల పురోభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో రేగిడి, రాజాం సంఘాల అధ్యక్షులు టి.రమణమూర్తి, ఎం. సూర్యనారాయణ, పలువురు నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయీ బ్రాహ్మణుల జిల్లా అధ్యక్షుడు

సంక్షిప్తం

విద్యార్థుల శ్రమదానం



చెత్త ఏరుతున్న విద్యార్థులు

కవిటి, జనవరి2: కవిటి ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం శ్రమదానం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం, పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించారు. మరుగుదొడ్ల పరిసరాలు శుభ్రం చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవశ్యకతను విద్యార్థులకు హెచ్ఎం ఎన్.బెనర్జీ తెలియజేశారు. కార్యక్రమంలో ఎ.హిమకుమార్, రామకృష్ణ, రాజేష్ సాహు, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయుడికి పూజలు



ఆకట్టుకున్న భజన

కవిటి, జనవరి2: జగతి అభయాంజేయ ఆలయంలో మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తమలపాకులు, సింధూరం, నిమ్మకాయలతో పూజలు చేశారు. అనంతరం 12 గంటల పాటు భజన కాలక్షేపం ఏర్పాటు చేశారు. కపాసుకుద్దికి చెందిన సీహెచ్ రవి కుమారుడు 12 ఏళ్ల చాణిక్య తన గాత్రంతో పాటు హార్మోనియం ప్రదర్శనతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అన్నమాచార్య కీర్తనలతో ఆహూతులను రంజింపజేశాడు.

క్రమశిక్షణతోనే ఉన్నత విద్య

సోంపేట, జనవరి 2 : విద్యార్థులు క్రమశిక్షణతో పద్ధతి ప్రకారం చదువుకుంటే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని శ్రీనివాస విద్యాలయం ప్రిన్సిపాల్ కేవీ రమేష్‌బాబు అన్నారు. మంగళవారం పదో తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షల కిట్‌లు అందజేశారు. అనంతరం విద్యార్థుల నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



పరీక్షల కిట్‌లు అందజేస్తున్న ప్రిన్సిపాల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటిపేజీ తరువాయి

సర్వేయర్లతో కుమ్మక్కు.....

శ్రీకాకుళం నగరపాలక సంస్థతో పాటు పురపాలక సంఘాల్లో అధికారులే సర్వేయర్ల ద్వారా ఒప్పందాలు కుదుర్చుకుని ప్లాన్లు జారీ చేసేందుకు వీలులేకున్నా అనుమతులిచ్చేస్తున్నారు. 700 నుంచి వెయ్యి చదరపు అడుగుల స్థలాల్లో నిర్మాణాలపై రూ.15 వేల నుంచి రూ.20 వేలు, గ్రూపు ఇళ్ల (మినీ అపార్ట్‌మెంట్ల)పై రూ.50 వేల నుంచి రూ.లక్ష, శ్రీకాకుళం నగర పాలక సంస్థలో అపార్ట్‌మెంట్ నిర్మాణాలపై ప్లాట్‌కు రూ.1500 నుంచి రూ.2వేల వరకూ వసూలు చేస్తున్నారు. ఇంకొందరు ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటుచేసుకుని దందా సాగిస్తున్నారు.

ఇదోరకం ప్లాన్

చుట్టినా భవనాల పరిశీలనలో వారి జోక్యం తప్పడం లేదు. వాస్తవానికి యజమాని భవన నిర్మాణానికి ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోగానే ముందస్తు అనుమతి లభిస్తుం ది. నిర్మాణం పూర్తైన తర్వాత ప్లాన్ ప్రకారం పనులు జరిగాయా...లేదా అనేది పురపాలక శాఖ ప్రణాళికా విభాగం (టౌన్ ప్లానింగ్) అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలి.

అక్కడే అసలు కథ మొదలు....

ధ్రువీకరణ సమయంలోనే (పోస్టు వెరిఫికేషన్) అసలు కథ మొదలవుతోంది. ఇక్కడే సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కొన్నిసార్లు ముందస్తు ప్లాన్ పొందిన యజమానులు నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టకపోవడం, మరికొన్ని సందర్భాల్లో ప్లాన్ సరిగా ఉన్నా ముడుపుల కోసం కొందరు అధికారులు, సిబ్బంది ఒత్తిడి ప్రతిబంధకంగా మారుతోంది. దీంతో పెద్దసంఖ్యలో దరఖాస్తులు చివరి పరిశీలనకు పెండింగ్‌లో ఉంటున్నాయి. దీనికి తోడు ఈ విధానంలో కొత్త చిక్కులు పుట్టుకొస్తున్నాయి. దరఖాస్తులు స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అవకాశమున్నా నిబంధనలు తెలియకపోవడంతో యజమానులు ఇబ్బంది పడుతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం లైసెన్స్ ఉన్న సర్వేయర్లకు అనుమతినిచ్చింది. వీరి సహకారంతోనే దరఖాస్తు చేయాలి. ఆ తర్వాత ముందస్తు ప్లాన్ మంజూరు చేస్తారు. దరఖాస్తులో పొందుపరిచినట్టు నిర్మాణాలు చేపట్టాలి. దీనికి సర్వేయర్ బాధ్యత తీసుకోవాలి. నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రణాళికా విభాగం అధికారులుధ్రువీకరణ ఇస్తారు. నిబంధనలు అతిక్రమిస్తే నోటీసులు జారీచేస్తారు. దీనిని ఆసరాగా తీసుకుని కొందరు అధికారులు దరఖాస్తుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భవన నిర్మాణదారులు ఎవరైనా అభ్యంతరం చెబితే ప్రొసీడింగ్స్ కాపీ ఇప్పించి... ప్రణాళిక విభాగం సిబ్బందిని రంగంలోకి దింపి ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

రాజకీయ నేతల కనుసన్నల్లో.....

జిల్లాలోని పలు పట్టణాల్లో ప్రజాప్రతినిధులు తమ పదవిని అడ్డుపెట్టుకుని, రాజకీయ నేతలు తమ పలుకుబడి ఉపయోగించి పెత్తనం చెలాయిస్తున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణం చేపడితే చాలు...అభివృద్ధి పనుల పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్వయంగా డివిజన్, వార్డు స్థాయి నేతలే ఇందులో ఉన్నారన్న విమర్శలున్నాయి. ఇంకొందరైతే నిబంధనలు అతిక్రమించి భవనాలు నిర్మించి...క్రయ విక్రయాలు చేస్తున్నారు. ఈ తంతు మిగిలిన పట్టణాల కంటే శ్రీకాకుళంలో ఎక్కువ. వీటిలో లొసుగులు తెలుసుకుని...ప్లాన్లను రద్దుచేయిస్తామని బెదిరిస్తూ డబ్బు వసూలు చేస్తున్నారు.

నిబంధనలు గాలికి....

పట్టణాల్లో నిర్మించే అనేక భారీ భవనాల్లో వాహనాలు నిలిపేందుకు స్థలాలు వదలడం లేదు. ఆయా ప్రదేశాల్లో వాణిజ్య దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. అంతస్తు నిర్మించాలంటే ప్రధానంగా ఇంకుడు గుంత, మొక్కలు నాటేందుకు స్థలం, నిబంధనలు ఉల్లంఘించి భవనం నిర్మిస్తే దానిని స్వాధీనం చేసుకునేలా పది శాతం సంబంధిత నగరపాలక, పురపాలక సంఘానికి రిజిస్ట్రేషన్ చేయాలి. రహదారి విస్తీర్ణాన్ని బట్టి అంతస్తు చుట్టూ అగ్నిమాపక వాహనం తిరిగేలా చోటు వదలాలి. విద్యుత్ సరఫరా నిమిత్తం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు స్థలం విడిచిపెట్టాలి. మాస్టర్ ప్లాన్, పట్టణ ప్రణాళిక అధికారులు అనుమతిచ్చిన మేరకు నిర్మాణాలు చేపట్టాలి. కానీ ఇవేమీ అమలు కావడం లేదు. దీంతో ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. పైగా రహదారి విస్తరణ సమయాల్లో ఆయా నిర్మాణాలకు నష్టపరిహారంపై కోర్టును ఆశ్రయిస్తున్నారు.

పరిశీలించి చర్యలు

ఆన్‌లైన్ విధానం అమల్లోకి వచ్చాక...భవన నిర్మాణ ప్రణాళిక అనుమతి కోసం ఎవరూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. నేరుగా లైసెన్స్‌డ్ సర్వేయర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అవినీతికి పాల్పడితే సర్వేయర్లను బ్లాక్‌లిస్టులో పెడతాం. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు. భవన నిర్మాణాల అనుమతుల మంజూరును వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటాం. తుది ధ్రువీకరణపై ప్రజలు అవగాహన కలిగిఉండాలి. ప్లాన్ ప్రకారమే నిర్మించాలి.

- సురేష్‌కుమార్, పురపాలక శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు, విశాఖపట్నం

'వెలుగు'నివ్వు 'మిత్ర'మా!

టోల్‌ఫ్రీ నెంబర్ 1100ను ప్రవేశపెట్టింది. తాజాగా 'సాధికార మిత్ర' పేరుతో ప్రతి 35 కుటుంబాలకు ఒకరిని నియమించింది.

మహిళా సంఘ సభ్యురాలికే బాధ్యత

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి మానసపుత్రిక వెలుగు పథకం ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతమవుతోందనేది నమ్మకం. ఈ నేపథ్యంలో స్వయం సహాయక సంఘాలకు చెందిన సభ్యులను 'సాధికార మిత్ర'లుగా నియమించి, వారికి ప్రభుత్వ పథకాలు, ఇతర సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకు సంబంధించిన శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించారు. ప్రజా సాధికార సర్వే(ఎస్‌పీఎస్)లో నమోదైన వివరాల ఆధారంగా ప్రతి 35 కుటుంబాలను ఒక క్లస్టర్‌గా విభజించి సాధికార మిత్రను నియమిస్తున్నారు. ఉదాహరణకు ఒక గ్రామంలో 350 కుటుంబాలుంటే ఆ గ్రామాన్ని పది క్లస్టర్లుగా విభజించారు.

● కనీస అర్హతలు....

సాధికార మిత్రగా గుర్తించడానికి కొన్ని కనీస అర్హతలను నిర్దేశించారు. విధిగా స్వయంసహాయక సభ్యురాలై ఉండాలి. సేవాభావం క లిగి నిస్వార్థంగా పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేయడానికి ఆసక్తి కలిగి ఉండాలి. ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే స్వభావం కలిగి ఉండాలి. 35 సంవత్సరాల కన్నా తక్కువ వయసు, కనీసం 8వ తరగతి విద్యార్హత, స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారికి ప్రాధాన్యం.

జిల్లా సమాచారం...

జిల్లాలో గ్రామీణప్రాంతాల్లో సుమారు 1.20 లక్షల కుటుంబాలున్నాయి. సాధికార మిత్రకు ఎంపికైన డ్వాక్రా మహిళలు 34 వేలమంది. గ్రామీణ మండలాల నుంచి 24వేలు. పట్టణ ప్రాంతాల (శ్రీకాకుళం నగరపాలక సంస్థ, ఇచ్ఛాపురం, పలాస- కాశీబుగ్గ, ఆమదాలవలస పురపాలక సంఘాలు, రాజాం, పాలకొండ నగర పంచాయతీ) నుంచి 10 వేలమంది సేవలను అందించనున్నారు.

ఇవీ బాధ్యతలు....

సాధికారమిత్రగా నియమితులైన వారు సంబంధిత క్లస్టర్‌లోని కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గురించి తెలియజేయాలి. ప్రభుత్వ పథకాలు అమల్లో లోపాలు, ప్రజా సమస్యలు గమనించి ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాల్‌సెంటర్ (టోల్‌ఫ్రీ నెంబర్ 1100)కు తెలియజేయాలి. వారికి రెండు పుస్తకాలను అందిస్తున్నారు. మొదటి పుస్తకంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలుంటాయి. రెండో పుస్తకంలో 35 కుటుంబాల వివరాలు, వారి సమస్యలను నమోదుచేస్తారు.

అవగాహన అనంతరం సేవలు

జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక బృందాల నుంచి స్వచ్ఛందంగా సేవలందించే వారిని గుర్తించి సాధికార మిత్రలుగా నియమించాం. జనవరి మొదటి వారం రోజులు అవగాహన కల్పిస్తాం. అనంతరం సేవలు ప్రారంభిస్తారు. ఇప్పటికే వారికి సామగ్రిని అందించాం. ఎప్పటికప్పుడు వీరి ప్రగతిని తెలుసుకుంటూ సూచనలందిస్తాం. పథకాల అమల్లో ఇబ్బందులు, ఇతర వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఈ విధానం దోహదపడుతుంది.

- ఎ.చిరంజీవి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, వెలుగు (సంస్థాగత నిర్మాణం)

ప్రత్తిపాడులో డీసీసీబీ చైర్మన్ల సమావేశం


ప్రత్తిపాడు, జనవరి 2: తూర్పుగోదావరి జిల్లా ప్ర త్తిపాడులోని ఆప్కాబ్ ఉపాధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ వ రుపుల రాజా స్వగృహంవద్ద మంగళవారం రాష్ట్ర డీసీసీబీ చైర్మన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రహోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప విచ్చేశారు. డీసీసీబీ చైర్మన్ల పదవీకాలం తొందరలో ముగుస్తున్న నేపథ్యంలో పదవీ కాలం పొడిగింపు విషయమై చర్చించినట్టు సమాచారం. రాష్ట్ర ఆప్కాబ్ అధ్యక్షుడు పిన్నమనేని వెంకటేశ్వరరావు కూడా పాల్గొన్నారు. డీసీసీబీల సమస్యలు తదితర అంశాలను కూడా హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప దృష్టికి 13 జిల్లాల చైర్మన్లు తీసుకెళ్లినట్లు తెలిసింది. అనంతరం హోంమంత్రి రాజప్పతో జిల్లాలోని ఆర్థిక మంత్రి యనమల రాకృష్ణుడుని కలిసేందుకు వీరంతా తరలి వెళ్లారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా డీసీసీబీ చైర్మన్ డి.జగన్మోహన్‌రావుతో సహా అన్ని జిల్లాల చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీసీసీబీలు ఆర్థిక బలోపేతానికి రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రి సహకారం మరపురానిదని చెప్పారు. దీనివల్లే రాష్ట్రంలోని 13 డీసీసీబీలు లాభాలబాటలో పయనిస్తున్నాయని తెలిపారు.



సమావేశమైన 13 జిల్లాల డీసీసీబీ చైర్మన్లు ఆప్కాబ్ అధ్యక్షులు

డబ్బులేదు

ఆధ్వర్యంలో మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోవడంతో రూ. 16వేల కోట్ల లోటుబడ్జెట్‌తో ఉన్నామని, ప్రస్తుత ఆదాయం ఉద్యోగుల జీతాలకు సరిపోతోందని వెల్లడించారు. ప్రభుత్వం వద్ద నోట్లు ముద్రించే ప్రెస్ ఉండదని, ఇతర కార్యక్రమాల కోసంఅప్పుచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ముఖ్యమంత్రి తన అనుభవాన్నంతా రంగరించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కేవలం పింఛన్లకే ఏటా రూ. 6వేల కోట్లు అవుతోందన్నారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమపథకాలు వర్తిస్తాయని చెప్పారు. కొందరు పింఛన్ కోసం ఆధార్‌కార్డుల్లో వయసు దిద్దుబాట్లకు యత్నిస్తున్నారని, ఇటువంటి విధానాలకు వ్యక్తిగతంగా కట్టుబాటు విధించుకోవాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మహిళలకు తెలుసునన్నారు. అందుకే వారికి ఇస్తామన్న రూ. 4వేలపై ప్రశ్నించకుండా ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుకున్నారన్నారు. కిరోసిన్, పంచదారపై కేంద్రప్రభుత్వం సబ్సిడీ ఎత్తేయడంతోనే రేషన్ దుకాణాల్లో వాటి పంపిణీ నిలిచిపోయిందని, రూ. 400కోట్ల ఖర్చుతో నెలవారీ పంచదార, కిరోసిన్‌తో పాటు, రూ. 40కే కిలో కందిపప్పు పంపిణీచేసేందుకు సీఎం ఆదేశాలు జారీచేశారన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలుచేస్తోందని తెలిపారు. కనీసం ప్ర జలు నిద్రించేముందైనా ప్రభుత్వం గురించి ఆలోచించాలని కోరారు. హిజ్రాలకు కూడా ఉగాది నుంచి పింఛన్లు ఇస్తామన్నారు. జిల్లా అభివృద్ధిలో పరుగులెడుతున్నా.. మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకడుగులో ఉండటం తనకు బాధ కలిగిస్తోందని చెప్పారు. వంశధార ప్రాజెక్టును రూ. 970 కోట్లతో ప్రారంభించాలని అప్పట్లో ధర్మాన ప్రసాదరావు యత్నించారని, నిర్వాసితులుఎదురుతిరగడంతో ప్రాజెక్టు ముందుకు కదలక అవినీతికి ఆస్కారమేర్పడిందని చెప్పారు. తను పలుమార్లు నిర్వాసితులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నానని, యూత్‌ప్యాకేజీ కింద రూ. 462 కోట్లు చెల్లించామని, ఆతర్వాత నిర్వాసితులు ఖాళీ చేయడంతోఈఏడాది మార్చి లేదా జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తికానుందన్నారు. ప్రజలను ఓటడిగే హక్కు టీడీపీకి మాత్రమే ఉందన్నారు. ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులందరికీ పింఛన్లు మంజూరుచేశామని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ ధనంజయరెడ్డి, జేసీ చక్రధర్‌బాబు, జన్మభూమి ప్రత్యేకాధికారి విక్రాంత్, ఆర్డీవో దయానిధి, ఎంపీపీ గొండు జగపతి, సర్పంచ్ చిన్నారావు, ఎంపీటీసీ సభ్యులు, డీఎంహెచ్‌వో తిరుపతిరావు, ఆర్బీఎస్కే కోఆర్డినేటర్ ప్రవీణ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్ఱిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథ : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్ వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू

ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



ముఖ్యమంత్రి సభకు భారీ ఏర్పాట్లు

హెలీప్యాడ్, బహిరంగ సభాస్థలిని పరిశీలించిన మంత్రి అచ్చెన్న

ఇచ్ఛాపురం, జనవరి 2: ఇచ్ఛాపురం సురంగి రాజా మైదానంలో గురువారం జరగనున్న ముఖ్యమంత్రి సభకు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులకు సూచించారు. మంగళవారం ఇచ్ఛాపురం వచ్చిన ఆయన.. ఎమ్మెల్యే బెందాళం అశోక్, కలెక్టర్ ధనుంజయరెడ్డితో కలిసి హెలీప్యాడ్(జ్ఞానభారతిపాఠశాల మైదానం)ను పరిశీలించారు. హెలీప్యాడ్‌కు అడ్డంగా ఉన్న స్తంబాలను తొలగించాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి బస్సు వెళ్లేమార్గంలో మరింత భద్రత కల్పించి డాగు చేయాలన్నారు. బహిరంగ సభకు వెళ్లేంత వరకు భారీ ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు. స్టేజ్ సమీపంలో కౌంటర్లు వేర్వేరుగా ఏర్పాట్లు చేయాలని, జనాలు కూర్చునేందుకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రౌండ్‌లోకి బస్సు వచ్చే స్థలంలో రోడ్డుతో పాటు ర్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. మైదానం చుట్టూ ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలన్నారు. మహిళలు భారీగా తరలివచ్చేలా బాధ్యత తీసుకోవాలని మెప్మా పీడీ రోజారాణికి ఆదేశించారు. మహిళా సంఘాలంతా తరలి రావాలని, వారు కూర్చునేందుకు ఏర్పాట్లు చూ సుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ రాఘవ, సీఐ అవతారం అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


బహిరంగ సభాస్థలి వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే

పర్యటన ఇలా ..

శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఇచ్ఛాపురంలో పర్యటించనున్నారు. ఆ రోజు మధ్యాహ్నం 1.50గంటలకు చంద్రబాబు ఇచ్ఛాపురంలో జ్ఞానభారతి స్కూల్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంగుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి వస్తారు. మధ్నాహ్నం రెండు గంటల నుంచి 4.30 గంటలవరకు జరిగే 'జన్మభూమి మాఊరు' కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.35గంటలకు జ్ఞానభారతి స్కూల్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో విశాఖకు బయల్దేరుతారు.

జాతీయ స్థాయి లగోరీ పోటీలకు జిల్లా క్రీడాకారులు


ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

టెక్కలి, జనవరి 2 : కర్ణాటకలోని మంగుళూరులో ఈ నెల 5, 6, 7 తేదీల్లో జరగనున్న జాతీయ స్థాయి లగోరీ పోటీలకు జిల్లా నుంచి ఎనిమింది క్రీడాకారులు ఎంపికయ్యారు. లింగాలవలస హైస్కూల్ నుంచి జి.తిరుమలరావు, బూరగాం హైస్కూల్ నుంచి సాహిత, జాడుపల్లి హైస్కూల్ నుంచి అనూష, చాపర హైస్కూల్ నుంచి ధరణి, భగవాన్‌పురం పాఠశాల నుంచి సీతాకుమారి, మదర్‌థెరిసా హైస్కూల్ నుంచి సంధ్య, అమ్మఒడి పాఠశాల నుంచి వి.శ్రావ్య, గణేష్ ఆదర్శ పాఠశాల నుంచి ఇద్దరు బాలురు ఎంపికయ్యారని లగోరీ జిల్లా కార్యదర్శి బి.నారాయణరావు తెలిపారు. వీరితో పాటు టీం మేనేజర్‌గా బూరగాం పాఠశాల పీఈటీ ఎస్.రమేష్ వెళ్లనున్నారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ రాజేశ్వరరావు ఆచారి, ఆర్గనైజేషన్ సెక్రటరీ కె.రఘునాథరావు, ఎం.అప్పారావు, సీహెచ్.పార్వతీశం, ఎస్.రాంబాబు, కేకే రామిరెడ్డి అభినందించారు

జాతీయ స్థాయి సపక్‌తక్రా పోటీలకు 'న్యూ సెంట్రల్' విద్యార్థి

శ్రీకాకుళం సిటీ, జనవరి 2 : శ్రీకాకుళం పీఎన్ కాలనీలోని న్యూసెంట్రల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బీఎస్‌డీఎస్ పట్నాయక్.. జాతీయ స్థాయి సపక్‌తక్రా సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించాడు. ఈ విద్యార్థి 3 నుంచి 14వరకు కర్నూలులో జరిగే శిక్షణ శిబిరం పాల్గొంటాడు. అక్కడి నుంచి జాతీయ స్థాయి పోటీలకు వెళ్తాడు. ఈ విద్యార్థిని మంగళవారం సాయంత్రం పాఠశాల ప్రాంగణంలో చీఫ్ ప్యాట్రన్ పి.జగన్మోహనరావు, ప్రిన్సిపాల్ బలివాడ మల్లేశ్వరరావు, మేనేజింగ్ డైరెక్టర్ కె.రమాకుమారి, డైరెక్టర్లు పి.శ్రీకాంత్, పి.శ్రీదేవి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్లు వైవీఎస్ఎన్ మూర్తి, డీవీఎన్ పట్నాయక్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.వెంకటరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న జగన్మోహనరావు తదితరులు

ఘనంగా శోభాయాత్ర


రాజాంలో నిర్వహిస్తున్న శోభా యాత్ర

రాజాంరూరల్, జనవరి 2: భగవత్ రామానుజుల వారి సహస్త్రాబ్ది జయంతి సందర్భంగా మంగళవారం రాజాంలో రామానుజ వైభవం తెలిసేలా శోభాయాత్ర వైష్ణవాచార్య పీఠం, పనసలవలస తిరుమల రంగనాథాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యాత్ర తెలగావీధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ప్రారంభమై రాజాం పురవీధుల గుండా వందలాది మంది విద్యార్థులు, మహిళా భక్తులతో సాగింది. ఈ యాత్రను రాణావీధిలో వేణు గోపాలస్వామి ఆలయం వద్ద ఆధ్యాత్మిక పఠనం గావించి ముగించారు. వివిధ కళాశాలల విద్యార్థులకు రామానుజు వైభవంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు వారాడ వంశీకృష్ణ, పొట్టా కృష్ణమూర్తి, చెలికాని సీతాదేవి, అబ్బులు, వికాస తరంగణి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవీ ఆశ్రమంలో ..

దోమాం(ఎచ్చెర్ల) : దోమాం పంచాయతీ కుంచాల కురమయ్యపేటలో శ్రీ చక్రమేరువుల దేవీ ఆశ్రమంలో మంగళవారం పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. సువాసినీలతో శ్రీ చక్రాలకు కుంకుమార్చన చేశారు. అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేశారు. ఒక వైపు ధనుర్మాసం, మరోవైపు కొత్త సంవత్సరం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. లలితా పారాయణం, గురుపాదస్తక పఠనం గావించారు. అనంతరం అన్నసమారాధన చేశారు.


శ్రీ చక్రమేరువుల వద్ద కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు


పాఠశాల తనిఖీలో డీఈవో

శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి

లింగాలవలస (జలుమూరు), జనవరి 2: పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని డీఈవో ఎం.సాయిరాం ఆదేశించారు. లింగాలవలస ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. పాఠశాలకు ప్రహరీలేక అవస్థలు పడుతున్నామని, మరుగుదొడ్లు లేవని ప్రధానోపాధ్యాయులు బి.గోవిందరావు డీఈవో దృష్టికి తీసుకెళ్లారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి




లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బగ్గు, సారవకోటలో మాట్లాడుతున్న డీపీవో కోటేశ్వరరావు, పోలాకిలో సంక్షేమ పథకాల చెక్కులు అందిస్తున్న నాయకులు

నరసన్నపేట, జనవరి 2: ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు టీడీపీ ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. జమ్ము, తామరాపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారు పింఛన్లు రాకుంటే తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ జన్మభూమి అధికారి సూర బాలకృష్ణ, ఎంపీపీ శిమ్మపార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల, మండల ప్రత్యేక ఆహ్వానితులు శిమ్మ పాపినాయుడు, తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, ఎంపీడీవో విద్యాసాగర్, సర్పంచ్ అన్ను అరుణ, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు వాన గోవిందరాజు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో మాకివలస, ఉర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. అలాగే బొరిగివలస, దేవాది గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమిని వినియోగించుకోండి

పేదల సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశీలకులు, ఏపీసీడ్స్ ఎండీ సూర బాలకృష్ణ అన్నారు. తామరాపల్లిలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహిళా సంఘాల మరింత బలోపేతం కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎంపీపీ శిమ్మ పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు చింతు శకుంతల, తహసీల్దార్ జె.రామారావు, ఎంపీడీవో విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సారవకోట, జనవరి 2: జన్మభూమి-మా ఊరు కార్యక్రమం వినియోగించుకోవాలని మండల ప్రత్యేకాధికారి బి.కోటేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. అంగూరు, వెంకటాపురం, బుడితి, చీడిపూడి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.జగదీశ్వరరావు, తహసీల్దారు జామి ఈశ్వరమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ, ఈవోపీఆర్డీ ఎం.ఈశ్వరరావు, ఎంఈవో మ డ్డ వెంకటరమణ, టీడీపీ మండల శాఖ అధ్యక్షులు వరుదు రాఘవేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదు చిన్నికృష్ణం నాయుడు, కార్యదర్శి మూకళ్ళ చిన్నయ్య, టీడీపీ నాయకులు ఎస్.తి రుపతి రావు, ఎంపీటీసీ సభ్యులు నిక్కు రామారావు, సర్పంచ్ ఎస్.రామారావు పాల్గొన్నారు. షెడ్యూల్ సమయం కంటే గంట ఆలస్యంగా కా ర్యక్రమాన్ని నిర్వహించారు. అంతంత మాత్రం గా ప్రజలు హాజరయ్యారు.

టీడీపీ హయాంలోనే గ్రామాభివృద్ధి

దండులక్ష్మీపురం(పోలాకి), జనవరి 2: టీడీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకుపోతోందని ఎంపీపీ ప్రతినిధి తమ్మినాన భూషణరావు అన్నారు. దండులక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో అతిథిగా పాల్గొని మాట్లాడారు. టీడీపీ హయాంలో అర్హులందరికీ పింఛన్లు, కాలనీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ డోల ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వంశధార ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు మిరియప్పల్లి వెంకటప్పలనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు కిల్లివేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి బాస్కరరావు, తహసీల్దార్ జెన్ని రామారావు, వెలుగు సంస్థ మేనేజర్ శ్రీనివాసబాబా, తదితరులు పాల్గొన్నారు. గుప్పెడుపేట వైద్యసిబ్బంది ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గుల్లవానిపేటలో సర్పంచ్ గుంటు మల్లేసు అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఈసభలో మత్స్యకారులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు.

చల్లవానిపేట (జలుమూరు), జనవరి 2: గ్రామాల్లోగల సమస్యల పరిష్కారానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు మండల ప్రత్యేక అధికారి ఎం.సాయిరాం తెలిపారు. లింగాలవలస, చల్లవానిపేట గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామసభలో ముఖ్యమంత్రి పంపించిన సందేశాన్ని ఐసీడీఎస్ సూపరువైజర్ సరిగ్గా చదవక పోవడంపట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో నేతృత్వంలో జోనంకి, చల్లవానిపేట గ్రామాల్లో, తహసీల్దార్ ఆధ్వర్యంలో లింగాలవలస, రాణ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.వాసుదేవరావు, ఈవోపీఆర్డీ కె.అప్పలనాయుడు, గృహనిర్మాణశాఖ ఏఈ గౌరీశంకర్, రెవెన్యూ పరిశీలకులు రావాడ త్యాగరాజు, విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు, సర్పంచ్ పంచిరెడ్డి లలితకుమారి, ఏఎంసీ అధ్యక్షులు వెలమల చంద్రభూషణరావు, జన్మభూమి కమిటీ మండల సభ్యుడు బగ్గు గోవిందరావు, రెండో బృందంలో తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ, ఎంఈవో బి.మాధవరావు, రెవెన్యూ పరిశీలకులు చిన్నారావు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి నిర్మిస్తేనే సంక్షేమ పథకాలు..

ప్రియాగ్రహారం (పోలాకి), జనవరి 2: ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మిస్తేనే ప్రభుత్వ పథకాల అమలుకు సిఫారసు చేస్తామని ప్రియాగ్రహారం సర్పంచ్ లావేటి కృష్ణారావు స్పష్టం చేశారు. ప్రియాగ్రహారంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేకాధికారి దామోదరరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరాలంటే ప్రభుత్వ విధి విధానాలు అనుసరించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గొండు రామన్న, ఎంపీడీవో అలివేలు మంగమ్మ, అటవీ శాఖ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ అధికారి రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. గుప్పెడుపేట వైద్యసిబ్బంది ఉచిత ఆరోగ్య తనిఖీ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం, బెలమర పాలవలస గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ చింతు సరోజిని, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నీలం పాల్గొన్నారు.

మరుగుదొడ్డి కట్టించండి


మరుగుదొడ్డి నిర్మించాలని అధికారులను వేడుకుంటున్న వృద్ధురాలు

జలుమూరు, జనవరి 2: 'నేను వృద్ధురాలిని, కళ్లు కనిపించడంలేదు, బయటకు వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నాను. మరుగుదొడ్డి నిర్మించుకొనే స్థోమత లేదు. అధికారులు దయతలచి మరుగుదొడ్డి నిర్మించి ఆదుకోవాలని' చల్లవానిపేట గ్రామానికి చెందిన ఈగల రామలక్ష్మి అధికారులను వేడుకుంది. దీనిపై స్పందించిన ఎంపీడీవో పి.వాసుదేవరావు రాములమ్మ ఇంటివెనుక మరుగుదొడ్డి నిర్మించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శి నాగరాజును ఆదేశించారు.

3,689 ఇళ్లు మంజూరు

పోలాకి, జనవరి 2: ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా నియోజకవర్గ పరిధిలో 3,689 కాలనీ ఇళ్లు మంజూరయ్యాయని గృహనిర్మాణ సంస్థ డీఈ కొప్పల అప్పారావు, హౌసింగ్ ఏఈ రమేష్ తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2016-17 సంవత్సరానికి 1,359 ఇళ్లు, 2017-18 సంవత్సరానికి 1,100కాలనీ ఇళ్లు, 2018-19 సంవత్సరానికి 1,100 ఇళ్లు, పీఎంఆర్‌వై పథకంలో 2016-17 సంవత్సరానికి 281 కాలనీ ఇళ్లు మంజూరయ్యాయని వారు వివరించారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మిస్తేనే కాలనీ పూర్తి బిల్లు చెల్లిస్తామని స్పష్టం చేశారు. 2014 సంవత్సరం జూన్ తర్వాత కాలనీ ఇళ్లు మంజూరై నిర్మాణదశలో ఉన్న వారి జాబితా సేకరించగా 1,400 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. జనవరి 5వతేదీ లోగా దరఖాస్తులు నింపి సంబంధిత సర్పంచ్, కార్యదర్శి ద్వారా కార్యాలయానికి అందజేస్తే వాటిని మూడు దశల్లో మూడు సార్లు మూడు స్థాయి అధికారులు పరిశీలిస్తారన్నారు. ఆ నివేదికలను బిల్లు చెల్లింపు నిమిత్తం ఉన్నతాధికారులకు పరిశీలనకు పంపిస్తామని చెప్పారు. వారి వెంట ఎంపీడీవో అలివేలు మంగమ్మ, తహసీల్దార్ జెన్ని రామారావు, హౌసింగ్ సిబ్బంది ఉన్నారు.

దళారులను ఆశ్రయించవద్దు

నరసన్నపేట, జనవరి 2: రుణాలు ఇప్పిస్తామని రైతులను మోసగించే దళారులను నమ్మవద్దని కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ బాడాన అనూష సూచించారు. మంగళవారం స్థానిక కెనరా బ్యాంకులో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. తమ బ్యాంకు పేరుచెప్పి కొందరు దళారులు రైతుకు రుణాలు ఇప్పిస్తామని మోసగించి డబ్బులను గుంజుతున్నారని, దీనిని ఎవ్వరు నమ్మవద్దని సూచించారు. గతంలో నకిలీ పాస్‌పుస్తకాలు పెట్టి రుణాలు తీసుకున్న వైనం బయటపడిందని, దీంతో తాము బ్యాంకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.


మాట్లాడుతున్న కెనరా బ్యాంకు మేనేజర్

బ్యాంకుకు ఉన్న మంచి అభిప్రాయాన్ని పోగొట్టేందుకు దళారులు చేస్తున్న ప్రకటనలకు రైతులు మోసపోవద్దని, నేరుగా రైతులు బ్యాంకుకు వస్తే రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు ప్రీతి, సుధ, బ్యాంకు సలహాదారులు నేతింటి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం


ప్రశంసాపత్రం అందుకుంటున్న దృశ్యం

పద్మావతి విద్యార్థులకు ఉత్తమ ఆవిష్కరణ అవార్డు

నరసన్నపేట, జనవరి2: స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలకు చెందిన బొంగు పద్మిని, రెడ్డి కవితలకు ఉత్తమ ఆవిష్కరణ అవార్డులు దక్కినట్టు కళాశాల డైరెక్టర్ సీహెచ్ దుర్గాప్రసాద్ చెప్పారు. ఇటీవల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయస్థాయి ఇన్నోవేషన్ ఫెస్ట్ విర్స్యూసా ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో వీరు రూపొందించిన గన్‌షాట్ వీడియోగేమ్ ఉత్తమ ఆవిష్కరణగా ఎంపికైందన్నారు. ఈమేరకు విద్యార్థులను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ సురేష్ ఖాన్నా ప్రశంసాపత్రంతోపాటు రూ.5వేలు నగదు బహుమతి అందజేశారని చెప్పారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.


చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే బగ్గు

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

నరసన్నపేట, జనవరి 2: పేదలకు ఆపద సమయంలో ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జలుమూరు మండలం బసివాడ గ్రామానికి చెందిన ముత్తాడ సోమేశ్వరరావు కుటుంబానికి రూ.50వేలు సీఎం సహాయ నిధినుంచి ఆర్థిక సహాయం అందించారు.

నేడు జాబ్ మేళా

నరసన్నపేట, జనవరి 2: ఎంఎల్ఆర్‌నాయుడు డిగ్రీ కళాశాలలో బుధవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ దాసునాయుడు చెప్పారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులకు గతనెల 31న, ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు గతనెల 30న బుక్ చేసినవారికి బుధవారం పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి ఏసీ/డీటీఎస్ - 10
రాజేశ్వరి ఏసీ/డీటీఎస్ - ఎంసీఏ
శ్రీవెంకటేశ్వర ఏసీ/డీటీఎస్ - ఒక్క క్షణం
శ్రీలక్ష్మి ఏసీ/డీటీఎస్ - హలో..

మకరతోరణం అందజేత

పాలకొండ రూరల్, జనవరి 2: స్థానిక నక్కలపేట షిర్డీసాయి ఆలయ ప్రాంగణంలో ఉన్న గణపతి ఆలయానికి పట్టణానికి చెందిన పల్లి శ్రీనివాసరావు, వసంతకుమారి మకర తోరణాన్ని ఆలయ ధర్మకర్త పల్లా కొండలరావుకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు పర్రి శరత్ తదితరులు పాల్గొన్నారు.



మకరతోరణంతో అలంకరించిన గణపతి

సంక్షిప్త సమాచారం

4న ఫార్మా ఉద్యోగ శిక్షణకు జాబ్‌మేళా

పాలకొండ రూరల్, జనవరి 2: ఫార్మా ఉద్యోగ శిక్షణకు ఎంపికలు ఈనెల 4న కృష్ణసాయి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ కె. రామినాయుడు తెలిపారు. విశాఖపట్నానికి చెందిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్, క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు 35 రోజుల పాటు ఫార్మారంగంలో శిక్షణ ఇచ్చి అనంతరం ఫార్మా కంపెనీలో కనీసం రూ.8,500 నుంచి రూ.12 వేల వరకు వేతనం కల్పిస్తారని చెప్పారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన, వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఇంటర్, డిగ్రీ, ఐటీఐ డిప్లమో అభ్యర్థులు అర్హులన్నారు.

నేటినుంచి ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

వీరఘట్టం, జనవరి 2: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎం.రాజపురంలో బుధవారం నుంచి ప్రత్యేక సేవా శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ పి.శంకరరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందన్నారు. 4న వైద్య శిబిరం, 5న వివిధ రకాల చట్టాలపై అవగాహన, నేటి విద్యావిధానంలో నైతిక విలువల పాత్ర, 6న బహిరంగ మలవిసర్జన, గ్రామీణాభివృద్ధిలో యువత పాత్ర, 7న వ్యక్తిత్వ వికాసం, 8న ఆర్టీఐ చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. 9న సేవా శిబిరం ముగుస్తుందన్నారు.

రేపు మెగా వైద్య శిబిరం

వీరఘట్టం, జనవరి 2: కత్తులకవిటి సత్యసాయి మందిర పదో వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 4న మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ రౌతు దామోదరరావు తెలిపారు. ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణుడు ద్వారపురెడ్డి రామ్మోహనరావు, గుండె వైద్య నిపుణుడు ద్వారపురెడ్డి కృష్ణారావు (అమెరికా)తో పాటు పలువురు వైద్యులు పాల్గొని రోగులను పరీక్షిస్తారన్నారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తిభావంతో మెలగండి

తుమరాడ (పాలకొండ రూరల్), జనవరి 2: ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని సత్యసాయి సేవా సమితి సభ్యుడు ఎన్వీ రమణ కోరారు. తుమరాడలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం దివ్య జీవన సత్సంగ సమావేశం నిర్వహించారు. ధర్మ ప్రచారకుడు శంభాన అప్పలనాయుడు పాల్గొన్నారు.

'జన్మభూమి'ని సద్వినియోగం చేసుకోండి

- ఆర్డీవో గున్నయ్య
- పింఛన్ల నిలిపివేతపై అధికారులనిలదీత

లుంబూరు (పాలకొండ టౌన్), జనవరి 2: గ్రామాల్లోని సమస్యలను తెలుసుకొని వాటిని తక్షణమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో ఆర్.గున్నయ్య కోరారు. 5వ విడత జన్మభూమి గ్రామసభ మంగళవారం లుంబూరులో నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి సంక్షేమ పథకాలను అందజేశారు. అలాగే ఓని, సింగన్నవలస, వెలగవాడ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.

పింఛన్లు నిలిపివేశారని...

పింఛన్లు రద్దు చేశారని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఆర్డీవో ఎదుట అధికారులను నిలదీశారు.లుంబూరులో జరిగిన కార్యక్రమంలో బాధితులు మాట్లాడుతూ.. తమకు అన్ని అర్హతలున్నా ఎందుకు రద్దు చేశారని ప్రశ్నిస్తూ సుమారు గంట కాలం పాటు సభను అడ్డుకున్నారు. ఎస్ఐ కె.వాసు నారాయణ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. జడ్పీటీసీ సభ్యుడు సామంతుల దామోదరరావు, ఆర్డీవో గున్నయ్య చొరవ తీసుకొని అర్హులైన వారందకీ పార్టీలకు అతీతంగా పథకాలను అందించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపుతోందని, దీనిపై అపోహలు వద్దన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే అందరికీ న్యాయం చేస్తామన్నారు. వెలగవాడలో ఎంపీడీవో తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో తమ కాలనీలో మౌలిక వసతుల కల్పనలో ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని డి.రాము ఆరోపించారు. ఎంపీటీసీ సభ్యులు పుష్ప స్పందిస్తూ ఎస్సీ కాలనీలో అభివృద్ధి నావమాత్రంగా ఉందని కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎంపీడీవో మాట్లాడుతూ.. కాలనీలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. లుంబూరులో మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేశారు. సింగన్నవలసలో గర్భిణుల కు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ వారాడ లక్ష్మీసుమంత్ నాయుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింత సంగం నాయుడు, తహసీల్దార్ వరప్రసాద్, సర్పంచ్‌లు అప్పారావు, శీమల నిర్మల, సరస్వతి, మత్స లక్ష్మి పాల్గొన్నారు.







పాలకొండ టౌన్: లుంబూరులో అధికారుల నిలదీత, వినతిపత్రం అందజేస్తున్న రైతులు, భామిని:జాబ్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ పల్లా విజయ నిర్మల అన్నారు. పట్టణంలోని 1, 2, 3, 5 వార్డుల్లో మంగళవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులం దరికీ పింఛన్లు, రేషన్ కార్డులు, దీపం కనెక్షన్లు అందజేస్తున్నామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాల న్నారు. అనంతరం మత్స్య సహకార సంఘ సభ్యులకు చేపపిల్లలను పంపిణీ చేశారు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. తోటపల్లి కాలువలు ఆధుని కీకరణ చేపట్టాలని రైతు సంఘ నాయకులు బడితి అప్పలనాయుడు ఆధ్వర్యంలో రైతులు వినతి పత్రం అందజేశారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పప్పల కృష్ణారావు ఆధ్వర్యంలో విద్యార్థులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కమిషనర్ బాలాజీప్రసాద్, నగర పంచాయతీ అభివృద్ధి కమిటీ సమన్వయకర్త పల్లా కొండల రావు, వైస్ ఛైర్‌పర్సన్ ఎస్. చూడామణి, మత్స్య శాఖ అధికారి కె.గంగాధరరావు, కె.వెంకటరమణ, కౌన్సిలర్లు కోల లక్ష్మి, నమ్మి గున్నమ్మ, నీలాపు శారద, వెన్నపు శ్రీనివాసరావు, కోలామూర్తి, నమ్మి కృష్ణ పాల్గొన్నా రు.

చిన్నదిమిలి (భామిని): ప్రజలు ఐక్యతగా ఉండి గ్రామా లను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడీవో సీ హెచ్ మల్లేశ్వరరావు కోరారు. మంగళవారం చిన్నదిమిలి, పెద్దదిమిలి, మనుమకొండ, బత్తిలి పంచాయతీల్లో 'జన్మభూమి-మన ఊరు' గ్రామసభలు నిర్వహించారు. ఉపాధి హామీ బిల్లులు, మరుగుదొడ్ల బిల్లులు అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ప్రత్యేకాధికారి గార రమణమ్మ మాట్లాడుతూ.. స్త్రీనిధి ద్వారా మంజూరైన నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. త్వరలో ఉపాధి హామీ బిల్లులు లబ్ధి దారుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. కొత్తగా మంజూరైన జాబ్‌కార్డులను అంద జేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.సత్యం, సర్పంచ్‌లు పి.నాగేశ్వరరావు, నిమ్మల కోర, టింగ అన్నాజీరావు, అలజంగి రామినాయుడు, మండల ఉపాధ్యక్షుడు జామాన రామకృష్ణ, రవి సాహులతో పాటు ఏఈ రవికు మార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎస్.భాస్కరరావు, ఏపీఎం వై.రమణ, ఏపీవో ఆర్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి

పెద్దపొల్ల (సీతంపేట రూరల్), జనవరి 2: గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో ఎల్. శివశంకర్ కోరారు. మర్రిపాడు, పెద్దపొల్ల గ్రామాల్లో మంగళవారం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కొండపోడు పట్టాలు, రేషన్ కార్డులు, ఉపాధి జాబ్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేసిందన్నారు. అర్హులైన లబ్ధిదారులు జన్మభూమిలో వినతులు అందజేస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. మర్రిపాడులో 62, పెద్దపొల్లలో 52 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణన్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏపీడీ డోల లక్ష్మి, సీడీపీవో నాగమణి, జడ్పీటీసీ సభ్యుడు రాజబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మూర్తి, ఎంపీటీసీ సభ్యులు బిడ్డిక దమయంతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరిగుంట (వీరఘట్టం): ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిం చేందుకు ప్రభుత్వం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహిస్తోందని టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ అన్నారు. కుమ్మరిగుంటలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తోటపల్లి ప్రాజెక్టు ఛైర్మన్ నిమ్మక పాండురంగ, మండల ప్రత్యేకాధికారి వెవీశ్యామ్‌కుమార్, ఎంపీడీవో ఎం.చంటిబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు దామోదరరావు, ఎంపీటీసీ సభ్యుడు గుడివాడ రామయ్య తదితరులు పాల్గొన్నారు. పనసనందివాడ, తలవరం గ్రామాల్లో తహ సీల్దార్ ఎంవీరమణ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించగా ఎంఈవో జి.సుబ్రహ్మణ్యం, ఏవో పీవీరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వీరఘట్టం: మాట్లాడుతున్న నిమ్మక జయకృష్ణ



సీతంపేట రూరల్: మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు

భామిని, జనవరి 2: ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాలల్లో బత్తిలి ఏఎస్ఐ నిమ్మల బాలుడు ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేశారు. మంగళవారం విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థినులకు ర్యాగింగ్ నిరోధంపై అవ గాహన కలిగించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినా, ఫోన్‌ల ద్వారా అసభ్యకరంగా ప్రవ ర్తించినా, తల్లిదండ్రులతో పాటు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం ప్రిన్సిపాళ్లు వై.సుందరరావు, మంజుబహదూర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులతో యాంటీ ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేశారు.



యాంటీ ర్యాగింగ్ కమిటీపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ

సినిమాలు

పాలకొండ

శ్రీరామ కళామందిర్ - హలో

శ్రీవెంకటగౌరి- ఎంసీఏ

వీరఘట్టం

బీఎంఆర్- ఒక్కక్షణం

శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి

లింగాలవలస (జలుమూరు), జనవరి 2: పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని డీఈవో ఎం.సాయిరాం ఆదేశించారు. లింగాలవలస ఉన్నత పాఠశాలనుమంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు.ప్రహరీలేక అవస్థలు పడుతున్నామని, మరుగుదొడ్లు లేవని హెచ్‌ం బి.గోవిందరావు డీఈవో దృష్టికి తీసుకెళ్లారు.



తనిఖీ చేస్తున్న డీఈవో సాయిరాం





రంగు వెలిసి రూపుకోల్పోయిన ఆకుపసర చిత్రాలు

చరిత్రకు.. నిర్లక్ష్య చెదలు..!

- కళావిహీనంగా ఆకుపసర చిత్రాలు
- పర్యవేక్షణ లేకపోవడంతోనే...




(గార)

శ్రీకూర్మనాథ క్షేత్రంలో ప్రదక్షణ మండపం దక్షిణ వైపు గోడలపై చిత్రీకరించిన ఆకుపసర చిత్రాలు రంగు వెలిసిపోయి కళావిహీనంగా తయారయ్యాయి. చారిత్రక నేపథ్యం కలిగిన ఆలయ గోడలపై సుమారు 500 ఏళ్లనాడు అప్పటి చిత్రకారులచే చిత్రీకరించిన అపూరమైన ఆకుపసర చిత్రాలను భక్తులు చూసి మురిసిపోయేవారు. గోడలపైన విద్యుత్ వైరింగ్ కోసం ఎక్కడ బడితే అక్కడ రంధ్రాలు చేయడంతో తెల్లని సున్నం ఈ చిత్రాలపై పడింది. దీంతో అవి దెబ్బతిని అందాన్ని కోల్పోయాయి. ఒడిస్సా సాంప్రదాయ పద్ధతిలో శ్రీమహావిష్ణువు, రాధాకృష్ణులు, గోపికల చిత్రాలు, భారత, భాగవత కథలను తెలిపే ఎన్నెన్నో చిత్రాలు నేడు రూపుకోల్పోయాయి. ఆలయ అధికారులు కానీ...పర్యాటక శాఖ అధికారులు కానీ పట్టకుండా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో చెన్నైకి చెందిన బృందం ఒకటి ఈ ఆకుపసర చిత్రాలను పరిశీలించి వాటి పరిరక్షణకు అవసరమైన సలహాలను, సూచనలను అందించారు. అయినా అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్న పురావాస్తు శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఆకుపసర చిత్రాలు వేసే చిత్రకారులు లేరు. ఈ నేపథ్యంలో ఇటువంటి అరుదైన చిత్రాలను భావితరాలకు అందించే బాధ్యత అందరిపై ఉంది. శ్రీకూర్మనాథ ఆలయం విషయంలో ప్రభుత్వం సరిగ్గా స్పందించడం లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సుదీర్ఘ చరిత్ర కలగిన ఆలయాన్ని పరిరక్షించే చర్యలు చేపట్టాలని...ఆలయంలో వసతులు మెరుగుపరచడంతో పాటు భక్తులను ఆకిర్షంచేలా ఆధునిక పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వృక్ష విలాపం..!

(గార)

మేమేనండీ.... ఇన్నేళ్లు... ఇన్నాళ్లు.... మీ అందరికి... కాకపోయినా.. మీలో కొందరికైనా... ఇంతకాలం నీడనిచ్చే మీ నేస్తాలం.... ఏళ్లకిందట మొక్కలుగా ఉన్న మమ్మల్ని అప్పటితరం వారు నాటించి నీరుపోసి... పశువులు బారి నుంచి మమ్మల్ని సంరక్షించి పెంచి పెద్దచేశారు. మేముకూడా అదేవిశ్వాసంతో నీడనిస్తూ సేద తీర్చుకోవడానికి వీలుకల్పించాం...ఇంతకాలం మమ్మల్ని సంరక్షిస్తూ మాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కాపాడిన మీ అందరికి రుణపడి ఉంటాం... ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి మేము అడ్డంకిగా ఉన్నామనే ఉద్దేశంతో మమ్మల్ని గత రెండురోజులుగా రంపాలతో, గొడ్డళ్లతో కాలి నుంచి తల వరకూ నరుకుతుంటే మా బాధలు ఎవరితో చెప్పుకోవాలి.. ఒక వైపు అభివృద్ధికి , ప్రజా అవసరాలకు అధికారులు ఇక్కడ భవనాలు నిర్మిస్తున్నారన్న సమాచారంతో మేము ఎంతో సంతోషపడ్డాం... ఎందుకంటే స్థానికంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకుని ప్రజల అవసరాలకు ఇబ్బందిగా ఉంటున్న విషయం మేం నిత్యం చూస్తూనే ఉన్నాం... ప్రభుత్వం ఎట్టకేలకు రూ. 2కోట్లతో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తుండడంతో మాకెంతో గర్వంగా ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం జరిగిన తరువాత కార్యాలయాలు చుట్టూ, ఖాళీస్థలంలో మొక్కలను నాటించి వాటిని సంరక్షించి పెంచి పెద్దచేస్తే మాలాగే నీడ నివ్వడంతో పాటు కార్యాలయాలకు అందాన్ని ,శోభను కలిగిస్తాయి. ఈ మా విన్నపాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు గుర్తించి వమ్ము చేయరన్న ఆశతో మేం ఇలా నేలకొరుగుతున్నాం....



ఇట్లు..
గార సంత మైదానంలో నేలవారిన వృక్షాలు

'బీజేపీని బలోపేతం చేద్దాం'

పాతపట్నం, జనవరి 2: గ్రామా ల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంతా కలిసికట్టుగా పాటుపడాలని బీజేపీ జిల్లా శాఖ అధ్యక్షుడు కో టగిరి నారాయణరావు అన్నారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బూత్‌స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఆయన సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో బూల్ లెవెల్ కమిటీల జిల్లా పర్యవేక్షకుడు నీలకంఠం, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పురోతు వెంకటరావు, జిల్లా యువమోర్చా ఉపా ధ్యక్షుడు పిల్లా తారకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

'నిందితులను అరెస్టు చేయాలి'

టెక్కలి, జనవరి 2: కర్నూలు జిల్లా రుద్రవరం మండలం నక్కలదిన్నెలో వెట్టి పనులు చేయలేదని ఎస్సీలను గ్రామం నుచి బహిష్కరించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళిత హక్కుల పోరాటసమితి రాష్ట్ర సభ్యుడు ఇల్లా కృష్ణంరాజు, జిల్లా సహాయ కార్యదర్శి సామ కృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీలకు నీరు, నిత్యావసర సరుకులు, విద్యుత్ సరఫరా పునరుదరించాలని కోరారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట మండలం అవిడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్య లు తీసుకోవాలన్నారు. పాలకొండలో రెల్లి యువకులపై దాడిచేసి గాయపరిచిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

గార, జనవరి 2: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్టు చెప్పారు. మండలంలో మంగళవారం తొలిరోజు నాలుగు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. కె.సైరిగాం గ్రామసభలో ఎమ్మెల్యే లక్ష్మీదేవి మాట్లాడుతూ సిమ్మెంట్ రహదారులు, డ్రైనేజీలు ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నట్టు చెప్పారు. పంచాయతీ కార్యాలయాలు, పాఠశాల అదనపు భవనాలు, అంగన్‌వాడీ భవనాలు నిర్మిస్తున్నట్టు చెప్పారు. మండలంలో ప్రధాన సాగునీటి కాలువలైన బైరి లింకు చానల్, వంశధార కుడికాలువల ద్వారా అన్నిప్రాంతాలకు సాగునీరు అందిస్తున్నట్టు తెలిపారు.అనంతరం నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పీస వెంకటరమణమూర్తి, ఎంపీపీ ప్రతినిధి గుండ భాస్కరరావు, జెడ్పీటీసీ ప్రతినిధి జీవీ రమణమూర్తి, తహసీల్దార్ ఎ.సింహాచలం, ఎంపీడీవో పి.కాంతారావు, పాల్గొన్నారు.



కళింగపట్నం గ్రామసభలో మాట్లాడుతున్న పీస వెంకటరమణమూర్తి

రాష్ట్రంలో జనరంజక పాలన

సీఎం చంద్రబాబు జనరంజక పాలనతో రాష్ట్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని శ్రీకాకుళం ఏఎంసీ చైర్మన్ పీస వెంకటరమణమూర్తి అన్నారు. మంగళవారం కళింగపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఇతర ప్రజాప్రతినిధులు కృషిమేరకు నీరు - చెట్టు ద్వారా సాగునీటి చెరువులు, కాలువలు అభివృద్ధిపరచినట్టు చెప్పారు. సర్పంచ్ పొట్నూరు కృష్ణమూర్తి మాట్లాడుతూ పంచాయతీ అర్హులైనవారందరికీ పథకాలు అందిస్తున్నట్టు చెప్పారు. బందురువానిపేట, కె.సైరిగాం, నిజామాబాద్ గ్రామాల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు జరిగాయి.

● గార, కళింగపట్నం, శ్రీకూర్మం పీహెచ్‌సీ వైద్యాధికారులు యుగంధర్, జి.వెంకటరావు, ప్రియరంజితా పట్నాయక్, కొమరవానిపేట ఆయుష్ వైద్యులు డా. పి.జగదీష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు మందులను అందజేశారు.

4న ఫార్మా ఉద్యోగ శిక్షణకు జాబ్‌మేళా

పాలకొండ రూరల్, జనవరి 2: ఫార్మా ఉద్యోగ శిక్షణకు ఎంపికలు ఈనెల 4న కృష్ణసాయి డిగ్రీ కళాశాల లో నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ కె. రామినాయుడు తెలిపారు. విశాఖ పట్నానికి చెందిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్, క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీ సెస్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు 35 రోజుల పాటు ఫార్మారంగంలో శిక్షణ ఇచ్చి అనంతరం ఫార్మా కంపెనీలో కనీసం రూ.8,500 నుంచి రూ.12 వేల వరకు వేతనం కల్పిస్తారని చెప్పారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన, వస తి సౌకర్యం కల్పించడం జరుగు తుందన్నారు. ఇంటర్, డిగ్రీ, ఐటీఐ డిప్లమో అభ్యర్థులు అర్హులన్నారు.

ఎలుగుబంట్ల సంచారంతో భయం

అక్కుపల్లి(వజ్రపుకొత్తూరు),జనవరి2: అక్కుపల్లి పరిసరాల్లో ఎలుగుబంట్లు సంచరిస్తుండడంతో గ్రామస్థులు భయాందో ళన చెందుతున్నారు.రెండురోజుల కిందట గ్రామానికి మధ్యలో ఉన్న హోటల్‌లో ప్రవేశించి ఎలుగు హల్‌చల్ చేసింది. సోమవారం రాత్రి అంబటి జయమ్మకు చెందిన కిరాణా దుకాణంలో వస్తువులను చిందరవందర చేసింది. దీంతో ఉదయం, సాయంత్రం గ్రామపరిసరాలు దాటి బయటకు వెళ్లేందుకు భయాందోళనచెందుతున్నామని శ్రీరామసేవాసంఘం అధ్యక్షుడు బర్రిపురుషోత్తం తెలిపారు. .

సంక్షిప్తం



కానుకలు అందజేస్తున్న దృశ్యం

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గార:బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని...చంద్రన్న కానుకలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నేతలు సూచించారు. మంగళవారం శ్రీకూర్మం పంచాయతీ నీలాపుపేటలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న పెద్దలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడంతో పాటు అర్హులైన కుటుంబాలవారికి ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా ఇళ్లు మంజూరుచేయడం, రైతు రుణమాఫీ, మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు అందిస్తూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి సహకారంతో పంచాయతీలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు. వీఎస్ గిరి, శ్రీకూర్మం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మైగాపు ప్రభాకరరావు, జిల్లా టీడీపీ ఎస్సీ విభాగం ప్రధానకార్యదర్శి గోర సురేష్, ఎంపీటీసీ సభ్యులు కోరాడ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస

కిటకిటలాడిన సంత

బూర్జ, జనవరి 2: కొల్లివలసలో మంగళవారం నిర్వహించిన వారపు సంత కిటకిటలాడింది. సంక్రాంతి పండగకు పది రోజులు గడువు ఉండటంతో పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి గొర్రెలు, కోళ్లతోపాటు ఇతర వస్తుసామగ్రిని కొనుగోలు చేసుకున్నారు. గొర్రెలు రూ.20వేలు నుంచి 30వేలు వరకు ధరలు పలికాయి. నాటు కోళ్లు కూడా రూ.500 నుంచి 1000 వరకు అమ్మకాలు జరిగినట్టు ప్రజలు పేర్కొంటున్నారు.



సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి







పొందూరులో మాట్లాడుతున్న విప్ రవికుమార్, ఆమదాలవలస తిమ్మాపురం గ్రామ సభలో ప్రసంగిస్తున్న చైర్‌పర్సన్ గీత, బూర్జ... మాట్లాడుతున్న ఎంపీపీ సూర్యారావు

పొందూరు, జనవరి 2: రాష్ట్రంలో అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పష్టంచేశారు. లైదాంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మలకాం, తండ్యాం, లైదాం గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గంలో రూర్బన్ పథకంలో వెయ్యిమంది లబ్ధిదారులకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని తెలిపారు. నూతనంగా మంజూరైన పింఛన్లు, చంద్రన్న కానుకలను అందించారు. గర్భిణులకు సీమంతాలను నిరహించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యుడు ఎల్ శ్రీరాములనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు కూన సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ అన్నెపు రాము, జన్మభూమి కమిటీ మండల సభ్యుడు వండాన సత్యం, సర్పంచ్‌లు అనంతరామకృష్ణ పాల్గొన్నారు

ఒకటో వార్డు తాగునీటి పరిష్కారానికి రూ.2.60కోట్లు

ఆమదాలవలస, జనవరి 2: సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే జన్మభూమి- మా ఊరి ధ్యేయమని మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఒకటో వార్డు తిమ్మాపురం, 12వ వార్డు లక్ష్మీనగర్ వీధిలో మంగళవారం నిర్వహించిన ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఒకటో వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.2.60కోట్లు వెచ్చించామని చెప్పారు. మరికొన్ని రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. గ్రామానికి చెందిన శిమ్మ ఝూన్సీ.. తనకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని వినతులు అందించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడున్నరేళ్లుగా గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక కౌన్సిలర్ సంపతిరావు మురళీరావు వివరించారు. గతంలో వారానికోసారి ట్యాంకర్లతో నీటి సరఫరా ఉండేదని, నేడు పూర్తి స్థాయిలో నీటి సరఫరా జరుగుతోందన్నారు. పసుపు-కుంకుమ మొత్తాలు అందలేదని పలువురు ప్రశ్నించారు. 12వ వార్డు లక్ష్మీనగర్‌లో విద్యుత్ స్తంభాలు అమర్చాలని పలుమార్లు కోరినా ఫలితంలేదని వార్డు కౌన్సిలర్ దుంపల శ్యామలరావు ఆరోపించారు. లక్ష్మీనగర్ వీధికి, ఈశ్వరనగర్‌కు రహదారులు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ బొడ్డేపల్లి రాము, జన్మభూమి కమిటీ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్, బోరగోవిందరావు, బీవీ రమణమూర్తి పాల్గొన్నారు. అనంతరం చంద్రన్న సరుకులు, రేషన్ కార్డులు అందజేశారు.

సరుబుజ్జిలి, జనవరి 2: గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మండల ప్రత్యేకాధికారి బి.శ్రీహరి తెలిపారు. మండలంలోని గోనెపాడు, బప్పడాం, ఇసకలపాలేం, మూలసవళాపురం గ్రామాల్లో సర్పంచ్‌లు పి.రమణమ్మ, వి.విజయలక్ష్మి, బి.కోదండరాంల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. గోనెపాడులో అర్హులైన వితంతువులకు పింఛన్లు అందడంలేదని సనపల పెంటమ్మ, ఈశ్వరమ్మ లతోపాటు మరికొంతమంది అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా బప్పడాం గ్రామంలో మంచినీటి బోర్లుకు నీరు రాకపోవడంతో తాగునీటికి గ్రామస్థులు పలు ఇబ్బందులు పడుతున్నారని పి.మణిమ్మ, బి.గోవిందరావులు అధికారులను, నాయకులును నిలదీశారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి ఏళ్లు గడుస్తున్న బిల్లులు అందలేదని ఇసకల పాలేంలో పలువురు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.పావని, తహసీల్దార్ జెమ్స్ ప్రభాకర్, పంచాయతీ అధికారి ఎం.విజయభాస్కర్, డిటి ఎం.ఎన్. ప్రసాద్ జన్మభూమి-మావూరు మండల కమిటీ మెంబర్ ఎస్.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వినియోగించుకోండి

బూర్జ, జనవరి 2: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బొడ్డేపల్లి సూర్యారావు, జడ్పీటీసీ సభ్యుడు ఆన్నెపు రామకృష్ణ అన్నారు. కొరగాం, వైకుంఠపురం, కాళపర్తి, గుత్తావిల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి - మాఊరు గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను, కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. కొరగాం జన్మభూమి కార్యక్రమంలో రైతులు తమకు మూడో విడత రుణమాఫీకి సంబంధించి నగదు ఇంతవరకు జమకాలేదని అధికారులను నిలదీశారు. అర్హులైన వ్యక్తులకు పింఛన్లు మంజూరు చేయాలని వృద్ధులు, వికలాంగులు కోరారు. వీటిపై స్పందించిన ఎంపీడీవో రవీంద్రబాబు అర్హులైన వారందరికి పింఛన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, ప్రత్యేకాదికారి వెంకటరత్నం, ఏపీఎం శివున్నాయుడు, ఏవో లతశ్రీ, ఎంఈవో ఐ.వెంకటరావు, ఏపీవో సాయిరాం, జేఈ దుర్గాప్రసాద్,సర్పంచ్‌లు బగాది పద్మావతి, నానుపాత్రుని సత్యం, కె.రామనాయుడు, ఎం.అప్పలనాయుడు, బి.శ్రీరామ్మూర్తి, వి.గౌరీశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే



చంద్రన్న సరుకులు పంపిణీ ఎంపీపీ తమ్మినేని భారతమ్మ

ఆమదాలవలస రూరల్, జనవరి 2: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ తమ్మినేని భారతమ్మ అన్నారు. తొగరాం, చీమలవలస గ్రామాల్లో తహసీల్దార్ ఎస్.బాబ్జీరావు ఆధ్వర్యంలో మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను గుర్తించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో చీమలవలస సర్పంచ్ గురుగుబెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు నిజమైన పండగ



చంద్రన్న సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆమదాలవలస రూరల్, జనవరి 2: చంద్రన్న సంక్రాంతి కానుకలతో నిరుపేదలకు నిజమైన పండగ వచ్చిందని నీటి సంఘ అధ్యక్షులు సనపల డిల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం డిపో-1లో చంద్రన్న సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు పేడాడ వైకుంఠరావు, అన్నెపు ప్రసాదరావు, సనపల అన్నాజీరావు, సనపల రాజులు తదితరులు పాల్గొన్నారు.

చదువు సంస్కారాన్ని నేర్పాలి

ఆమదాలవలస, జనవరి 2: ప్రతి ఒక్క విద్యార్థికి చదువు అనేది సంస్కారాన్ని అందించాలని విద్యావేత్త డాక్టర్ బగాది సత్యానందరావు అన్నారు. మంగళవారం టీఎస్‌ఆర్ డైట్ కళాశాల విద్యార్థుల ఫేర్‌వెల్ ఫంక్షన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ శిక్షణ పొందిన విద్యార్థులు భవిష్యత్‌లో మంచి ఉపాధ్యాయులుగా స్థిరపడాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.సూర్యారావు మాట్లాడుతూ శిక్షణ సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తమ్మినేని చిరంజీవినాగ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మెట్ట చక్రధరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పూజారి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సత్యానందరావు

మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన

పొందూరు, జనవరి 2: మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామస్థులకు అవగాహన కల్పించడం కోసం మంగళవారం లోలుగు గ్రామంలోని కేజీబీవీ విద్యార్థినులు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. లోలుగు ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లి మరుగుదొడ్ల ఆవశ్యకతను వివరించారు. కాలనీలో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణం జరిగేలా చూడడమే తమ లక్ష్యమని పాఠశాల ప్రత్యేకాధికారిణి సుధ తెలిపారు. స్వచ్ఛందంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమం నిర్వహించడంపై గ్రామస్థులు, అధికారులు అభినందించారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంక్షిప్తం



బీమా చెక్కు అందిస్తున్న దృశ్యం

పాడి రైతు కుటుంబానికి బీమా అందజేత

బూర్జ, జనవరి 2: డొంకలపర్త గ్రామానికి చెందిన పాడి రైతు కుటుంబానికి హెరిటేజ్ పాల ఉత్పత్తి సంస్థ మంగళవారం రూ.2 లక్షల నగదును అంజేసింది. గ్రామానికి చెందిన పాడి రైతు మజ్జి రామస్వామి గత ఏడాది పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఆయన గతంలో హెరటేజ్ సంస్థకు బీమా చెల్లించారు. ఈమేరకు ఆయన భార్య మజ్జి పార్వతికి రూ.2 లక్షలు బీమా చెక్కును రీజనల్ మేనేజర్ పిట్టా నాగ అప్పారావు అందజేశారు. ఆయనతోపాటు జిల్లా మేనేజర్ నరేష్ బాబు, పి.సంతోష్, శ్రీనివాసరావు, సోమినాయుడు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



ఉపకరణాలు అందిస్తున్న దృశ్యం

చేనేత కార్మికుల పిల్లలకు విద్యా ఉపకరణాలు

పొందూరు: తోలాపి గ్రామంలో చేనేత కార్మికుల పిల్లలకు చేనేత కాలనీకి చెందిన యూత్ అసోసియేషన్ సభ్యులు విద్యా ఉపకరణాలు, స్టడీ మెటీరియల్స్‌ను అందించారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని వీవర్స్ సొసైటీ అధ్యక్షుడు గుత్తి అప్పారావు ఆధ్వర్యంలో ఈ పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.



రహదారిపై వేసిన క్వారీ రాళ్లు

రహదారిపై క్వారీ రాళ్లు

▶▶ పొంచి ఉన్న ప్రమాదం

పొందూరు, జనవరి 2: రహదారిపైనే క్వారీ రాళ్లను పోగేస్తున్నారు. ఇల్లయ్యగారిపేట, కోటిపల్లి గ్రామాల మధ్య రహదారిపై ఒక క్రషర్‌కు చెందిన వారు రాళ్లను నిల్వ చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రమాదకరమైన మలుపు ఉండడంతో ప్రయాణికులు దగ్గరకు వచ్చేంత వరకు రాళ్లు కనిపించడం లేదు. ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకుని రాళ్లను తొలగించకపోతే ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది.

ఎచ్చెర్ల

ఎచ్చెర్ల - రణస్థలం
- లావేరు - జి.సిగడాం

నియోజకవర్గం

చంద్రన్న సరుకుల పంపిణీ

సంతవురిటి(జి.సిగడాం), జనవరి2: సంతవురిటిలో కార్డుదారులకు మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం పనిచేస్తున్నారని వైస్ ఎంపీపీ బాలబొమ్మ మహాలక్ష్మి అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బి.సన్యాసిరావు, బాలబొమ్మ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు టంకాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


సరుకులు అందజేస్తున్న దృశ్యం

సంక్షిప్తం

పరిశుభ్రతతోనే ఆరోగ్యం


రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి

జి.సిగడాం, జనవరి 2: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని బాతువ పీహెచ్‌సీ వైద్యాధికారి పైడి అమరనాథ్ అన్నారు. మంగళవారం వాండ్రంగిలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనం ముందు తర్వాత, కాళ్లు, చేతులు శుభ్రపరుచుకోవాలన్నారు. ఆసుపత్రిలో ప్రసవాలు తల్లీ బిడ్డలకు శ్రేయస్కరమన్నారు. రోగులను పరిశీలించి మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి ఎల్.లక్ష్మణరావు, ఏఎన్ఎం అన్నపూర్ణమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

6న 'వెంకటేశ్వర'లో ప్రాంగణ ఎంపికలు

ఎచ్చెర్ల, జనవరి 2: వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల(ఎచ్చెర్ల)లో ఈ నెల 6న థింక్ సైన్, బీపీవో, చెన్నై వారి ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.గోవిందరాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 2014, 15, 16, 17 సంవత్సరాల్లో ఏదైనా డిగ్రీ (ఇంజినీరింగ్, ఫార్మసీ, బీఎస్సీ, బీకాం, బీఏ) చదివిన అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఎంపికైన వారు ఈ నెలాఖరులోగా విధుల్లో జాయిన్ కావల్సి ఉందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఉదయం 9.30 గంటలకు బయో డేటాతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 7901467802కు సంప్రదించాల న్నారు.

5న సాయి డిగ్రీ కళాశాలలో..

రణస్థలం, జనవరి2 : స్థానిక సాయి డిగ్రీ కళాశాలలో ఈనెల 5న ఉద్యోగుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖకు చెందిన స్కిల్ డెవలప్‌మెంట్, క్రిస్టల్ ఆధ్యరంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి 18 నుంచి 26 ఏళ్ల లోపు వారు రావాలన్నారు. ఎంపికైన వారికి 35 రోజుల పాటు ఫార్మారంగంలో శిక్షణ ఇచ్చి, ఉద్యోగం ఇస్తారని చెప్పారు. ఇంటర్‌మీడియట్, డిగ్రీ, ఐటీఐ, డిప్లమో చేసిన పురుష అభ్యర్థులు అర్హులని ఆయన తెలిపారు.

సుబ్బారావు కుటుంబ సభ్యులకు వైసీపీ పరామర్శ

వల్లభరావుపేట, (రణస్థలం) జనవరి2 : సుబ్బారావు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల నియోజకవర్గం వైసీపీ కన్వీనర్ గొర్లె కిరణ్‌కుమార్ మంగళవారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చేతికి అందొచ్చిన కొడుకును కోల్పోయామని బోరున రోదించిన తల్లిదండ్రులను చూసి స్థానికులు కంటితడి పెట్టుకున్నారు. ఆయన వెంట సత్యం, పలువురు వైసీపీ కార్యకర్తలు ఉన్నారు.

నారాయణపురం కాలువను ఆధునీకరిస్తాం

మంత్రి కళా వెంకటరావు

జరజాం(ఎచ్చెర్ల), జనవరి 2: నారాయణపురం కాలువను ఆధునీకరించి రైతులను ఆదుకుంటామని మంత్రి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి కళావెంకటరావు హామీ ఇచ్చారు. జరజాం, సంతశీతారాంపురం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాలువను వెడల్పు చేసి దిగువనున్న పంటపొలాలకు సాగునీరు అందజేస్తామన్నారు. తోటపల్లి ప్రాజెక్ట్ పనులను పూర్తిచేశామని, జిల్లాలో నాగావళి, వంశధార నదుల అనుసంధానానికి కృషి చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో కొత్తగా 2 వేల మందికి పింఛన్లను మంజూరుచేస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేకాధికారి వద్ద అదనంగా మరో 150 పింఛన్లను మంజూరు కోసం ఉంచినట్టు చెప్పారు. జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి మాట్లాడుతూ రేషన్‌కార్డులు, పింఛన్లు తదితర పథకాలను అర్హులకు అందజేస్తున్న ట్టు తెలిపారు. చంద్రన్న బీమా వల్ల ఎన్నో కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతున్నట్టు చెప్పారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరుపుకోవాలని సూచించారు. టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మంత్రి తనయుడు కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, ఎంపీపీ బీవీ రమణారెడ్డి, ప్రత్యేకాధికారి జమదగ్ని, ఎంపీడీవో మోహన్‌కుమార్, తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావు, టీడీపీ నేతలు బెండు మల్లేశ్వరరావు, గాలి వెంకటరెడ్డి, మెండ రాజారావు, వావిలపల్లి రామకృష్ణ, జీరు రామారావు, బోర సాయిరాం, బోర శ్రీనివాసరావు, అన్నెపు భువనేశ్వరరావు, పొందూరు భీమారావు, చౌదరి అవినాష్, గూరు జగపతిబాబు, నక్క లక్ష్మణరావు, కొత్తకోట అమ్మినాయుడు, బెండు రామారావు, బచ్చు కోటిరెడ్డి, బోర వెంకటరావు, గాడు రామారావు, గొలివి గోవిందరావు, సీపాన ఎర్రన్నాయుడు, జరజాం సర్పంచ్ బొడ్డేపల్లి కోటేశ్వరప్రసాద్, మాజీ సర్పంచ్‌లు తంగి మల్లేశ్వరరావు, దుంగ దాలినాయుడు, ఉప సర్పంచ్ బట్న గోపాలరావు, సీరపు శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కళా

ఎస్ఎస్ఆర్‌పురం జన్మభూమిలో...

ఎస్ఎస్ఆర్‌పురం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కిమిడి క ళావెంకటరావు, జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి తదితరులకు ఘనస్వాగతం లభించింది. టీడీపీ నేత గాలి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్ గురుగుబెల్లి దామోదరరావు, కోఆర్డినేటర్ ఎం.ఈశ్వరరావు, ఉపన్యాసకులు జరుగుళ్ల సింహాచలం, జి.సింహాచలం పాల్గొన్నారు.

సాగునీరందించండి

జి.సిగడాం: మడ్డువలస జలాశయం ద్వారా సాగునీరు అందించాలని సర్పంచ్ బూరాడ వెంకటరమణ అన్నారు. వాండ్రంగి, ఆనందపురం, దవళపేట, సంతవురిటి గ్రామాలలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండేళ్లుగా మడ్డువలస జలాశయం ద్వారా సాగునీరు అందించాలని విన్నవించుకున్నా ఫలితం లేదని ఆయన అన్నారు. సమస్యలు పరిష్కరించని జన్మభూమి ఎందుకని దుయ్యబట్టారు. గ్రామాభివృద్ధికి అంతా సహకరించాలని సర్పంచ్‌లు పొగిరి ప్రమీలారాణి, కె.సూరన్నాయుడు, వైస్ ఎంపీపీ బాలబొమ్మ మహాలక్ష్మి అన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు టంకాల లక్ష్మి, తహసీల్దారు నరసయ్య, ఈవోపీఆర్డీ భాస్కరమూర్తి, నాయకులు బాలబొమ్మ వెంకటేశ్వరరావు, కుమరాపు రవికుమార్, వీవీ గోపాలరావుపాత్రో, ఎంపీటీసీసభ్యులు చిత్తిరి సీతంనాయుడు, పొగిరి నారాయణరావు, నీటి సంఘం అధ్యక్షుడు పొగిరి అక్కలనాయుడు పాల్గొన్నారు.

ప్రజలు సమస్యలు తెలుసుకోవడానికే...

రణస్థలం : ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకే జన్మభూమి -మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి కె.ధర్మారావు, ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్ అన్నారు. మహంతిపాలెం, కృష్ణాపురం, రావాడ పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. తొలుత ప్రభుత్వ పథకాలను ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ దుమ్ము అశోక్, సర్పంచ్ గొర్లె అప్పలనర్సనాయుడు, లంక శ్యామలరావు, కలిశెట్టి సహదేవుడు, ఎంపీటీసీ ముల్లు కృష్ణ పాల్గొన్నారు.


రణస్థలం: ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

విధులను సక్రమంగా నిర్వర్తించండి

వీసీ ప్రొఫెసర్ రామ్‌జీ

ఎచ్చెర్ల, జనవరి 2: విధులను సక్రమంగా నిర్వర్తించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కూన రామ్‌జీ అన్నారు. వర్సిటీలో మంగళవారం అవుట్ సోర్సింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. బయోమెట్రిక్ హాజరును తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. వేళలు పాటించాలని, విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించొద్దని చెప్పారు. ఈ సమావేశంలో వర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.చిరంజీవులు, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ టి.కామరాజు, చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలయనున్న వీసీ-

ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్‌ను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కూన రామ్‌జీ బుధవారం కలియనున్నారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను ఉదయం 11 గంటల సమయంలో వీసీని కలియ నున్నారు. అంబేద్కర్ వర్సిటీ ఇటీవల ప్రొఫెసర్, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా ఈ విషయమై గవర్నర్‌తో చర్చించనున్నారు. అదేవిధంగా 88 నాన్ టీచింగ్ పోస్టుల మంజూరు కోసం ప్రతిపాదించారు. దీనిపై కూడా గవర్నర్‌తో వీసీ మాట్లాడనున్నారు.



సమావేశంలో పాల్గొన్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది (ఇన్‌సెట్) మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ రామ్‌జీ

మహాయజ్ఞాన్ని విజయవంతం చేయండి

దోమాం(ఎచ్చెర్ల), జనవరి 2: కుంచాలకురమయ్యపేట శ్రీచక్రపీఠం ఆధ్వర్యంలో లోక కల్యాణం కోసం నిర్వహిస్తున్న మహాయజ్ఞం విజయవంతానికి అందరూ కృషిచేయాలని మంత్రి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి కళావెంకటరావు అన్నారు. మంగళవారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ సంకల్పంతోనే ఇంతటి మహాయజ్ఞం జరుగుతున్నట్టు చెప్పారు. దీనివల్ల జిల్లాకు మరింత పేరుప్రతిష్టలు పెరుగుతాయన్నారు. కోటి శివలింగాల నిర్మాణ సంకల్పం అద్భుతమని చెప్పారు. పీఠాధిపతి తేజోమూర్తుల బాలభాస్కరశర్మ, ట్రస్ట్ సభ్యులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తనయుడు కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, సర్పంచ్ బచ్చు కోటిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు పప్పల రాధాకృష్ణ, రమేష్, తమ్మినేని గోవింద్, సనపల జగన్నాధం, టీడీపీ నేతలు వావిలపల్లి రామకృష్ణ, పైడి ముఖలింగం, గొలివి గోవిందరావు, గాడు రామారావు తదితరులు పాల్గొన్నారు.


మహాయజ్ఞం ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి కళా

పాతపట్నం

పాతపట్నం - హిరమండలం - కొత్తూరు - మెళియాపుట్టి - ఎల్ఎన్‌పేట

'అంతా ఆనందంగా పండగ చేసుకోవాలి'

చిన్నలోగిడి(పాతపట్నం), జనవరి 2: ప్రతీ కుటుంబం పెద్ద పండగను ఆనందంగా జరుపుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని జడ్పీటీసీ సభ్యురాలు సీమ మీనాక్షీదేవి అన్నారు. మంగళవారం ఆమె చిన్నలోగిడిలో చంద్రన్న కానుకలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు పంపిణీ దృశ్యం

'సమస్యలు తెలుసుకోవడానికే వచ్చాం'

కరజాడ(మెళియాపుట్టి), జనవరి 2: ప్రజా సమస్యలు పరిష్కారంలో టీడీపీ ప్రభుత్వం ముందంజలో ఉందని పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి తెలిపారు. మంగళవారం ఆయన కరజాడ, ఎస్.ఎల్.పురం, గోకర్ణపురంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో మాట్లాడారు. ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఆయనకు అంతా అండగా ఉండాలని కోరారు. అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి సహకరించాలన్నారు. కరజాడలో మహిళా గ్రూపులు డి-గ్రేడ్‌లో ఉండడంతో ఏపీఎం రఘుపై ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. 12 సంఘాలు డి-గ్రేడ్‌కు వెళ్లాయంటూ మీరేం పనిచేస్తున్నారని ప్రశ్నించారు. మీలాంటి వారివల్లే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. కిందిస్థాయిలో ఏమి జరుగుతుందో తెలుసుకోవాల్సిన బాధ్యత మీకు లేదా అని నిలదీశారు. కరజాడ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగుపర్చి ఓపీ పెరిగేలా చూడాలన్నారు. ఆర్టీసీ బస్సులులేక ఇబ్బందిపడుతున్నామని గ్రామస్థులు తెలపగా ఆర్టీసీ డీఎంతో మాట్లాడి అదనంగా బసుసలు వచ్చేలా చూస్తామని చెప్పారు. అనంతరం చంద్రన్న బీమా బాండ్లతో పాటు చంద్రన్న కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సీతారామారావు, తహసీల్దార్ జె.చలమయ్య, ఎంపీడీవో చిరంజీవి, ఈవోపీఆర్‌డీ ప్రసాద్‌పండా, సర్పంచ్‌లు బమ్మిడి శ్రీను, హనుమంతు హేమలత, జడ్పీటీసీ సభ్యురాలు బమ్మిడి ఉష, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అనపాన రాజశేఖర రెడ్డి, మాజీ ఎంపీపీ సలాన మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.



కరజాడ జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కలమట

'అర్హులందరికీ సంక్షేమ పథకాలు'

తిడ్డిమి(పాతపట్నం), జనవరి 2: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయటమే జన్మభూమి లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి ఎం.అప్పారావు చెప్పారు. మండల పరిధి తిడ్డిమి, రంకిణిలల్లో తహసీల్దార్ వేణుగోపాలరావు, రొంపివలస, రొమదళల్లో ఎంపీడీవో చిన్నమ్ముడు సారధ్యంతో గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. తిడ్డిమిలో శ్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం, సంక్షేమ పథకాల కోసం 35 వినతులు అందాయి. రంకిణిలో అంగన్‌వాడీ భవనం, రక్షిత మంచినీటి పథకానికి అదనపు ట్యాంకు, ఇతర సమస్యలపై 26 వినతులు వచ్చినట్లు తహసీల్దార్ చెప్పారు. రొంపివలసలో 15, రొమదళలో 14 అర్జీలు అందినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వెలుగు ద్వారా స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ గ్రామసభల్లో పాతపట్నం ఏఎంసీ మాజీ అధ్యక్షుడు కొంచాడ వీరభద్రరావు, డీసీసీబీ డైరెక్టర్ మిరియాబిల్లి శ్యాంసుందరరావు, ఎంపీపీ కొల్లా శారద, జడ్పీటీసీ సభ్యుడు సీమ మీనాక్షీదేవి, తదితరులు పాల్గొన్నారు.



తిడ్డిమిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు

'పారదర్శక పాలనకే జన్మభూమి'

హిరమండలం, జనవరి 2: సంక్షేమ పథకాల అమలు, పాలనలో పారదర్శక కోసమే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి సిహెచ్.లక్ష్మణరావు చెప్పారు. మండలంలోని కొండరాగోలు, మహాలక్ష్మిపురం పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి ప్రభుత్వం కృషిచేస్తోందని తెలిపారు. కొండరాగోలులో ఎంపీటీసీ సభ్యుడు అల్లు కృష్ణారావు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ ఉపసమన పత్రాలు ఇచ్చి నెలలు గడుస్తున్నా నేటికీ పైసా వారి ఖాతాల్లో జమకాలేదన్నారు. గత జన్మభూమిలో పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తున్న వారికీ నేటికీ మంజూరుకాలేదని, అలాంటప్పుడు జన్మభూమి నిర్వహించి ప్రయోజనమేమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. సర్పంచ్‌లు పామోటి జోగారావు, గుణవతి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభల్లో ఎంపీడీవో రామస్వామి, తహసీల్దార్ ఎం.కాళీప్రసాదరావు, ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, ఏసీవో శ్రీదేవి, ఎంఈవో రాంబాబు, ఏవో గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

'సమస్యలు చెప్పండి పరిష్కరిస్తాం'

మెట్టూరు(కొత్తూరు), జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తోందని మండల ఉపాధ్యక్షుడు ఎ.బైరాగినాయుడు చెప్పారు. మంగళవారం ఆయన మెట్టూరులో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల సమస్యలు తెలిపితే వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేస్తారని తెలిపారు. కడుము, బలదల్లోనూ గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సావిత్రి, ఏవో వాహిణి, సర్పంచ్ బర్రి గోవిందరావు, కడుము, బలదల్లో ధర్మారావు, ఎంపీడీవో రాజేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బైరాగినాయుడు

'పంచాయతీ భవనానికి స్థలం కేటాయించాలి'

హిరమండలం, జనవరి 2: స్థానిక పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వార్డు మెంబరు బాలరాజు తదితరులు ఈవో సత్యంకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సర్పంచ్ అందవరపు సూర్యకుమారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. తాగునీటి సమస్యను పలువురు ప్రస్తావించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యతలేని కందిపప్పు సరఫరా చేస్తున్నారని కార్యకర్తలు తెలిపారు. మొక్కలు నాటినందుకు వేతనం ఇవ్వలేదని నౌగూడ, సుభలయ కాలనీకి చెందిన గిరిజనులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎ.వి.సురేష్, మీసాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



ధరణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి పోటీలకు చాపర విద్యార్థి ఎంపిక

చాపర(మెళియాపుట్టి), జనవరి 2: జాతీయ స్థాయి లగోరి పోటీలకు చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.ధరణి ఎంపికైనట్లు పీడీ మురళీమోహనరావు తెలిపారు. బెంగళూరులో జరిగే పోటీల్లో ఆమె పాల్గొంటుంది. ధరణిని హెచ్ఎం గణపతిరావు, తదితరులు అభినందించారు.



రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కలమట

'ప్రతీ గ్రామానికి మౌలిక వసతులు'

తిడ్డిమి(పాతపట్నం), జనవరి 2: ప్రతి గ్రామంలోనూ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి చెప్పారు. తిడ్డిమిలో రూ.9.61 లక్షలతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకంను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ గ్రామానికి అభివృద్ధి ఫలాలలను అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కొల్లా శారద, జడ్పీటీసీ సభ్యురాలు సీమ మీనాక్షీదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొంచాడ వీరభద్రరావు, సర్పంచ్ కొంచాడ వేణమ్మ, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు నల్లి సుజాత, తహసీల్దార్ పి.వేణుగోపాలరావు, పైల లక్ష్మయ్య, పైల బాబ్జీ పాల్గొన్నారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్క రించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9440021960కు వాట్సాప్ ద్వారా పం పించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

బీజేపీని బలోపేతం చేద్దాం'

పాత పట్నం, జనవరి 2: గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంతా కలిసికట్టుగా పాటుపడాలని బీజేపీ జిల్లా శాఖ అధ్యక్షుడు కోటగిరి నారాయణరావు అన్నారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బూత్‌స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఆయన సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో బూత్ లెవెల్ కమిటీల జిల్లా పర్యవేక్షకుడు నీలకంఠం, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పురోతు వెంకటరావు, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు పిల్లా తారకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణరావు

ఏబీ రోడ్డు ఆక్రమణలపై దర్యాప్తు

కొత్తూరు, జనవరి 2: హిరమండలం నుంచి వైఆర్‌పేట వరకు కొత్తగా నిర్మిస్తున్న రహదారికి ఎంక్వయిరీ చేసిన భూమిలో కొంత ఆక్రమణలకు గురయిందని వచ్చిన ఫిర్యాదుపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో యూనిట్-4 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయదేవి రోడ్డు స్థలాన్ని పరిశీలించారు. కొంతభాగం ఆక్రమణలకు గురైన విషయాన్ని ఆమె గుర్తించారు. కొత్త రహదారి నుంచి పాత రహదారికి వెళ్లే దారిని ప్రభుత్వం సేకరించినప్పటికీ ఈ స్థలాలను కొంతమంది ఆక్రమించుకున్నట్టు గుర్తించి దీనిపై సర్వే చేపట్టాలని ఆర్అండ్‌బీ జేఈ రాజశేఖర్‌కి సూచించారు.



రహదారి స్థలాలను పరిశీలిస్తున్న దృశ్యం

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: ఒక్క క్షణం

హిరమండలంలో..

వరలక్ష్మి : హలో

కొత్తూరులో..

గౌరీశంకర : హలో
ఉమాశంకర : ఎంసీఏ


నేడు సావిత్రిబాయి పూలే జయంతి



పాతశ్రీకాకుళం, జనవరి 2 : నగరంలోని పలు పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శర్వాణి విద్యాసంస్థలో నిర్వహిస్తున్నట్టు ప్రతినిధులు తెలిపారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్టు నగర బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.

ప్రజారోగ్యం.. పట్టదా..!

- నగరంలో నిబంధనకు విరుద్ధంగా మాంసం విక్రయాలు
- అపరిశుభ్ర వాతావరణంలో దుకాణాలు
- తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న ప్రజలు



రైతుబజార్ వద్ద అపరిశుభ్ర వాతావరణంలో..కుక్కల చెంతన..

(పాత శ్రీకాకుళం)

నగరంలో మాంసం, చేపల విక్రయాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయి. అపరిశుభ్ర వాతావరణంలో ప్రజారోగ్యాన్ని హరించేలా సంబంధిత దుకాణదారులు ఇష్టారాజ్యంగా విక్రయాలు చేపడుతున్నారు. నగరంలోని వందలాది విక్రయ దుకాణాలు ఉన్నాయి, వారానికి లక్షలాది వ్యాపారం జరుగుతుంటుంది. కానీ ఎక్కడా నిబంధనలు పాటించిన దాఖలాలు లేవు.

చాలాచోట్ల దుకాణాల్లో విక్రయించడానికి సిద్ధంగా ఉంచిన మాంసంపై సరైన మూతలు కూడా ఉండడం లేదు. ఈగలు, దోమలు వాటిపై వాలుతున్నాయి. చిన్నచిన్న పురుగులు కూడా వాలుతున్నా దుకాణాదారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీనికితోడు దుకాణాల చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. నగరంలోని రైతుబజారు వద్ద ఉన్న మాంసం దుకాణాల్లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. పరిసరాల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. సమీపంలో మురుగుతో కూడుకున్న చెత్తపోగులు దర్శనమిస్తున్నాయి. దీంతో అక్కడ నుంచి దోమలు, ఈగలు ఇక్కడ చేరుతుండడంతో మాంసం కూడా కలుషితమవుతోంది. ఇవేమీ పట్టని నగరవాసులు మాంసం తీసుకెళ్లి రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా నగరపాలక సంస్థ ప్రజారోగ్యం పట్టకుండా వ్యవహరిస్తుండడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మాంసం దుకాణాదాలు వారు ధరించే దుస్తులు రక్తపు మరకలతో అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గొర్రెలు, మేకలు, కోళ్ల దుకాణాలు వద్దే వాటిని చంపి వాటి రక్తాన్ని, వ్యర్థాలను కాలువల్లోనే పడేస్తున్నారన్న వ్యాఖ్యలు ఉన్నాయి. నాగావళి నదీ తీరంలో చాలామంది ఇలానే వ్యర్థాలను పారబోస్తుండడంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. అర్ధరాత్రి సమయంలో వాహనాల్లో వ్యర్థాలను పారబోస్తున్నారు. దీంతో నదిలో నీరు కలుషితమవుతోంది. ఇప్పటికైనా నగరపాలక సంస్థ ప్రజారోగ్యం అధికారులు స్పందించి మాంసం దుకాణాలను తనిఖీ చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

కాలువలో వ్యర్థాలు పారబోసిన దృశ్యం



• ఇష్టారాజ్యంగా జంతు వధ

నగరంలో జంతువధశాలకు ప్రత్యేకంగా బడ్జెట్‌లో కేటాయింపులు జరిగి వేలం పాటలు ద్వారా ఖరారు చేస్తారు. ఇందుకోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించి అక్కడే పశువులను ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన తరువాతే వాటిని విక్రయశాలకు తరలించాలి. కానీ నగరంలో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా పశువధలు జరుగుతున్నాయి. నిత్యం జనాలు తిరిగాయాడే ప్రాంతంలో, మార్కెట్‌లోనే బహిరంగంగా పశువులను వధించి విక్రయాలు చేస్తున్నారు. వీటి ఆరోగ్య పరీక్షను చేసేందుకు నగరపాలక సంస్థలో సిబ్బంది, వైద్యులు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. నగరంలో ఆది, మంగళ, బుధ, శుక్రవారాల్లో 1000 వరకూ మేకలను వధిస్తుంటారు. ఇందులో మృతి చెందినవి, జబ్బుతో బాధపడేవి, కొద్ది రోజుల్లో మృతి చెందుతాయనేవి కూడా ఉంటాయి. అయితే వీటిని కూడా నిర్జీవ ప్రదేశానికి తీసుకెళ్లి నగరపాలక పారిశుద్య సిబ్బంది, పశువైద్యాధికారుల సమక్షంలో వధించాల్సి ఉంటుంది. కానీ కొన్ని మేకలు ఎవరూచూడకుండా వేకువజామున, లేదా ముందురోజు వధించి వాటిని ఫ్రీజింగ్ చేయడం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో కాకుండా వ్యాపార కోణంలో పశువులను వధించేందుకు చర్యలు తీసుకుంటుండడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది.

సంక్షిప్తం

రాష్ట్రస్థాయి చెస్‌లో యశ్వంత్‌కు రజత పతకం



శ్రీకాకుళం సిటీ, జనవరి 2: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలిటెక్నిక్ చదరంగం క్రీడ ఛాంపియన్‌షిప్ పోటీల్లో శ్రీకాకుళం నగరానికి చెందిన భేరి యశ్వంత్ రజత పతకం సాధించాడు. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు పేస్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నికల్ బోర్డు ఆధ్వర్యంలో డిసెంబర్ 28నుంచి మూడురోజులుపాటు నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2017లో శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న యశ్వంత్ నాలుగు రౌండ్లపాటు జరిగిన చెస్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించాడు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

సమస్యలు పరిష్కరించండి

శ్రీకాకుళం సిటీ, జనవరి 2: జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరాంను జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఫెడరేషన్ ప్రతినిధులు మంగళవారం కలిసారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యారంగంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను డీఈవో దృష్టికి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పోతల దుర్గారావు డీఈవో దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి పరిశీలిస్తానని డీఈవో హామీనిచ్చారు.



దీక్షలో కూర్చొన్న మత్స్యకారులు

23వ రోజుకు మత్స్యకారుల దీక్షలు

బలగ, జనవరి 2: మత్స్యకారులు రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 23వ రోజుకు చేరుకున్నాయి. ఎచ్చెర్ల మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు దీక్షలో కూర్చొన్నారు. డి.మత్స్యలేశం ఎంపీటీసీ మూగి శ్రీరాములు, మూగి మహందాల్, పుక్కళ్ల లక్ష్మమ్మ, పుక్కళ్ల సత్తెమ్మ, దోని నాగమ్మ, దోని లక్ష్మమ్మ, మూగి రాములమ్మ తదితరులు సంఘీభావం తెలిపారు.

ఎన్‌ఎంసీ ప్రతిపాదనను వెనక్కితీసుకోవాలి

బలగ, జనవరి 2 :మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ) రద్దు చేసి... ఆ స్థానంలో కొత్తగా నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) ఏర్పాటు చేయాలని ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని శ్రీకాకుళం మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ (ఎపీఎంఎస్ఆర్‌యూ) యూనియన్ అధ్యక్షులు డి.మారుతీప్రసాద్ డిమాండ్ చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ)లో సభ్యులైన డాక్టర్లు తీసుకున్న మెరుపు సమ్మె, నిరసన ర్యాలీలకు మద్దుతు ఇస్తున్నట్టు చెప్పారు. వైద్యాన్ని ప్రైవేటీకరించే విధానంలో భాగంగానే వైద్య మండలి ఎంసీఐని రద్దుచేసి కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. కేంద్రప్రభుత్వం పెట్టబోయే బిల్లును వ్యతిరేకిస్తూ నగరంలో వైద్యులు చేపట్టిన నిరసనలో పాల్గొనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జి. సతీష్‌కుమార్, సంయుక్త కార్యదర్శి బి. దేవికిరణ్, కోశాధికారి డీవీటి రాజు తదితరులున్నారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

బలగ, జనవరి 2 : ప్రజాసమస్యల పరిష్కార వేదిక జన్మభూమి అని టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ అన్నారు. మంగళవారం శ్రీకాకుళం నగరంలోని 1, 2, 4, 5 డివిజన్లలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. వెంకటేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుకు.... స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమపథకాలను ప్రజలకు అందించడమే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. చంద్రబాబు రాష్ట్రప్రజలకు సమర్థవంతపాలన అందించి పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీపీఎస్ విజయ్‌కుమార్ ముఖ్యమంత్రి ప్రసంగాన్ని చదివి వినిపించారు.కార్యక్రమంలో కార్పొరేషన్ ఇన్‌చార్జ్ ఎంఈజీ వెంకటేశ్వరరావు, ఏసీపీ దేవ్‌కుమార్, పీవో జగన్మోహనరావు, డీఈఈ శ్రీనివాసరాజు, ఏఈ నర్సింహమూర్తి, జన్మభూమి కమిటీ నాయకులు గుమ్మా నాగరాజు, చిట్టి నాగభూషణం, ఇప్పిలి తిరుమలరావు తదితరులు పాలొన్నారు.



జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న వెంకటేష్... హాజరైన ప్రజలు

- సాయంత్రం శ్రీకాకుళం 6వ డివిజన్ హడ్కోకాలనీ పార్కులో, 9వ డివిజన్ భద్రమ్మ గుడి వద్ద జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. 6వ డివిజన్ ఇన్‌చార్జ్ కేవీఎస్ నాయుడు, 9వ వార్డు ఇన్‌చార్జ్ గండేపల్లి కోటేశ్వరరావు, గొర్లె కృష్ణారావు, బుర్రి మధు, కవ్వాడి సుశీల, దుర్గాభవాని, కమల తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు తైక్వాండో దోహదం

మందరాడ(సంతకవిటి), జనవరి 2: బాలికల ఆత్మ రక్షణకు తైక్వాండో దోహదం చేస్తుందని శిక్షకుడు రమణ అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9 విద్యార్థినులకు రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అ భియాన్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. మంగళ, బుధవారాల్లో 40 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామన్నారు.


శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

సంక్షిప్తం

'పథకాల పంపిణీలో రాజకీయమా?'


వెంకటరమణ తండ్రిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జోగులు

అక్కరాపల్లి(సంతకవిటి), జనవరి 2: రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రకటనలు చేసిన అధికార పార్టీ నాయకులు వాటిని ప్రకటనలకే పరిమితం చేస్తున్నారని ఎమ్మెల్యే కంబాల జోగులు విమర్శించారు. మంగళవారం అక్కరాపల్లికి చెందిన వైసీపీ కార్యకర్త కోడి వెంకటరమణ అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆయన పరామర్శించారు. వైసీపీ నాయకులు రాగోలు రమేష్, డోల తిరుపతిరావు, జి.స్వామినాయుడు ఉన్నారు.

సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుకు చర్యలు

కొత్తవలస(వంగర), జనవరి 2: కొత్తవలసలో స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చారు. యువకులంతా కలిసి సుమారు రూ.50 వేలు చందాలు వేసుకుని దీనిని ఏర్పాటు చేయనున్నట్లు పెంకి దీపు, చంటి, ప్రదీప్, బుజ్జి, గోపాల్, సింహాచలం, వైకుంఠ, శశిభూషణరావు, జనార్దన, సత్యంనాయుడు, రవి తెలిపారు.


విగ్రహం ఏర్పాటుకు నిర్మించిన మందిరం

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీగ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు జనవరి 2 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నవారికి బుధవారం గ్యాస్ సరఫరా చేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 08941-251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సినిమాలు

రాజాం

అప్సర ఏసీ - ఎంసీఏ
సీతారామ ఏసీ - హలో
సీతారామ మిని- ఒక్కక్షణం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి'

▸▸ పొలిట్‌బ్యూరో సభ్యురాలు ప్రతిభాభారతి

బుచ్చింపేట (రాజాంరూరల్), జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిలుస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి ప్రతిభాభారతి అన్నారు. మంగళవారం పటణంలోని బుచ్చింపేట, డోలపేటల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తరువాత ఎన్ని ఒడిదుడుకులు వస్తున్నా సీఎం చంద్రబాబు నాయుడు మొక్కవోని దీక్షతో పథకాలు అమలు చేయడమే కాకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా చేపడుతున్నా రన్నారు. గ్రామస్థాయిలోనే సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ఈ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీచేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షురాలు కావలి గ్రీష్మాప్రసాద్, నాయకులు వంగా వెంకటరావు, నాయకులు టంకాల కన్నంనాయుడు, కె.బసవరాజు, గార గున్నంనాయుడు, ఆల్తి జనార్దనరావు, రామచంద్రినాయుడు, చిగురకోట రంగారావు, గురవాన నారాయణరావు, ఏఈ జి.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్‌పురం(సంతకవిటి): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తోందని టీడీపీ సీనియర్ నాయకుడు కొల్ల అప్పలనాయుడు అన్నారు. మంగళవారం జీఎస్‌పురంలో గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను అర్హులను అందిస్తున్నామని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని పంచాయతీల్లో తొలి రోజు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.


వంగర: మాట్లాడుతున్న నాయకులు, సంతకవిటి: సరుకులు పంపిణీ చేస్తున్న అధికారులు, రాజాంఅర్బన్: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

నాలుగేళ్లుగా కార్డులేవు..

తాలాడలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో గ్రామానికి చెందిన 40 కుటుంబాల వారు తమకు నాలుగేళ్లుగా రేషన్ సరుకులు అందడం లేదని, పలుమార్లు ఫిర్యాదులు చేసినా, అధికారులు పట్టించుకోవడం లేదని నిలదీశారు. ఏళ్ల తరబడి తిరుగుతున్నా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా మండల ప్రత్యేకాధికారి కృష్ణారావు మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చిన ప్రతి సమస్యను పరిశీలించి అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ గార సురేష్, ఎంపీడీవో వేణుగోపాలనాయుడు, వైద్యాధికారి గట్టి భార్గవి, ఏఈలు రాజమోహన్, ప్రభాకరరావు, జగన్మోహనరావు, సర్పంచ్‌లు ముగ్గ సరస్వతి, అనిత, రావు రవీంద్ర, రమణమ్మ, ఎంపీటీసీ సభ్యుడు ఇనమల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేవుదల (రేగిడి): రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కరించేందుకు గాను 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహి స్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ ఉపసంచాలకుడు, మండల ప్రత్యేకాధికారి అబ్దుల్ రహీం, టీడీపీ మండల అధ్యక్షుడు కిమిడి వినయ్‌కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు మంతిన ఉషారాణి అన్నారు. కొమిరి, దేవుదల, ఖండ్యాం, పుర్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పథకాలకు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చంద్రన్నబీమా, సంక్రాంతి కానుకలు పంపిణీచేశారు. కార్యక్ర మంలో ఎంపీడీవో బాసూరి శంకరరావు, తహసీల్దార్ నక్క సరళ, ఏపీవో జి. అరుణకుమారి, ఏపీ ఎం బాసిన గోవిందరావు, ఎంఈవో ఎంవీ ప్రసాదరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జే ఈ శ్రీచరణ్, ఏవో మధుసూదనరావు, సంకిలి వెటర్నరీ సర్జన్ పొట్నూరు స్వాతి, పార్టీ నాయకులు కె.మహేశ్వరరావు, బొత్స సుశీల రమేష్‌నాయుడు, కెంబూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.


రాజాంరూరల్: మాట్లాడుతున్న ప్రతిభాభారతి,


రేగిడి: బాండు అందిస్తున్న వినయ్‌కుమార్

పలు గ్రామాల్లో గ్రామసభలు

కొప్పరవలస (వంగర): గ్రామాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే 'జన్మభూమి-మాఊరు' నిర్వహిస్తున్నామని జడ్పీటీసీ సభ్యుడు బొత్స వాసుదేవరావునాయుడు, ఎంపీపీ వై.అమ్మడమ్మ అన్నారు. మంగళవారం వీవీ ఆర్ పేట, రాజులగుమడ, కొప్పర, కొండచాకరాపల్లి గ్రా మాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహిం చారు. ఈసందర్భంగా అర్హత ఉన్న లబ్ధిదారులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పైల వెంకటరమణ, ఆసుపత్రి అభివృద్ధికమి టీ చైర్మన్ బి.త్రినాథ, టీడీపీ నాయకులు ఎలకల రమేష్, పిన్నింటి మోహనరావు, మద్దిల వైకుంఠరావు, జి.రామారావు, తహసీల్దార్ మంగు, ఎంపీడీవో బాలరాజు, ఏవో బాబ్జి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కార్తీక్ పాల్గొన్నారు.

వీఆర్ అగ్రహారం (రాజాంఅర్బన్) : ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రత్యేకాధికారి, డ్వామా ఏపీడీ ఆర్. వెంకటరమణ అన్నారు. వీఆర్ అగ్రహారంలో మంగళవారం జన్మభూమి గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ జడ్డు ఉషారాణి, సర్ప ంచ్ చింత శ్రీరాములు, ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వై.శ్రీనివాసరావు, ఎంఈవో ఆర్వీఆర్‌జే రాజు, ఐసీడీఎస్ పీవో వసుంధరాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో ఫలాలు పొందండి

▸▸ నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరావు

గరికిపాడు(సంతకవిటి), జనవరి 2: నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసిందని, అందరూ ఐక్యంగా దీనిని సద్వినియోగం చేసు కుని సంక్షేమ ఫలాలు పొందాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కుప్పిలి వెంకటరావు అన్నారు. గరికిపాడు సమీపంలోని గట్టి వారి తోటలో మండల నాయీ బ్రాహ్మణుల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది 40 సంఘాలకు రుణాల రూపంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి లో నాయీ బ్రాహ్మణుల ఫెడరేషన్ ద్వారా త్వరలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటోందని ఫెడరేషన్ చైర్మన్ జి.నాగేశ్వరరావు చెప్పారన్నారు. అయితే జిలాలో నాయీ బ్రాహ్మణులకు సరైన సంఘాలు, ఐక్యత లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలను పొందకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మండలాల వారీగా సంఘాలను ఏర్పాటు చేసి నాయీ బ్రాహ్మణుల పురోభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

సమావేశంలో రేగిడి, రాజాం సంఘాల అధ్యక్షులు టి.రమణమూర్తి, ఎం. సూర్యనారాయణ, పలువురు నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధ్యక్షుడు వెంకటరావు



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9441467894 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఆంధ్రజ్యోతి
శ్రీకాకుళం • బుధవారం
3 జనవరి 2018
www.andhrajyothy.com


సంక్రాంతి కానుకలు పంపిణీ దృశ్యం

'ఇది జనరంజక పాలన'

సీతాపురం(టెక్కలి), జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాలకు అతీతంగా జనరంజక పాలన అందిస్తున్నారని సీతాపురం సర్పంచ్ బెండి రజని అన్నారు. మంగళవారం ఆమె చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొరిగి హేమలత, బెండి సుధాకర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని గ్రామసభలు ఎందుకు?

» జన్మభూమిలో అధికారుల నిలదీత

తలగాం(టెక్కలి), జనవరి 2: సమస్యలు పరిష్కరించని జన్మభూమి గ్రామసభలు ఎందుకని పలువురు అధికారులను నిలదీశారు. వీరికి సమాధానం చెప్పలేక అధికారులు నీళ్లు నమలాల్సి వచ్చింది. మండలంలో మంగళవారం తొలిరోజే చేదు అనుభవం ఎదురైంది. తలగాంలో నిర్వహించిన గ్రామసభలో హెచ్. వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ గత జన్మభూమిలో 38 మంది పింఛన్లకు దరఖాస్తు చేస్తే 14 మందికే మంజూరయ్యాయని, ఈసారి కొత్తవి ఎందుకు మంజూరు కాలేదని అధికారులను ప్రశ్నించారు. రెండేళ్లుగా అంగన్‌వాడీ ఆయా పోస్టు ఎందుకు భర్తీ కావడం లేదని నిలదీశారు. ప్రభుత్వ స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పాతనౌపడ గ్రామసభలో సర్పంచ్ జీరు వైకుంఠరావు ఫిర్యాదు చేశారు. ఇళ్లున్న వారికే ఇళ్లు ఇస్తున్నారు తప్ప తనలాంటి పేదవాడికి ఎందుకు ఇవ్వడం లేదని అక్కురాపల్లి చిన్నారావు అధికారులను ప్రశ్నిస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. పోలీసులు బలప్రయోగం చేయడంపై చిన్నారావు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గ్రామస్థులు పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. జన్మభూమి గ్రామసభలలో మండల ప్రత్యేకాధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఎంపీపీ మట్ట సుందరమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు కర్లిక సుప్రియ, ఎంపీడీవో హరిహరరావు, తహసీల్దార్ అప్పలరాజు, బగాది శేషగిరి, హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, పరపటి చిన్నయ్యరెడ్డితో పాటు పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


తలగాంలో అధికారులను నిలదీస్తున్న మహిళలు

సంక్షిప్తం


ముగ్గులు వేస్తున్న దృశ్యం

సందడిగా ముగ్గుల పోటీలు

దేవుపురం(నందిగాం), జనవరి 2: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పలు పోటీలు సందడిగా ప్రారంభమయ్యాయి. మంగళవారం దేవుపురంతో పాటు పలు గ్రామాల్లో ఆయా పంచాయతీల ఇన్‌చార్జ్ నేతృత్వంలో ముగ్గుల పోటీలతో పాటు పలు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిరోజూ ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం సూచించడంతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. దేవుపురంలో ఎంపీఈవో రాజేష్, మానస తదితరుల నేతృత్వంలో పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, వీఆర్‌వో తదితరులు పాల్గొన్నారు.

'నిందితులను అరెస్టు చేయాలి'

టెక్కలి, జనవరి 2: కర్నూలు జిల్లా రుద్రవరం మండలం నక్కలదిన్నెలో వెట్టి పనులు చేయలేదని ఎస్సీలను గ్రామం నుంచి బహిష్కరించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళిత హక్కుల పోరాటసమితి రాష్ట్ర సభ్యుడు ఇల్లా కృష్ణరాజు, జిల్లా సహాయ కార్యదర్శి సామ కృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీలకు నీరు, నిత్యావసర సరుకులు, విద్యుత్ సరఫరా పునరుదరించాలని కోరారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట మండలం అవిడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పాలకొండలో రెల్లి యువకులపై దాడిచేసి గాయపరిచిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామసభల్లో నిలదీతల పర్వం

కొల్లిపాడు(సంతబొమ్మాళి), జనవరి 2: అధికారుల నిలదీతతో జన్మభూమి గ్రామసభలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు మంగళవారం కొల్లిపాడు, లక్కివలస, పాలతలగాం, కాకరాపల్లి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. కొల్లిపాడులో అధికారులను ప్రజలు సమస్యలపై నిలదీశారు. ఎన్టీఆర్ జలసిరి బోర్లు మంజూరు చేసినప్పటికీ జియాలజిస్ట్ తప్పుడు నివేదికలతో అవి మంజూరు కాలేదన్నారు. దీనిపై గత జన్మభూమిలో ఫిర్యాదు చేశామని, మంత్రి అచ్చెన్నాయుడు పలుమార్లు ఉపాధి హామీ పథకం అధికారులకు చెప్పినా ఇంతవరకు ఎందుకు స్పందించలేదని మాజీ ఎంపీపీ చిదపాన ధర్మార్జునరెడ్డి, సర్పంచ్ దూపాన కృష్ణ ఉపాధి ఈసీ గట్టి రామును ప్రశ్నించారు. ఇక్కడి మట్టి ఇసుకతో ఉండడంతో బోర్లు వేసినా కూలిపోతాయని జియాలజిస్ట్ నివేదికలు ఇచ్చారని, దీనిపై ఉన్నతాధికారులే నిర్ణయం తీసుకోవాలని ఈసీ తెలిపారు. ఏడాదైనా పెట్టుబడి రాయితీ ఎందుకు ఇవ్వలేదని వ్యవసాయ శాఖ సిబ్బందిని రైతులు నిలదీశారు. రైతుల ఖాతాల నెంబర్లు తప్పుగా ఇచ్చారని, వాటిని సరిచేసి పంపామని, ట్రెజరీలో చెల్లింపులు నిలిచిపోయాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కొల్లిపాడు పంచాయతీలో వర్మీ కంపోస్ట్ యూనిట్లు నిర్మించినా ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని, శ్రీపురం, గంటపేటల్లో రైతులతో మొక్కలు ఊడిపించినా బిల్లులు ఎందుకు ఇవ్వలేదని అధికారులను సర్పంచ్ కృష్ణారావు ప్రశ్నించారు. ఈ గ్రామసభల్లో ఎంపీపీ కర్రి కృష్ణవేణి, జడ్పీటీసీ సభ్యురాలు లమ్మత లక్ష్మి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.ఎల్.నాయుడు, మండల ప్రత్యేకాధికారి కృష్ణమూర్తి, తహసీల్దార్ రామారావు, ఎంపీడీవో ప్రభావతి, కర్రి విష్ణుమూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


కొల్లిపాడులో అధికారులను ప్రశ్నిస్తున్న దృశ్యం

'ప్రజా సంక్షేమమే సర్కారు ధ్యేయం'

సరియాపల్లి(కోటబొమ్మాళి), జనవరి 2: ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ తర్ర రామకృష్ణ, మండల ప్రత్యేకాధికారి కె.శ్రీదేవి చెప్పారు. మంగళవారం సరియాపల్లి, కొత్తపల్లి, రామేశ్వరం, చిన్నసానల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికే జన్మభూమి-మాఊరును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను, ఇతరులకు రెవెన్యూ పాసు పుస్తకాలు, కొత్త జాబ్‌కార్డులు, రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.రేణుక, తహసీల్దార్ వి.శివబ్రహ్మానంద్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జి.హరిప్రసాద్, ఎంఈవో టి.నారాయణరావు, 27 శాఖల అధికారులు, ఏఎంసీ ఛైర్‌పర్సన్ వెలమల విజయలక్ష్మి, జలవనరుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ కర్రి అప్పారావు, నంబాళ్ల శ్రీనివాసరావు, కొత్తపల్లి ఎంపీటీసీ సభ్యుడు వెలమల కామేశ్వరరావు, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్ పాల్గొన్నారు.


సరియాపల్లిలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న నేతలు, అధికారులు

రావివలస జన్మభూమికి మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి, జనవరి 2: మండల పరిధి రావివలసలో బుధవారం ఉదయం 10 గంటలకు జరిగే జన్మభూమి-మాఊరు గ్రామసభలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొనున్నారని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బగాది శేషగిరి తెలిపారు. సంక్షేమ పథకాలు అందజేయనున్నారని చెప్పారు. రావివలస పంచాయతీ గ్రామస్తులతో పాటు టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఈ గ్రామసభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9440437234కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

'సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి'


సైలాడలో జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి త్రినాథరావు

సైలాడ(నందిగాం), జనవరి 2: జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. సైలాడ, శివరాంపురం, ఉయ్యాలపేట, హర్షబాడ పంచాయతీల్లో ఎంపీడీవో పి.రాంబాబు, తహసీల్దార్ ఎస్.వి.నాగేశ్వరరావు నేతృత్వంలో సర్పంచ్‌లు గున్న పద్మావతి, చిన్ని జోగారావు, దీర్ఘాసి రమాదేవి, పోలాకి సాంబమూర్తి అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. సైలాడలో మండల ప్రత్యేకాధికారి త్రినాథరావు మాట్లాడుతూ జన్మభూమి సమస్యల పరిష్కార వేదికని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్య, పశువైద్య శిబిరాలు నిర్వహించారు. టీడీపీ నేతలు మళ్ల బాలకృష్ణ, పి.అజయ్ కుమార్, పి.చంద్రశేఖర్ ప్రభుత్వ పథకాల అమలుతీరును వివరించారు. ఈ కార్యక్రమాల్లో కె.సురేష్, యు.రాజేంద్రప్రసాద్, సంతోష్‌కుమార్, మధు, మనోరత్నం, ధనుంజయరావు, రామలక్ష్మి, విస్సమ్మ, సూర్యనారాయణ, శోభన్‌బాబు, ఎస్.జానకిరాం, బి.మోహనరావు, ఎం.లోకనాథం, ఎన్.తిరుపతిరావు, జి.మన్మథరావు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం సిటీ



జాతీయ స్థాయి పోటీలకు చాపర విద్యార్థి

చాపర(మెళియాపుట్టి), జనవరి 2: జాతీయ స్థాయి లగోరి పోటీలకు చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.ధరణి ఎంపికైనట్లు పీడీ మురళీమోహనరావు తెలిపారు. బెంగళూరులో జరిగే పోటీల్లో ఆమె పాల్గొంటుంది. ధరణిని హెచ్‌ఎం గణపతిరావు, తదితరులు అభినందించారు.

ధరణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్తం



జ్ఞాపికలు అందిస్తున్న ప్రిన్సిపాల్

విశ్వమానవ కల్యాణమే ఐన్‌స్టీన్ ఆశయం

శ్రీకాకుళం రూరల్, జనవరి 2: విశ్వమానవునిగా, తాత్విక దార్శనికుడిగా, శాస్త్రవేత్తగా ఐన్‌స్టీన్ తన ఆవిష్కరణలతో విశ్వమానవ కల్యాణాన్ని ఆశించారని భౌతిక శాస్త్ర ఉపన్యాసకుడు కె.చిన్నబాబు అన్నారు. గురజాడ విద్యాసంస్థల్లో బుధవారం 166వ ఇంట్రా ఫేకల్టీ కార్యక్రమంలో ఆయన న్యూక్లియర్ ఎనర్జీ అనే అంశంపై ఉపన్యసించారు. శక్తిని పదార్థంగా, పదార్థంను శక్తిగా మార్చే ప్రక్రియ విశ్వవ్యాప్తమైన సాంకేతిక అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న సామాజిక, సాంకేతిక రంగాల్లో మార్పులను గమనిస్తూ తన సహాధ్యాపకులతో పంచుకోవడం కోసం గడిచిన 166 నెలలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు తెలిపారు. భౌతికశాస్త్ర విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమన్వయకర్త శ్రీనివాసబాబు, హనుమంతు భాస్కర్, హరికృష్ణ, సురేష్, రాంబాబు, లత, హంసిత, వంశీకృష్ణ, సంధ్య, మార్తాండ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పాటల పోటీ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులకు పాటల పోటీలు

శ్రీకాకుళం రూరల్, జనవరి 2 : శ్రీకాకుళం రూరల్ మండలంలో ఖాజీపేట మండలపరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల ఆవరణలో జన్మభూమి- మాఊరు సందర్భంగా మంగళవారం విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన పాటల పోటీలకు విద్యార్థుల నుంచి విశేష ఆదరణ లభించింది. మణికంఠ, రమ్యలకు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి వి.శ్యామలా, జి.తేజేశ్వరీలకు లభించింది. విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు. ప్రధానోపాధ్యాయులు గొర్లె మహేశ్వరరావు, ఉపాధ్యాయులు కనకరాజు, శ్రీగౌరి, కార్యదర్శి స్వరూప్, సర్పంచ్ ముద్దాడ సుమతి, ఎంపీటీసీ సభ్యుడు బాబూరావుతదితరులు పాల్గొన్నారు. జన్మభూమి స్ఫూర్తిచాటిన విద్యార్థులను అభినందించాఉరు

పురిటి బిడ్డకు.. ఆరోగ్య రక్ష



» అత్యాధునిక పరికరాలతో మెరుగైన వైద్యసేవలు
» కార్పొరేట్‌కు ధీటుగా రిమ్స్‌లో వైద్యం

(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళంలో ఏ కార్పొరేట్ ఆసుపత్రికి లేని విధంగా రిమ్స్ సర్వజనాసుపత్రిలో పురి టి బిడ్డలకు మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అత్యాధునిక పరికరాలతో ప్రత్యేక వా ర్డును ఏర్పాటుచేశారు. పుట్టిన బిడ్డలు, చిన్న పిల్లలకు సంబంధించిన అన్ని రకాల జబ్బులకు ఇక్కడ వైద్యం అందిస్తున్నారు.

మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉంది. రిమ్స్‌లో అందుతున్న వైద్య సేవలను దృష్టిలో పెట్టుకుని ఎక్కువ మంది ప్రసవాలకు ఇక్కడకు వస్తున్నారు. అయితే పుట్టిన బిడ్డల్లో ఎక్కువ మంది వివిధ రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రసవానంతరం బిడ్డకు కామెర్లు సోకడం, ఊపిరితిత్తులు తయారుకాకపోవడం, శ్వాసకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. అలాంటి బిడ్డలకు ఆక్సిజన్, ఆధునిక వైద్యం కచ్చితంగా అవసరం. పుట్టిన వెంటనే బిడ్డకు కామెర్లు రావడం సహజం. బరువు ఎక్కువగా ఉన్న బిడ్డకు 15 పాయింట్లు ఉన్నా దాని వల్ల ప్రమాదం ఉండదు. కొన్ని ఆసుపత్రుల్లో 12 పాయింట్లు ఉన్నప్పటికీ ఫొటోథెరపీ చేసి వేలాది రూపాయలు ఫీజులుగా తీసుకుంటున్నారు. అత్యవసర విభాగం పేరిట ఇంకుబేటర్లు, వెంటిలేటర్లు, పల్ ఆక్సీమీటర్లు, మొబైల్ ఎక్స్‌రేలు, బేబీ వార్మర్లు పేరు చెప్పి కార్పొరేట్ ఆసుపత్రుల్లో వేలాది రూపాయలు ఫీజు గుంజుతున్నారు. అయితే ఇవన్నీ రిమ్స్‌లో ఏర్పాటుచేసి ఉచితంగా సేవలందిస్తున్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం, మందులు అన్ని సేవలు అందిస్తున్నారు. రిమ్స్‌లో ఉన్న చికిత్సలు మరెక్కడా లభించడం లేదు. ఇన్ని సదుపాయాలు ఒకే ఆసుపత్రిలో ఎక్కడా లభించవు. ప్రాణాపాయంలో ఉన్న బిడ్డను కాపాడేందుకు ఇంతకుమించిన పరికరాలు జిల్లాలో ఎక్కడా లేవు.

• ప్రత్యేక చికిత్సలతో సేవలు

రిమ్స్ సర్వజనాసుపత్రిలో పురిటి బిడ్డలకు అత్యాధునికమైన వసతులతో ప్రత్యేక వార్డును ఏర్పాటుచేశాం. 24 గంటలూ వైద్యులు పర్యవేక్షిస్తుంటారు. శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. ప్రస్తుతం చిన్నపిల్లల ఓపీ రోజురోజుకూ ఎక్కువవుతోంది. ప్రస్తుతం రోజుకు 50 మంది ఓపీలో, 60 నుంచి 70 మంది ఐపీలో, పది నుంచి 15 మంది పురిటిబిడ్డలకు రిమ్స్‌లో వైద్యం అందిస్తున్నాం. వచ్చిన ప్రతి బిడ్డను సంపూర్ణంగా ఆరో గ్యంగా ఇంటికి పంపుతున్నాం.

డా.కోటేశ్వరరావు,
చిన్నపిల్లల విభాగం అధిపతి, రిమ్స్

• ఏటా రెండు వేల మందికి రక్ష....

రిమ్స్ పెడియాట్రిక్ విభాగంలో వైద్యులు 24 గంటలూ అందుబాటులో ఉంటారు. ప్రత్యేక శిక్షణ పొందిన నర్సులు ఉంటారు. ఇప్పటికే రిమ్స్ ఐపీ విభాగంలో రోజుకు 50 మంది చిన్నారులకు,ఓపీలో 50 మందికి, పురిటిబిడ్డల విభాగంలో 20 మందికి వైద్యం చేస్తున్నారు. సంవత్సరానికి రెండు వేల మంది చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది క్షేమంగా ఇంటికి పంపుతున్నారు. చాలా మంది ప్రయివేటులో చూపించుకుని వేలాది రూపాయలు ఖర్చు చేసి చివరకు విఫలమైన కేసులను రిమ్స్‌లో చేర్చుకుని వైద్యంచేసి ప్రాణాలు నిలబె డుతున్నారు.

• వైద్యులు ఏం చెబుతున్నారంటే..

ముఖ్యంగా తల్లిదండ్రులు ఒక్క విషయం తెలుసుకోవాలి. బిడ్డ అనారోగ్యం బారిన పడిన వెంటనే తల్లిదండ్రులు నేరుగా రిమ్స్‌కు వస్తే మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం చాలా మంది ఇతర ఆసుపత్రులన్నీ తిప్పి చివరకు ఇక్కడకు తీసుకొస్తున్నారు. దీని వల్ల బిడ్డకు వ్యాధి తీవ్రత(ఇన్‌ఫెక్షన్) ఎక్కువై బిడ్డ తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. కోలుకోవడానికి చాలా సమయం పడుతోంది. ఒక్కోసారి ప్రాణాపాయం కూడా జరిగే అవకాశముంది.

• ఫొటో థెరపీ యంత్రాలు....

పుట్టిన వెంటనే కామెర్లు సోకితే బిడ్డకు ఫొటో థెరపీ చేస్తారు. దీనికి ఒక్కరోజుకు రూ.2 వేలు నుంచి రూ.5 వేల వరకూ ప్రయివేటు ఆసుపత్రులు వసూలు చేస్తున్నాయి. ఇలాంటివి రిమ్స్‌లో పది వరకూ ఉన్నాయి.

• వార్మర్లు ....

పురిటిబిడ్డకు ఏదైనా సమస్య వచ్చి ఒక్కరోజు వార్మర్ (ఇంకుబేటర్ వంటిది) ఉంచినందుకు ప్రైవేటు ఆసుపత్రుల్లో రోజుకు రూ.4 వేలు వసూలు చేస్తున్నారు. ఇలాంటివి రిమ్స్‌లో 20 వరకూ ఉన్నాయి.

• వెంటిలేటర్లు...

బిడ్డ శ్వాస తీసుకోలేనప్పుడు వెంటిలేటర్‌పై ఉంచడానికి ప్రయివేటు ఆసుపత్రుల్లో రూ.8 వేలు తీసుకుంటుండగా రిమ్స్‌లో ఉచితంగా సేవలందిస్తున్నారు. ఇలాంటివి రెండు యంత్రాలు ఇక్కడ ఉన్నాయి.

• పల్స్ ఆక్సీమీటర్లు....

నెల తక్కువ బిడ్డలకు వైద్యం అందజేసే సమయంలో బిడ్డ స్థితిగతులు తెలుసుకునేందుకు పల్స్ ఆక్సీమీటర్ ద్వారా పరిశీలిస్తూ ఉండాలి. ఇలాంటివి పది వరకూ ఉన్నాయి.





బొందిలీపురం రహదారి పక్కనే పారిశుధ్య దుస్థితి..పందులు, పశువుల విహారం

ఇదీ పారిశుధ్యం దుస్థితి

(డేఅండ్‌నైట్ జంక్షన్)

నగరంలో పారిశుధ్య నిర్వహణ దారుణంగా మారింది. ఎక్కడ చూసిన చెత్తే దర్శనమిస్తోంది. చెత్త సేకరణ తీసికట్టుగా మారుతోంది. ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. ఫలితంగా వీధుల్లో, ప్రధాన కూడళ్లలో చెత్త పేరుకుపోతోంది. ప్రధాన రహదారుల్లో పారిశుధ్యం దారుణంగా మారింది. వాహనాల విక్రయాలకు అడ్డాగా నిలిచే రోడ్డులో వ్యర్థాలు, చెత్తను ఇష్టారాజ్యంగా పారబోస్తున్నారు. ప్లాస్టిక్ సామగ్రి, పాడైన టైర్లు పారేస్తుండడంతో కొద్దిపాటి వర్షాలకు వాటిలో నీరు చేరుతోంది. దోమలకు ఆవాస కేంద్రాలుగా మారుతున్నాయి. సాయంత్రం ఐదు గంటలు దాటితే చాలూ దోమలు ప్రతాపం చూపుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్యం మెరుగుపరచాలని నగరవాసులు కోరుతున్నారు.



కాలువల్లో పేరుకుపోయిన చెత్త

ఆర్టీసీ సర్వీసులు నడపండి

బలగ: శ్రీకాకుళం నగరం నుంచి ఆమదాలవలస, గార, శ్రీకాకుళం రూరల్ మండలాల్లోని గ్రామాలకు ఆర్టీసీ సర్వీసులు నడపాలని విద్యార్థులు కోరుతున్నారు. ఆయా మండలాల నుంచి వేలాది మంది విద్యార్థులు శ్రీకాకుళం నగరం తరలివస్తుంటారు. ఉదయం ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల మధ్య...సాయంత్రం ఐదు నుంచి ఆరు గంటల మధ్య ప్రత్యేక సర్వీసులు నడపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆర్టీసీ సర్వీసులు లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్ పాసులున్నా ప్రయోజనం లేకపోతోందని...ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్క రించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9160373883కు వాట్సాప్ ద్వారా పం పించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఆంధ్రజ్యోతి 4
శ్రీకాకుళం • బుధవారం
3 జనవరి 2018
www.andhrajyothy.com

పశువైద్య సేవలు పొందండి

రేగిడి, జనవరి 2: గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సంకిలి వెటర్నరీ సర్జన్ పొట్నూరు స్వాతి అన్నారు. పుర్లి, దేవుదల గ్రామాల్లో పశు వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 95 గేదెలకు టీకాలు, 26 మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు వేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పశువైద్యశిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు.


పశువులకు చికిత్స చేస్తున్న స్వాతి

సంక్షిప్తం

బస్సు సౌకర్యం లేక అవస్థలు

రాజాంఅర్బన్, జనవరి 2: మారేడుబాక గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. మండల కేంద్రానికి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి బీటీ రోడ్డు ఉన్నా బస్సు వేయలేదని, దీంతో అనేక పర్యాయాలు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు బి.లక్ష్మం, ఎంగవరయ్య, బి.లక్ష్మి, ఆర్.లక్ష్మి, ఆర్.గణేష్ తదితరులు పేర్కొన్నారు. ప్రైవేటు వాహనాలు కూడా ఈ మార్గంలో తిరగకపోవడంతో అత్యవసర సమయాల్లోనూ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. పదోతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులు ఉన్నత చదువులకు సైకిళ్లపై వెళ్లాల్సి వస్తోందని, ముఖ్యంగా విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి బస్సు సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

రెగ్యులర్ కమిషనర్‌ను నియమించండి

రాజాంఅర్బన్, జనవరి 2: రాజాం నగరపంచాయతీకి రెగ్యులర్ కమిషనర్ లేక అవస్థలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఏఈ జి.సురేష్‌కుమార్‌కు పాలకొండ ఏఈగా కూడా అదనపు బాధ్యతలు ఉన్నాయి. దీంతో రెండు పంచాయతీలపై దృష్టి సారించలేకపోతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం రోడ్డు విస్తరణ కార్యక్రమంతో పాటు వివిధ పథకాల ద్వారా వార్డుల్లో సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణం జరుగుతున్నాయి. అయితే పూర్తిస్థాయి అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కొరవడుతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాల్సి ఉందని పలువురు కోరుతున్నారు.

బీజేపీని బలోపేతం చేయండి

పాతపట్నం, జనవరి 2: గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంతా కలిసికట్టుగా పాటుపడాలని బీజేపీ జిల్లా శాఖ అధ్యక్షుడు కోటగిరి నారాయణరావు అన్నారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బూత్‌స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్షేత్రస్థాయి లో పార్టీ బలోపేతానికి ఆయన సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో బూత్ లెవెల్ కమిటీల జిల్లా పర్యవేక్షకుడు నీలకంఠం, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పురోతు వెంకట రావు, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు పిల్లా తారకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాల్లో మరుగుదొడ్లేవీ..?

◆ వ్యక్తిగత నిర్మాణాలపైనే దృష్టి
◆ సిబ్బంది ఇబ్బంది పట్టని అధికారులు

వంగర, జనవరి 2: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్, స్వచ్ఛ గ్రామాల పేరుతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై దృష్టి సారించాయి.. గ్రామాల వారీగా అధికారులు, సిబ్బం దికి లక్ష్యాలు నిర్దేశించి హడావుడి చేస్తున్నారు.. అయితే ఆయా అధికారులు తమ కార్యాలయాల్లో మరుగుదొడ్ల దుస్థితిని పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రజలు, సిబ్బంది కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.. మండలంలోని ఎంపీడీవో, ఎంఈవో తదితర కార్యాలయా ల్లోనూ మరుగుదొడ్లు వినియోగంలో లేకపోవడంతో సిబ్బంది పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.. తాము గ్రామాల్లో ప్రచారం చేస్తున్నా కార్యాలయాల్లో మరుగుదొడ్లు లేకపోవడంతో తమ బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంటోందని సిబ్బంది వాపోతున్నారు.

ఇటీవల ఎంపీడీవో కార్యాలయానికి రూ.2 లక్షలతో తాగునీటి సదుపాయం కల్పించా రని, అయితే మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ లేకపోవడంతో అది నిరుపయోగంగా తయారైందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని మరుగుదొడ్లను వినియో గంలోకి తీసుకు రావాలని పలువురు కోరుతున్నారు.



ఎంపీడీవో కార్యాలయం నిరుపయోగంగా డెమో మరుగుదొడ్డి, ఎంఈవో కార్యాలయంలో ఇలా..

శిథిలావస్థలో జూనియర్ కళాశాల

◆ ఇబ్బందులుపడుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

రాజాంఅర్బన్, జనవరి 2: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. భవనాలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో శిథిల గదుల్లోనే తరగతుల నిర్వహణ వల్ల విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెచ్చులూడి పడుతుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యార్థులు చెబుతున్నారు. గతంలో అనేక పర్యాయాలు ఇలాంటి సం ఘటనలు జరుగగా విద్యార్థులు తప్పించుకోవడంతో ప్రమాదాలు తప్పాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కళాశాల మరమ్మ తులకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇదే...

ఇరువర్గాల ఘర్షణ

◆ కేసు నమోదు

పాలకొండ రూరల్, జనవరి 2: లుంబూరు గ్రామంలో మంగళవారం ధాన్యం తూకం విషయంలో జరిగిన ఘర్షణలో ఇరువర్గాల వారు పరస్పర ఫిర్యాదులతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.వాసునారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి... ప్రభుత్వం అందజేసిన ధాన్యం తూకం కాటాన గ్రామస్థులందరూ వాడుకోవాల్సి ఉంటుంది.. కాని దీనిని కొందరే తమ వద్ద ఉంచుకుని వినియోగిస్తున్నారు. ఈ విషయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చివరికి కొట్లాటకు దారి తీసింది. తనను వావిలపల్లి రమణమూర్తి మరో ఐదుగురు వ్యక్తులు కొట్టినట్లు లోలుగు శంకరరావు ఫిర్యాదు చేశారు. లోలుగు శంకరరావు మరో ఐదుగురు వ్యక్తులు కలిసి తనపై దాడిచేసి గాయపరిచారని వావిలపల్లి లక్ష్మునాయుడు ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ వివరించారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

విశ్వమానవ కల్యాణమే ఐన్‌స్టీన్ ఆశయం

శ్రీకాకుళం రూరల్, జనవరి 2: విశ్వమానవునిగా, తాత్విక దార్శనికుడిగా, శాస్త్రవేత్తగా ఐన్‌స్టీన్ తన ఆవిష్కరణలతో విశ్వమానవ కల్యాణాన్ని ఆశించారని భౌ తిక శాస్త్ర ఉపన్యాసకుడు కె.చిన్నబాబు అ న్నారు. గురజాడ విద్యాసంస్థల్లో బుధవా రం 166వ ఇంట్రా ఫేకల్టీ కార్యక్రమంలో ఆయన న్యూక్లియర్ ఎనర్జీ అనే అంశంపై ఉపన్యసించారు. శక్తిని పదార్థంగా, పదార్థంను శక్తిగా మార్చే ప్రక్రియ విశ్వవ్యాప్తమైన సాంకేతిక అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న సామాజిక, సాంకేతిక రంగాల్లో మార్పులను గమనిస్తూ తన సహాధ్యాపకులతో పంచుకోవడం కోసం గడిచిన 166 నెలలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు తెలిపారు. భౌతికశాస్త్ర విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమన్వయకర్త శ్రీనివాసబాబు, హనుమంతు భాస్కర్, హరికృష్ణ, సురేష్, రాంబాబు, లత, హంసిత, వంశీకృష్ణ, సంధ్య, మార్తాండ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


జ్ఞాపికలు అందిస్తున్న ప్రిన్సిపాల్

కొనసాగుతున్న మత్స్యకారుల దీక్షలు

బలగ, జనవరి 2: మత్స్యకారులు రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 23 వ రోజుకు చేరుకున్నాయి. ఎచ్చెర్ల మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు దీక్షలో కూర్చొన్నారు. డి.మత్స్యలేశం ఎంపీ టీసీ మూగి శ్రీరాములు, మూగి మహందాల్, పుక్కళ్ల లక్ష్మమ్మ, పుక్కళ్ల సత్తెమ్మ, దోని నాగమ్మ, దోని లక్ష్మమ్మ, మూగి రాములమ్మ తదితరులు సంఘీభావం తెలిపారు.

'నిందితులను అరెస్టు చేయాలి'

టెక్కలి, జనవరి 2: కర్నూలు జిల్లా రుద్రవరం మండలం నక్కలదిన్నెలో వెట్టి పనులు చేయలేదని ఎస్సీలను గ్రామం నుంచి బహిష్కరించిన వారిని వెం టనే అరెస్టు చేయాలని దళిత హక్కుల పోరాటసమితి రాష్ట్ర సభ్యుడు ఇల్లా కృష్ణంరాజు, జిల్లా సహాయ కార్యదర్శి సామ కృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీలకు నీరు, నిత్యావసర సరుకులు, విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కోరారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట మండలం అవిడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పాలకొండలో రెల్లి యువకులపై దాడిచేసి గాయపరిచిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

జాతీయ స్థాయి పోటీలకు చాపర విద్యార్థి


ధరణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చాపర(మెళియాపుట్టి), జనవరి 2: జాతీయ స్థాయి లగోరి పోటీలకు చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.ధరణి ఎంపికైనట్లు పీడీ మురళీమోహనరావు తెలిపారు. బెంగళూరులో జరిగే పోటీల్లో ఆమె పాల్గొంటుంది. ధరణిని హెచ్‌ఎం గణపతిరావు, తదితరులు అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

శ్రీకాకుళం సిటీ, జనవరి 2: జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరాంను జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల ఫెడరేషన్ ప్రతినిధులు మంగళవారం కలిసారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యారంగంలో అపరిష్కృతంగా ఉ న్న సమస్యలను డీఈవో దృష్టికి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పోతల దుర్గారావు డీఈవో దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి పరిశీలిస్తానని డీఈవో హామీనిచ్చారు.

టెక్కలి

పశువుల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కొత్తపల్లి(కోటబొమ్మాళి), జనవరి 2: పశువులకు సోకే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి ఎ.రాంకుమార్ అన్నారు. మంగళవారం కొత్తపల్లిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పశువులకు టీకాలు వేశారు. పశువులను కంటికి రెప్పల్లా చూసుకోవాలని సూచించారు.



పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

సంక్షిప్తం



వినతి పత్రం ఇస్తున్న మత్స్యకారులు

'మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి'

లక్కివలస(సంతబొమ్మాళి), జనవరి 2: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ జిల్లా మత్స్యశాఖ డీడీ కృష్ణమూర్తికి లక్కివలస సర్పంచ్ శ్రీరంగం రాజులు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీరంగం వీరస్వామి, శ్రీరంగం ఎర్రయ్య, సూరాడ ధనరాజ్ మంగళవారం వినతిపత్రం అందించారు. మత్స్యకారులు ఎన్నో ఏళ్ల నుంచి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నారు. వీరిలో నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండడంతో కనీస స్థాయిలో కూడా అభివృద్ధి చెందలేదన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని కోరారు.



సంక్రాంతి కానుక అందజేస్తున్న దృశ్యం

'అన్ని వర్గాల వారికి ప్రభుత్వ పథకాలు'

చిన్నహరిశ్చంద్రపురం(కోటబొమ్మాళి), జనవరి 2: రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని హరిశ్చంద్రపురం సర్పంచ్ పూజారి శైలజ, నీటి సంఘం అధ్యక్షుడు ఉప్పాడ జయరాం అన్నారు. మంగళవారం వారు చిన్నహరిశ్చంద్రపురం రేషన్ డిపోలో చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేసి మాట్లాడారు. కుల, మతాలకు అతీతంగా అంతా పండుగలు ఆనందంగా జరుపుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రేషన్‌డీలర్ కెల్లి రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

'వంతెన నిర్మించేలా చూడరూ'

హిరమండలం, జనవరి 2: మహేంద్రతనయ నదిపై కల్లట నుంచి జిల్లోడుపేట వరకు వంతెన నిర్మించేలా చూడాలని జిల్లోడుపేట గ్రామస్థులు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతిని కోరారు. మంగళవారం ఆమె గ్రామంలో రచ్చబండ నిర్వహించిన ఆమె పడవలో నది దాటి వెళ్లారు. ఇక్కడ వంతెన నిర్మాణం శంకుస్థాపనకే పరిమితం అయిందని గ్రామస్థులు తెలిపారు. ఆమె వెంట శంకరరావు, లావణ్య, బాలరాజు, రవివర్మ, రమేష్, మన్మథరావు, లోకనాథం, రామినాయుడు ఉన్నారు.

పంచాయతీ నిర్వాకంతో ఆర్అండ్‌బీకి ఇక్కట్లు

కోటబొమ్మాళి, జనవరి 2: కోటబొమ్మాళి పంచాయతీ యంత్రాంగం నిర్వాకంతో ఆర్ అండ్‌బీ అధికారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కొత్తపేట నుంచి సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం వరకు రూ.12 కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు ఓ పక్క చురుగ్గా జరుగుతుంటే మరోపక్క పంచాయతీ యంత్రాంగం పైపులైన్ల నిర్మాణం పేరుతో భారీ గోతులు తవ్వి పనులకు ఆటంకం కలిగిస్తోంది.

పంచాయతీ యంత్రాంగం హఠాత్తుగా ఈ పనులు చేపట్టడంతో రోడ్డు నిర్మాణాన్ని ఆపేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరు నెలల కిందటే మార్కింగ్ ఇచ్చి డ్రైన్ల నిర్మాణం కూడా చేపట్టినప్పటికీ స్పందించని పంచాయతీ పాలకులు ఇప్పుడు ఇలా చేస్తుండడంపై ఆర్అండ్‌బీ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇలా అయితే పనులు ఎలా పూర్తిచేయగలమని ప్రశ్నిస్తున్నారు. గోతులు తవ్వినప్పటికీ పనులు వెంటనే పూర్తిచేస్తే ఎవరికీ ఇబ్బంది ఉండదని, అర్థాంతరంగా గోతులు తవ్వి తమను ఇబ్బందులపాలు చేస్తున్నారని, ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని ఆర్ అండ్‌బీ జేఈ ఎస్.శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు.



రోడ్డు పనులు జరుగుతుండగా తవ్విన గోతులు

మంత్రి అవినీతిని బహిర్గతం చేస్తా

వైసీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త తిలక్

టెక్కలి, జనవరి 2: రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అవినీతిని ఆధారాలతో బహిర్గతం చేయడానికి సిద్ధంగా ఉన్నామని వైసీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ తిలక్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గతంలో మంత్రి రెండుసార్లు ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేస్తారా అని ప్రశ్నించారు. ఒడిశాలో ఎరువులు, విత్తనాలు అమ్ముకున్నానని, కొండలను భూములుగా చూపించి బ్యాంకుల్లో రుణాలు పొందానిని, డి.పట్టా భూములు దోచుకున్నానని మంత్రి చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ వీటిపై విచారణ చేయించుకోవచ్చునని అన్నారు. అధికారంలో ఉన్నది మీరే అయినప్పుడు ఎందుకు విచారణ చేయించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన పనులు ఇప్పుడు పూర్తవడంతో వాటినే మంత్రి చేసిన అభివృద్ధని గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. టెక్కలి అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమేనని చెప్పారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న తిలక్

సర్పంచ్‌లను బెదిరించి చెక్‌పవర్ రద్దుచేస్తూ పార్టీలో చేర్పించుకుంటున్న నేరచరిత్ర మంత్రి అచ్చెన్నాయుడుదేనని అన్నారు. ఈ సమావేశంలో తిర్లంగి జానకిరామయ్య, సత్తారు సత్యం, తమ్మన్నగారి కిరణ్, హరి, పుష్యా సత్యం తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకలతో పండగ వాతావరణం



చంద్రన్న కానుకలు పంపిణీ దృశ్యం

కొల్లిపాడు(సంతబొమ్మాళి), జనవరి 2: సంక్రాంతి కానుకల పంపిణీతో గ్రామాల్లో ముందుగానే పండగ వాతావరణం వచ్చిందని మాజీ ఎంపీపీ చిదపాన ధర్మార్జునరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన చంద్రన్న కానుకలు పంపిణీ చేసి మాట్లాడారు. హిందువుల మొదటి పండగ సంక్రాంతిని అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలనే ప్రభుత్వం ఈ సరుకులు అందిస్తోందని చెప్పారు. అర్హులందరికీ చంద్రన్న కానుకలు అందేలా డీలర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.రామారావు, సర్పంచ్ బి.కృష్ణారావు, ఏపీఎం గోవింద, చిదపాన జయలక్ష్మి, దూపాన రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'ఆఫ్‌షోర్ నిర్వాసితులకు న్యాయం చేస్తాం'

టెక్కలిపట్నం(పలాస), జనవరి 2: ఆఫ్‌షోర్ రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చిన ప్రతి రైతు రుణాన్ని తీర్చుకుంటామని, నిర్వాసితులకు న్యాయం చేస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. మంగళవారం ఆయన పలాస మండలంలోని టెక్కలిపట్నంలో పంచాయతీ భవనం ప్రారంభించి మాట్లాడుతూ రిజర్వాయర్‌కు భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు మరువలేనివని, రిజర్వాయర్ పూర్తైతే వేలాది ఎకరాలు పంట సాగులోకి వస్తుందని చెప్పారు.

'పంచాయతీలు సుందరంగా ఉండాలి'



గోకర్ణపురంలో పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

గోకర్ణపురం(మెళియాపుట్టి), జనవరి 2: పంచాయతీ కార్యాలయాలు సర్వాంగ సుందరంగా ఉండాలని పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. మంగళవారం ఆయన మెళియాపుట్టి మండలం పరిధి గోకర్ణపురం పంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ చేసి మాట్లాడారు. పంచాయతీ కార్యాలయాల్లో ప్రతీ పని ఆన్‌లైన్‌లో పొందుపరిస్తే పారదర్శకంగా ఉంటుందని, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని సిబ్బంది గుర్తెరగాలని చెప్పారు. సాంకేతిక మార్పులు తీసుకురావడానికి నూతన భవనాలు ఉపకరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సలాన చిరంజీవులు, సర్పంచ్‌లు బమ్మిడి శ్రీను, మాలతి జయరాం, టి.భారతీగోపి, రవీంద్రనాద్ జెన్నా, హనుమంతు చంద్రశేఖర్, భాస్కర్‌గౌడో, బసవ భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి'

కొత్తూరు, జనవరి 2: పునరావాస కాలనీల్లో నివాసముంటున్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వాసితులు ధర్నా చేశారు. గూనభద్ర నిర్వాసిత కాలనీ గదబపేటకు చెందిన నిర్వాసితులు ధర్నాలో పాల్గొని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నిర్వాసితుల పోరాట కమిటీ అధ్యక్షుడు గంగరాపు సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం →

ఎలుగుల సంచారంతో భయం..భయం

అక్కుపల్లి(వజ్రపుకొత్తూరు), జనవరి2: అక్కుపల్లి పరిసరాల్లో ఎలుగుబంట్లు సంచరిస్తుండడంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. రెండురోజుల కిందట గ్రామానికి మధ్యలో ఉన్న హోటల్‌లో ప్రవేశించి ఎలుగు హల్‌చల్ చేసింది. సోమవారం రాత్రి అంబటి జయమ్మ కిరాణా దుకాణంలో వస్తువులు చిందరవందర చేసింది. దీంతో ఉదయం, సాయంత్రం గ్రామపరిసరాలు దాటి బయటకు వెళ్లేందుకు భయాందోళన చెందుతున్నారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: 2 కంట్రీస్
భవాని	: ఎంసీఏ

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: ఎంసీఏ